PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 183 | విజయవాడ, మంగళవారం 4 ఫిబ్రవరి 2025 | 10 +8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Tuesday 4 February 2025 | Rs

సిపిఎం రాష్ట్ర 27వ మహాసభ ముగింపు సందర్భంగా నెల్లూరు నగరంలో మహాప్రదర్శన

బిజెపిపై పోరులో తగ్గేదే..లే

- నికరంగా పోరాడేది ఎర్ర జెండానే - మోడీ బడ్జెట్ ప్రజల కోసం కాదు
- కేంద్రం రాష్ట్రానికి అన్యాయం చేసినా బాబు మౌనం
- సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందా కరత్
- పార్టీ 27వ మహాసభ సందర్భంగా నెల్లూరులో భారీ ర్యాలీ, బహిరంగసభ

వార్తలు లోపలి పేజీల్లో

ఎపికి నిధులు కేటాయించండి

16వ ఆర్థిక సంఘం చైర్మన్ పనగారియాతో చంద్రబాబు భేటీ

16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగారియాతో భేటీ అయిన చంద్రబాబు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు కేంద్రాన్ని కోరారు. సోమవారం నాడిక్కడ 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగారియాతో ఆయన భేటీ అయ్యారు. రెండు గంటలపాటు సాగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల వైసిపి దుష్పరిపాలన, పలు రంగాల వారీగా జరిగిన నష్టంపై సిఎం ప్రజెంటేషన్ ఇచ్చారు. 2014-19 మధ్య అభివృద్ధికి, ఆ తర్వాత ఐదేళ్లలో చోటుచేసుకున్న దుష్పరిపాలనతో పొంతన లేకుండా పోయిందని, రాష్ట్రం చాలా నష్టపోయిందని ప్రజెంటేషన్‌లో చంద్రబాబు తెలిపారు. గత ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్ల అప్పులు తీసుకొచ్చారని, దానికితోడు మరో రూ.లక్షన్నర కోట్లకు పైగా పెండింగ్ బిల్లులు వదిలి పెట్టిపోయారని సిఎం తెలిపారు. పోర్టు ఆధారిత, పరిశ్రమల ఆధారిత అభివృద్ధి ఎలా చేయాలన్న దానిపై సమావేశంలో చర్చించారు. డీప్ టెక్నాలజీ, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఎనర్జీ, ఎఐలను ఎలా ఉపయోగించుకోవాలనే విషయాలపైనా ప్రజెంటేషన్ ఇచ్చారు.

ఎపికి ఆక్సిజన్ అందించేలా బడ్జెట్ కేటాయింపులు

వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని చేరుకునేలా కేంద్ర బడ్జెట్ ఉందని సిఎం చంద్రబాబు తెలిపారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా సోమవారం నాడిక్కడ ఆయన మీడియాతో మాట్లాడుతూ 'బడ్జెట్‌లో ఎపికి కేటాయింపులు చూస్తే వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ప్రధాని మోడీ ప్రభుత్వం ఇచ్చిన ఆక్సిజన్‌లా ఉంది. కేంద్రం అందిస్తున్న ఆర్థిక చేయూతతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే మా ముందున్న లక్ష్యం' అని అన్నారు. 'ఎపికి అన్ని విధాలా మేలు చేసేలా కేంద్ర బడ్జెట్ ఉంది. ఎఐ, గ్రీన్ ఎనర్జీ వంటి వినూత్నమైన పాలసీలతో మోడీ ప్రభుత్వం ముందుకెళుతోంది. గత విధ్వంస పాలనతో అభివృద్ధిలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కుపోయింది. విభజనతోనే కాదు, మిగతా 7లో

'సిఎం' స్థలం కబ్జాపై కదలిక

ప్రజాశక్తి-బాపట్ల

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పేరు మీద ఉన్న స్థలాన్ని కబ్జా చేసిన సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. బాపట్లలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం కోసం కేటాయించిన స్థలాన్ని అక్రమ రిజిస్ట్రేషన్ ద్వారా అక్రమార్కులు కాజేసిన విషయం అధికారుల దృష్టికి రావడంతో వెంటనే చర్యలు ప్రారంభించారు. బాపట్లకు చెందిన టిడిపి సీనియర్ నాయకుడు మువ్వా సుబ్బారావు అనే వ్యక్తి టిడిపి కార్యాలయం కోసం 2000లో శ్రీనివాసనగర్ కాలనీలో ఉన్న 9.5 సెంట్ల స్థలాన్ని విరాళంగా ఇచ్చారు. దాన్ని అప్పటి టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు పేరు మీద బాపట్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేశారు. ఆ తరువాత టిడిపి అధికారంలో లేకపోవడంతో పార్టీ కార్యాలయం నిర్మాణం చేపట్టలేదు. కోట్ల రూపాయల విలువచేసే ఈ స్థలంపై అనేక మంది కన్నేశారు. ఈ నేపథ్యంలో 2010లో నకిలీ డాక్యుమెంట్ పత్రాలతో బాపట్లకు చెందిన సత్యానందం, నక్క సత్తార్‌రెడ్డి అనే వ్యక్తులు అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ డ్యాకుమెంట్లను పెట్టి బ్యాంకులో రుణం కోసం సత్తార్‌రెడ్డి అనే వ్యక్తి ప్రయత్నించగా బ్యాంకు అధికారులు పట్టుకున్నారు. ఈ స్థలం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేరు మీద రిజిస్ట్రేషన్ అయి ఉందని తెలిసి ఖంగు తిన్నారు. టిడిపి నాయకులు బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో సత్తార్‌రెడ్డి అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శిగా వి.శ్రీనివాసరావు

50 మందితో నూతన కమిటీ, 15 మందితో కార్యదర్శివర్గం

వై.వెంకటేశ్వరరావు, సిహెచ్.బాబూరావు, వి శ్రీనివాసరావు, కె.ప్రభాకర్‌రెడ్డి, డి.రమాదేవి, బి.తులసీదాస్, వి.వెంకటేశ్వర్లు, కె.సుబ్బరావమ్మ, మూలం రమేష్, కె.లోకనాథం, కిల్లో సురేంద్ర, వి.రాం భూపాల్, వి.ఉమామహేశ్వర రావు, బి.బలరాం, ఎవి.నాగేశ్వరరావు

బెదిరింపులు..కిడ్నాపులు

- ఒక చైర్మన్, రెండు డిప్యూటీ మేయర్లు, మూడు వైస్ చైర్మన్ టిడిపి కైవసం
- నెల్లూరు డిప్యూటీ మేయర్‌గా స్వతంత్ర అభ్యర్థి విజయం
- మిగిలిన స్థానాలకు నేడు ఎన్నిక

తుని కౌన్సిల్ హాల్లో మున్సిపల్ చైర్మన్ ఎదురుగా నిల్చుని నినాదాలు చేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి -యంత్రాంగం

రాష్ట్రంలోని మూడు మున్సిపాలిటీలకు చైర్మన్‌లు, మూడు కార్పొరేషన్‌లకు డిప్యూటీ మేయర్లతోపాటు నాలుగు మున్సిపాలిటీల్లో వైస్ చైర్మన్ పదవులకు సోమవారం జరిగిన ఎన్నికల్లో వైసిపి వారిని కిడ్నాప్ చేయడం, ఎన్నిక జరగకుండా టిడిపి నాయకులు అడ్డుకున్నారు. సత్యసాయి జిల్లా హిందూపురం మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని, ఏలూరు నగరపాలక సంస్థకు చెందిన రెండు డిప్యూటీ మేయర్లు, నూజివీడు మున్సిపల్ వైస్ చైర్మన్ల పదవులను టిడిపి కైవసం చేసుకుంది. నెల్లూరు నగరపాలక సంస్థకు డిప్యూటీ మేయర్‌గా స్వతంత్ర అభ్యర్థి ఎన్నికయ్యారు. బుచ్చిరెడ్డిపాలెంలో రెండు వైస్ చైర్మన్ స్థానాల్లో టిడిపి గెలుపొందింది. మిగతా స్థానాలను మంగళవారానికి వాయిదా వేశారు. గుంటూరు నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో ఆరు స్థానాలను టిడిపి కైవసం మిగతా 7లో

మహా కుంభమేళా తొక్కిసలాటపై గందరగోళం

- ప్రతిపక్షాల ఆందోళన, వాకౌట్
- పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

7

పరీక్షలే ప్రధానం... సృజనాత్మకత మృగ్యం

- కానరాని నైపుణ్యం, సమర్థత
- వేధిస్తున్న ఉపాధ్యాయుల కొరత
- ఎఎస్ఇఆర్ తాజా నివేదిక

8

సిపిఎం రాజకీయ ముసాయిదాను విడుదల చేస్తున్న ప్రకాశ్‌కరత్, తపన్‌సేన్, అశోక్‌ధావలే, నీలోత్పల్ బసు

స్వతంత్ర బలంపై దృష్టి

వామపక్ష, ప్రజాతంత్ర శక్తుల ఐక్యతకు కృషి 7

సిపిఎం ముసాయిదా రాజకీయ తీర్మానం విడుదల

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 27వ మహాసభ



సిపిఎం రాష్ట్ర నూతన కమిటీ

15 మందితో నూతన కార్యదర్శివర్గం

ప్రజాశక్తి - కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్ (నెల్లూరు)

సిపిఎం రాష్ట్ర కార్యదర్శిగా వి.శ్రీనివాసరావు ఏకగ్రీవంగా తిరిగి ఎన్నికయ్యారు. ఇక్కడ జరుగుతున్న పార్టీ 27వ రాష్ట్ర మహాసభ చివరి రోజు సోమవారంనాడు 50 మందితో నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకుంది. నూతన రాష్ట్ర కమిటీ సమావేశమై వి.శ్రీనివాసరావును కార్యదర్శిగాను, 15 మందితో రాష్ట్ర కార్యదర్శివర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకుంది. వి.శ్రీనివాసరావు కార్యదర్శిగా ఎన్నిక కావడం వరుసగా ఇది రెండోసారి. కార్యదర్శివర్గంలోకి ఈసారి కొత్తగా ఇద్దరు ఎన్నికయ్యారు. ఏప్రిల్ 2 నుంచి 6 వరకూ తమిళనాడులోని మదురైలో జరగనున్న పార్టీ 24వ అఖిల భారత మహాసభకు రాష్ట్రం నుంచి 22 మంది ప్రతినిధులను, ఐదుగురు ప్రత్యామ్నాయ ప్రతినిధులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రాష్ట్రకమిటీ

1. వి.కృష్ణయ్య
2. దడాల సుబ్బారావు
3. జె.జయరాం
4. కె.ధనలక్ష్మి
5. ఆంధ్ర మాలాద్రి
6. యం.సూర్యారావు
7. వై.అచ్యుతరావు
8. లక్ష్మణరావు
9. కె.హరికిషోర్
10. ప్రసాద్
11. కె.ఉమామహేశ్వరరావు
12. కె.శ్రీదేవి
13. యం.జగ్గునాయుడు (విశాఖపట్నం)
14. పి.అప్పలనర్స (అల్లూరి జిల్లా)
15. ఎ.రవి (ఏలూరు)
16. వై.నర్సింహారావు (కృష్ణా)
17. డివి కృష్ణ (ఎన్‌టిఆర్)
18. డి.కాశీనాథ్ (ఎన్‌టిఆర్)
19. జి.విజయ్ కుమార్ (పల్నాడు)
20. డి.గౌస్ దేశాయ్ (కర్నూలు)
21. పి.నిర్మల (కర్నూలు)
22. టి.రమేష్ కుమార్ (నంద్యాల)
23. యం.భాస్కరయ్య (రాష్ట్ర కేంద్రం)
24. ఎ.అశోక్ (రాష్ట్ర కేంద్రం)
25. బి.కిరణ్ (ఎఎస్ఆర్ రంపచోడవరం)
26. వి.సావిత్రి (అనంతపురం)
27. కె.గంగునాయుడు (పార్వతీపురం మన్యం)
28. బి.పద్మ (విశాఖపట్నం)
29. జి.కోటేశ్వరరావు (అనకాపల్లి)
30. జెఎన్‌వి.గోపాలన్ (పశ్చిమ గోదావరి)
31. మొడియం నాగమణి (ఏలూరు)
32. వై.నేతాజీ (గుంటూరు)
33. ఎస్‌కె మాబు (ప్రకాశం)
34. ఒ.నల్లప్ప (అనంతపురం)
35. కో ఆప్షన్ (నెల్లూరు)

ఆహ్వానితులు

జి.చంద్రశేఖర్
వి.నాగరాజు
జివి కొండారెడ్డి
ఎం.హరిబాబు
జి.రామన్న
ఎస్.అర్జున్
యువి రామరాజు

ప్రత్యేక ఆహ్వానితులు

పి.మధు
సిహెచ్ నర్సింగరావు
బిఆర్.తులసీరావు
వి.బాలసుబ్రహ్మణ్యం
పిన్నమనేని మురళీకృష్ణ

కంట్రోల్ కమిషన్

మంతెన సీతారాం (ఛైర్మన్)
వి.లక్ష్మి (విజయనగరం)
ఎస్ వెంకటేష్ (రాష్ట్ర కేంద్రం)
బి.గంగారావు (విశాఖపట్నం)
లోతా రామారావు (ఎఎస్ఆర్ రంపచోడవరం)

బిజెపిపై పోరులో తగ్గేదే.. లే

- నికరంగా పోరాడేది ఎర్ర జెండానే - మోడీ బడ్జెట్ ప్రజల కోసం కాదు
- కేంద్రం రాష్ట్రానికి అన్యాయం చేసినా బాబు మౌనం
- సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందా కరత్
- పార్టీ 27వ మహాసభ సందర్భంగా నెల్లూరులో భారీ ర్యాలీ, బహిరంగసభ

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- నెల్లూరు

మనువాద, కార్పొరేట్ బిజెపిని ప్రతిఘటించేది ఎర్ర జెండాయేనని, వెనక్కి తగ్గేదే లేదని, మునుముందుకేనని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందా కరత్ చెప్పారు. బిజెపిపై పోరాటంలో ఇతర వామపక్షాలతో పాటు, ప్రజాతంత్ర శక్తులను సమీకరిస్తామని, ఉద్యమ బలోపేతానికి ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. రెండు రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేక, ధనికుల అనుకూలమని, అటువంటి వంచక బడ్జెట్‌ను నిరసించాలని కోరారు. బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు మోడీ సర్కార్ అన్యాయం చేసినా ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక్క మాట కూడా మాట్లాడకుండా నోరు మూసుకున్నారన్నారు. మూడు రోజులుగా ఇక్కడ జరుగుతున్న సిపిఎం 27వ రాష్ట్ర మహాసభను పురస్కరించుకొని చివరి రోజు సోమవారం నెల్లూరు నగరంలో భారీ ప్రజా ప్రదర్శన, బహిరంగసభ నిర్వహించారు. ర్యాలీ ఆత్మకూర్ బస్‌స్టాండ్ నుంచి సభా ప్రాంగణం విఆర్ కాలేజి గ్రౌండ్ వరకు సాగింది. విఆర్‌సి గ్రౌండ్‌కు మల్లు స్వరాజ్యం ప్రాంగణంగా నామకరణ చేశారు. సిపిఎం నెల్లూరు జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అధ్యక్షత వహించిన సభలో బృందా కరత్ ప్రసంగిస్తూ... మనువాద, కార్పొరేట్ బిజెపి విధానాలు రాజ్యాంగ విలువలను భక్షిస్తున్నాయి. మైనార్టీల లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయి. అమాయక ముస్లిం యువకులను టార్గెట్ చేస్తున్నాయి. సమాజాన్ని చీల్చి విద్వేషాలు రగిలిస్తున్నాయి. మోడీ ప్రభుత్వం ఆర్‌ఎస్‌ఎస్ ఎజెండాపై నడుస్తోంది. బిజెపి సర్కార్ భుజానేసుకొని ప్రచారం చేస్తున్న మహా కుంభ మేళా తొక్కిసలాటలో జనం చనిపోయారు. ఆర్‌ఎస్‌ఎస్ అంటే... రాష్ట్రీయ సర్వనాశన్ సమితి. ఫాసిస్టు ఆర్‌ఎస్‌ఎస్, దాని హిందూత్వ భావజాలానికనుగుణంగా పని చేసే బిజెపిని నికరంగా ముందుండి వ్యతిరేకించేది సిపిఎం, కమ్యూనిస్టులే. కొన్ని పార్టీలు బిజెపిని పైకి తిడుతూ వెనుక చేతులు కలుపుతున్నారు. మేం అలా కాదు. ప్రతికూల పరిస్థితులున్నా, ఒడుదుడుకులు ఎదురైనా బిజెపిపై పోరాడే విషయంలో ఎర్ర జెండా వెనకడుగు వేయదు...

బహిరంగ సభకు హాజరైన ప్రజానీకం

ధనికులకు అనుకూలం

మోడీ ప్రభుత్వం ప్రతిపాదించిన బడ్జెట్ ధనికులకు అనుకూలం, ప్రజలకు వ్యతిరేకమని బృందా కరత్ అన్నారు... ప్రజల సంక్షేమానికి బడ్జెట్‌లో ఏమీ లేదు. అన్నీ కోతలే. లక్ష కోట్లకు పైగా నిధులు తగ్గించారు. స్కీం వర్కర్లకు, కార్మికుల సంక్షేమానికి, ఉపాధి హామీకి ఒక్క రూపాయి అదనంగా ఇవ్వలేదు. పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) కోరుతూ ఒక వైపు రైతులు ఆందోళన చేస్తుండగా ఒక్క రూపాయి కూడా అందుకు కేటాయించలేదు. ఇదే సమయంలో ధనికులపై ఒక్క రూపాయి పన్ను పెంచలేదు. అదానీ, అంబానీలను బడ్జెట్ ప్రోత్సహిస్తోంది. ధనికులపై పన్నులేసి ప్రజలకు ఖర్చు చేయమని మేం అడుగుతున్నాం. ఆర్థిక సర్వేలో ప్రజల స్థితిగతులు దిగజారుతున్నాయని తేలింది. నిరుద్యోగం పెరుగుతోంది. ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోతోంది. ప్రజల జేబుల్లో డబ్బుల్లేవు. ఈ విషయంపై మోడీ ప్రభుత్వానికి కనీస స్పృహ లేదు. ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను ప్రజలు నిరసించాలి...

బాబు నోటిని కట్టేసుకున్నారు

బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అన్యాయం చేసినా, నిధులు కేటాయించకపోయినా ముఖ్యమంత్రి చంద్రబాబు నోరు కట్టేసుకున్నారని బృందా కరత్ అన్నారు... బాబు ఢిల్లీ ఎందుకు వెళ్లినట్లు? ప్రత్యేక హోదా కోసమా, పోలవరం నిధుల కోసమా, విభజన హామీలు అడిగారా, విశాఖ ఉక్కుపై మాట్లాడారా? తమపై కేసులు, స్వప్రయోజనాల కోసం కేంద్రాన్ని ఒక్క మాట అడగలేదు. పెదాలకు ఫెవికాల్ రాసుకున్నారు. చంద్రబాబు అంటే సిగ్గులేని బాబు... అని బృందా కరత్ విమర్శించారు.

సుందరయ్య పురిటిగడ్డ

నెల్లూరు పోరాటాల నేల అని, పుచ్చలపల్లి సుందరయ్య పురిటిగడ్డ అని చెప్పారు. తాను యువ నాయకురాలుగా నెల్లూరులో డాక్టర్ల బృందంతో పర్యటించానని గుర్తు చేసుకున్నారు. ఈ ప్రాంతంలో ఎర్రజెండా నాయకత్వంలో భూస్వాములకు వ్యతిరేకంగా, కష్ట జీవుల తరపున పోరాటాలు జరిగాయని, ఎందరో త్యాగాలు చేశారని, ఉద్యమంలో అమరులయ్యారని, రెడ్‌సెల్యూట్ అని అన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన వి శ్రీనివాసరావుకు సభా సమక్షంలో విప్లవాభినందనలు తెలిపారు. తొలుత తెలుగులో 'సోదర సోదరీ మణులారా... ' అని ప్రసంగాన్ని ప్రారంభించి సభికులను ఉత్సాహపరిచారు. బహిరంగసభలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ బేబి, బివి రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్, ఎస్ పుణ్యవతి, కె హేమలత, ఆర్ అరుణ్ కుమార్, బి వెంకట్, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మహాసభ ఆహ్వానసంఘం నుంచి విఠపు బాల సుబ్రమణ్యం, మాదాల వెంకటేశ్వర్లు, చంద్ర రాజగోపాల్, డాక్టర్ రాజేశ్వరరావు పాల్గొన్నారు. రాష్ట్రాభివృద్ధిపై ప్రత్యామ్నాయ ప్రణాళికను నాయకులు విడుదల చేశారు. సిపిఎం సీనియర్ నాయకులు జక్కా వెంకయ్య స్వగ్రామం దామరమడుగు నుంచి తెచ్చిన అమర జ్యోతిని నాయకులు అందుకున్నారు. మహాసభ ప్రారంభానికి ముందు ప్రజా కళాకారులు విప్లవ గీతాలను ఆలపించారు.

విజన్లతో అభివృద్ధి జరగదు

- సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు
- ఐదేళ్లలో రాజధాని కట్టలేని వ్యక్తి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారా !
- సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గం

ప్రజాశక్తి - మల్లు స్వరాజ్యం ప్రాంగణం (నెల్లూరు)

విజన్ల పేరుతో రాష్ట్ర అభివృద్ధి జరగదని, గతంలో విజన్ 2020 అని ఏమీ చేయలేకపోయారని, ఇప్పుడు కొత్తగా 2047 ఎత్తుకున్నారని, ఇవన్నీ కార్పొరేట్లకు దోచిపెట్టేందుకేనని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు అన్నారు. సిపిఎం 27వ రాష్ట్ర మహాసభ ముగింపు సందర్భంగా నెల్లూరులోని మల్లు స్వరాజ్యం ప్రాంగణం (విఆర్ కళాశాల గ్రౌండు)లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానని ఎన్నికల ముందు చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు అభివృద్ధి పేరుతో మోసం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఎక్కువకాలం ఆయనే ముఖ్యమంత్రిగా ఉన్నారని, అప్పుడు ఎందుకు అభివృద్ధి చేయలేకపోయారని ప్రశ్నించారు. రాష్ట్రం విడిపోవడంలో చంద్రబాబు పాత్ర కూడా ఉందని అన్నారు. తరువాతైనా ప్రత్యేక హోదా తీసుకురాలేకపోయారని, ఇక పెట్టుబడులు ఏం తీసుకువస్తారని ప్రశ్నించారు. ఐదేళ్లు సిఎంగా ఉండి రాజధాని నిర్మించలేని వ్యక్తి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పడంలో అర్థం లేదని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేకుండా చేయడంలో చంద్రబాబు పాత్ర ఉందని, ఐదేళ్లు సింగపూర్ జపం చేసి అమరావతిని జగన్‌కు అప్పగిస్తే, ఆయన మూడు రాజధానుల పేరుతో నాశనం చేశాడని అన్నారు. మరోవైపు వెనుకబడిన ప్రాంతాలకు తాగేందుకు నీరు కూడా ఇవ్వలేకపోయారని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టును పూర్తిచేస్తే లక్షలమంది ప్రజలకు తాగునీరు వస్తుందని, దానికి రూ.2000 కోట్లు వెచ్చిస్తే సరిపోతుందని అన్నారు. ప్రభుత్వం ఆ పనిచేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు చెప్పే అభివృద్ధి పెద్దల కోసమేనని, ప్రజల అభివృద్ధి కాదని అన్నారు. పోర్టుల పేరుతో, పరిశ్రమల పేరుతో నెల్లూరు జిల్లాలోనే వేల ఎకరాలు తీసుకుంటున్నారని, వాటిని ఇచ్చిన రైతులకు న్యాయం జరగడం లేదని పేర్కొన్నారు. ముఖ్యంగా భూములిచ్చిన దళితులకు పరిహారం ఇవ్వకుండా బలవంతంగా బెదిరించి లాక్కుంటున్నారని అన్నారు. ఇప్పటి వరకూ నెల్లూరు జిల్లాలో ఎక్కువ ప్రాంతాలకు తాగేందుకు నీరు ఇవ్వలేకపోయారని, ఈ జిల్లా నుండి ప్రస్తుతం మంత్రులుగా ఉన్నవారు గతంలోనూ ప్రభుత్వాల్లో ఉన్నారని, ఇన్నేళ్లలో ఎందుకు నీటిని సరఫరా చేయలేకపోయారో చెప్పాలని ప్రశ్నించారు. వారు చెప్పే అబద్ధాలు నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నెల్లూరులో జరిగిన సిపిఎం 27వ మహాసభ ప్రజల హక్కుల కోసం పోరాడేందుకు కార్యాచరణ రూపొందించిందని అన్నారు. ఎక్కడ కష్టం ఉంటే, ఎక్కడ బాధలు ఉంటే అక్కడ సిపిఎం ఉంటుందని ఆయన తెలిపారు.

వామపక్ష ప్రజాతంత్ర శక్తులను కలుపుకొని విశాల ప్రజా ఉద్యమాలు

- సిపిఎం రాష్ట్ర నూతన కార్యదర్శి వి.శ్రీనివాసరావు
- రాష్ట్ర ప్రజలు బిజెపిని అంగీకరించడం లేదు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో కలిసి వచ్చే ప్రజాతంత్ర శక్తులు, సంస్థలు, సంఘాలను కలుపుకుని ప్రజా సమస్యలపై విశాల ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని, సిపిఎం 27వ రాష్ట్ర మహాసభ అందుకనుగుణంగా కార్యాచరణ రూపొందించిందని సిపిఎం రాష్ట్ర నూతన కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. నెల్లూరులో జరుగుతున్న సిపిఎం రాష్ట్ర 27వ మహాసభ ముగింపు సందర్భంగా నెల్లూరులోని కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ప్రాంగణం (విఆర్ కళాశాల గ్రౌండు)లో సోమవారం సాయంత్రం జరిగిన బహిరంగసభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజలెదుర్కొంటున్న సమస్యలపై మహాసభ చర్చించి పలు తీర్మానాలను ఆమోదించిందని తెలిపారు. రాష్ట్రంలో సహజ వనరులను దోచుకునేందుకు వచ్చిన కార్పొరేట్ దోపిడీదారులకు రెడ్ కార్పెట్ వేస్తున్నారన్నారు. అభివృద్ధి అంటే ప్రజలు బాగుపడేలా ఉండాలని, దోపిడీకి గురయ్యేలా ఉండకూడదని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీలు గాలికి వదిలేశారని, వాటిని అమలు చేసే వరకూ ఊరుకునేది లేదని, పెద్దఎత్తున పోరాటం చేస్తామని తెలిపారు. ఎన్నికల ముందు హామీలు గుప్పించి అధికారంలోకి రాగానే మర్చిపోయారని అన్నారు. రాష్ట్ర ప్రజలను నమ్మించి గొంతుకోశారని తెలిపారు. రాష్ట్రం దివాళా తీసిందని, తానొస్తే అభివృద్ధి చేస్తానని చెప్పి ఇప్పుడు ప్రజలపై భారాలు వేస్తానని చెప్పకనే చెబుతున్నారని తెలిపారు. గతంలో పిపిపి ఉండేదని, ఇప్పుడు ప్రజలను కూడా చేర్చి పి4 విధానం అంటున్నారని, అంటే అన్నిటినీ ప్రైవేటుపరం చేయడమేనని తెలిపారు. దీన్ని ఎదుర్కొంటామని, ప్రజలపై భారాలు వేయనీయబోమని అన్నారు.

రాష్ట్రానికి రావాల్సిన నిధులు కేంద్రం నుండి తీసుకురావడంలో విఫలమైన చంద్రబాబు ప్రజలపై భారాలు వేసే పనికి దిగారని తెలిపారు. బడ్జెట్లో కనీసం ఎపి పేరు ఎత్తకపోయినా మోడీనిగానీ, నిర్మలా సీతారామన్‌నుగానీ ప్రశ్నించే ధైర్యం కూటమి ఎంపిలు చేయలేకపోయారని అన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం టిడిపిపై ఆధారపడి నడుస్తోందని, అయినా చంద్రబాబునాయుడు అడిగేందుకు ఇష్టపడటం లేదని పేర్కొన్నారు. కేంద్రంలో చక్రం తిప్పానని పదేపదే చెప్పే చంద్రబాబు ఇప్పుడు ఎందుకు అడగడం లేదో ప్రజలకు చెప్పాలన్నారు. పైగా ప్రతిపక్షంలో ఉండగా విద్యుత్ భారాలను, స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించిన చంద్రబాబు అధికారంలోకి రాగానే వాటిని కొనసాగిస్తున్నారని, గతంలో జగన్ చేసిన వాటినే కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రజలను దోచుకోవడంలో వీరిద్దరి మధ్య తేడా ఏమీ లేదని పేర్కొన్నారు. స్మార్ట్ మీటర్లలో జగన్ సెకీ ఒప్పందంలో లంచం తీసుకున్నాడని అమెరికా కంపెనీ చెప్పిందని, దాన్ని రద్దు చేయడానికి చంద్రబాబు తిరస్కరిస్తున్నారని అన్నారు. అంటే అవినీతిని ఆమోదించారా అని ప్రశ్నించారు. అదే నిజమైతే జగన్‌కు, చంద్రబాబుకు తేడా ఏమిటో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. అప్పుల పేరుతో ప్రజలపై భారాలు వేస్తున్నారని, ఆరు నెలలు తిరగకుండానే విద్యుత్ సర్దుబాటు ఛార్జీల భారాలు మోపారని, దీనివల్ల ప్రజల్లో అసంతృప్తి రగులుతోందని అన్నారు. రాష్ట్రంలో ప్రజలు బిజెపిని అంగీకరించడం లేదని, టిడిపి, జనసేన మద్దతుతో ఇక్కడ కొన్ని సీట్లు, ఓట్లు రాబట్టుకున్నా ప్రజా మద్దతు మాత్రం ఆ పార్టీకి లేదని అన్నారు. పెద్దఎత్తున పెట్టుబడులు తెస్తానని కార్పొరేట్ల చుట్టూ తిరుగుతున్న చంద్రబాబు ప్రత్యేక హోదా తీసుకొస్తే కార్పొరేట్లు రాష్ట్రానికి క్యూ కడతారని, ఆ పని చేయకుండా బిజెపి భజన చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు అనుసరిస్తున్న విధానాలతో రాష్ట్రం దివాళా తీస్తోందని, కేంద్రం నుండి రావాల్సిన బకాయిలు, జిఎస్‌టి వాటా, పోలవరం, రాజధాని, వెనుకబడిన ప్రాంతాలకు కేటాయించిన నిధులు తీసుకొస్తే అప్పులు చేయాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయాలని అన్నారు. ఆదాయం ఆస్తులు పెరగాలంటే భూములు పంచాలని, ఉద్యోగుల వేతనాలు పెంచాలని, పిఆర్‌సి వేయాలని కోరారు. పోలవరానికి పైసా విదల్చని కేంద్రాన్ని చంద్రబాబు ప్రశ్నించడం మానేశారని తెలిపారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఎంపిలు పోరాడాలని అన్నారు. అయితే పక్కనే ఉన్న నక్కపల్లిలో ఆర్సెల్లార్ మిట్టల్ ప్లాంటు ఏర్పాటుపై శ్రద్ధ పెడుతున్నారని దీనివల్ల తీరని నష్టం వాటిల్లుతుందని అన్నారు. గతంలో అవినీతి గురించి నిరంతరం మాట్లాడిన టిడిపి, జనసేన, బిజెపి నాయకులు ఇప్పుడు దాన్ని క్యాష్ అండ్ క్యారీగా మార్చారని, అవినీతిలో మార్పు లేదని విమర్శించారు.

విద్యార్థి దశ నుండే పోరాటాల్లోకి



వి శ్రీనివాసరావు ఉద్యమ జీవితం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సిపిఎం రాష్ట్ర నూతన కార్యదర్శిగా రెండోసారి ఎన్నికైన వి.శ్రీనివాసరావు విద్యార్థిదశ నుండే ఉద్యమాల్లోకి వచ్చారు. విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు ఇవ్వాలని ఆందోళన నిర్వహించారు. భూపోరాటంలో అరెస్టయి జైలు జీవితం అనుభవించారు. ప్రకాశం జిల్లా మర్రిపూడి మండలం కెల్లంపల్లి వి.శ్రీనివాసరావు స్వగ్రామం. శ్రీనివాసరావుకు ఇద్దరు కుమార్తెలు. 1974-76లో నెల్లూరు జిల్లా కావలి జవహర్ భారతి కళాశాలలో ఇంటర్ చదివారు. అప్పటికే అక్కడ ప్రస్తుత సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు డిగ్రీ చదువుతూ విద్యార్థి సంఘం అధ్యక్షులుగా పోటీ చేయగా, ఆయన తరుపున శ్రీనివాసరావు ప్రచారం చేశారు. 1978-79లో ఎస్ఎఫ్ఐ నెల్లూరు జిల్లా అధ్యక్షులుగాను, 1979-82 వరకూ కార్యదర్శిగానూ పని చేశారు. కావలి భూపోరాటంలో పాల్గొని, 11 రోజులపాటు జైల్లో ఉన్నారు. 1984లో డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి విజయవాడ వచ్చారు. 1985లో గుంటూరులో జరిగిన మహాసభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభునిగా ఎన్నికయ్యారు. 1992లో రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 1997లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులయ్యారు. 2000-2005 వరకూ ప్రజాశక్తి దినపత్రిక సంపాదకులుగా బాధ్యతలు నిర్వహించారు. 2005లో కేంద్ర కమిటీ సభ్యులుగానూ, కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులుగానూ బాధ్యతలు చేపట్టారు. దళిత శోషణ్ ముక్తిమంచ్ (డిఎస్ఎంఎం) వ్యవస్థాపక కన్వీనర్‌గా ఉన్నారు. కేంద్రస్థాయిలో రైతుల సమస్యలపైనా, పేదల భూ సమస్యలపైనా పోరాటాలు నిర్వహించారు. ఎపి భవన్ ముందు ధర్నా సమయంలో పోలీసులు అరెస్టు చేసి జైల్లో పెట్టారు. 2018లో తిరిగి రాష్ట్ర కమిటీ బాధ్యతల్లోకి వచ్చి కార్యదర్శివర్గ సభ్యులుగా ఉన్నారు. 2021లో తాడేపల్లిలో జరిగిన సిపిఎం 26వ రాష్ట్ర మహాసభలో రాష్ట్ర కార్యదర్శిగా తొలిసారి ఎన్నికయ్యారు.

మారిన పరిస్థితుల అధ్యయనంతో

ప్రజా పోరాటాలకు మరింత పదును

సిపిఎం రాష్ట్ర మహాసభ ముగింపులో బివి.రాఘవులు

ప్రజాశక్తి - కామ్రేడ్ సీతారాం ఏచూరినగర్ (నెల్లూరు)

వివిధ వర్గాలు, తరగతుల ప్రజలపై సరళీకరణ విధానాల ప్రభావాన్ని అధ్యయనం చేసి, సమస్యలపై తగిన పద్ధతుల్లో ప్రజాందోళనలు నిర్వహించడంతోపాటు, పార్టీ సైద్ధాంతిక ఆలోచన పెంచడం ద్వారా ప్రజా పోరాటాలకు మరింత పదునుపెట్టాలని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు పిలుపునిచ్చారు. సరళీకరణ విధానాలు వేగవంతమైన నేపథ్యంలో సమస్యల రూపం మారిందని, వీటికి దీటైన రీతిలో పోరాటాలు చేయడం ద్వారానే ప్రజా పునాదిని పెంచుకోగలమని అన్నారు. నెల్లూరులో జరుగుతున్న సిపిఎం రాష్ట్ర 27వ మహాసభలో చివరి రోజు సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రతినిధులకు దిశా నిర్దేశం చేశారు. ప్రజల్లో కొనుగోలు శక్తి తగ్గిందని ఇటీవల ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారని గుర్తు చేశారు. ఆర్థిక పరిస్థితి దిగజారడంతో ప్రజల్లో నిరాశ, నిస్పృహ పెరిగిపోతోందని అన్నారు. మరోవైపు మూడేళ్ల

క్రితానికి, ప్రస్తుతానికి రాజకీయ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయన్నారు. కేంద్రంలోని బిజెపికి లొంగిపోయి గతంలో వైసిపి ప్రభుత్వం పనిచేయగా, ప్రస్తుతం టిడిపి నేరుగా జతకట్టి అధికారంలో ఉందన్నారు. జనసేన అధినేత మరో అడుగు ముందుకేసి బిజెపి, ఆర్ఎస్ఎస్ అనుసరిస్తున్న మతోన్మాద భావజాలాన్ని ముందుకు తీసుకెళు న్నారని విమర్శించారు. తిరుపతి లడ్డూ వివాదాన్ని చంద్రబాబు తెరపైకి తీసుకురాగా, పవన్ దానికి మరింత ఆజ్యం పోశారని విమర్శించారు. ఈ పరిణామాలను రాష్ట్రంలో మతోన్మాద శక్తులైన బిజెపి, ఆర్ఎస్ఎస్ వాడుకుంటున్నాయన్నారు. రాష్ట్రంలో పెరిగిన మతోన్మాద ప్రమాదాన్ని గుర్తించి వారి కుట్రలను తిప్పికొట్టాలన్నారు. మారిన సమస్యల స్వరూపాన్ని మరింత లోతుగా క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి పోరాటాలను మరింత ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. అన్ని రంగాల్లోనూ ఇటువంటి కృషి చేయాలన్నారు. ముఖ్యంగా నివాస ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజల జీవన విధానంలోని అన్ని పార్శ్వాలను స్పృశించాలని అన్నారు. ఆయా సమస్యలను బట్టి జోక్యం చేసుకోవాలని సూచించారు. ప్రజాపునాదిని పెంచుకోవడానికి అదే మార్గమన్నారు. మరోవైపు లౌకికవాదులు, ప్రగతిశీల శక్తులను కలుపుకుని బిజెపి, ఆర్ఎస్ఎస్ వ్యతిరేక శక్తులను ఐక్యం చేయాలన్నారు. తద్వారా అస్థిత్వ వాదాన్ని తిప్పికొట్టవచ్చన్నారు. అంతర్జాతీయంగా మితవాద శక్తులపై ప్రతిఘటన పెరుగుతోందని వివరించారు. ఇటీవలి శ్రీలంక పరిణామాలను గుర్తు చేశారు. మహాసభ ఇచ్చిన స్ఫూర్తితో ద్విగుణీకృత ఉత్సాహంతో ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు.

ఆరెస్సెస్ ఫాసిస్టు ఎజెండాను

తిప్పికొట్టాలి

- సాంస్కృతిక రంగంలో కమ్యూనిస్టుల కృషి పెరగాలి
- ఎంఎ బేబి ఉద్ఘాటన

ప్రజాశక్తి- కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్ (నెల్లూరు)

హిట్లర్ తరహా జాతీయవాదాన్నే ఫాసిస్టు ఆరెస్సెస్ సాంస్కృతిక జాతీయవాదం ముసుగులో ముందుకుతెస్తోందని, దీనిని తిప్పికొట్టాల్సిన బాధ్యత కమ్యూనిస్టులపై ఉందని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎం ఎ బేబి పేర్కొన్నారు. సిపిఎం 27 వ రాష్ట్ర మహాసభ ముగింపు సందర్భంగా సోమవారం ఆయన ఇక్కడ ప్రతినిధుల సభలో మాట్లాడుతూ, సాంప్రదాయకంగా సంస్కృతికి వారసులు కమ్యూనిస్టులేనని అన్నారు. అయితే, ఆరెస్సెస్ సాంస్కృతిక రంగంలో తన ఫాసిస్టు ఎజెండాతో వేగంగా చొచ్చుకెళ్తోందని ఆయన చెప్పారు. సాంస్కృతిక జాతీయవాదం పేరుతో మతోన్మాద శక్తులు మత విశ్వాసాలను ఎలా దుర్వినియోగపరుస్తున్నదీ ఆయన వివరించారు. కేరళలో గ్రామీణ ప్రాంతాల్లో గోకులాలను ఏర్పాటు చేసి ఒక పథకం ప్రకారం పిల్లల మెదళ్లలోకి విషపూరిత భావజాలాన్ని చొప్పించేందుకు అది ఎలా కుట్రపూరితంగా యత్నిస్తున్నదీ తెలిపారు. దీనిని అడ్డుకునేందుకు బాలల సంఘాలను పెద్దయెత్తున ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఆరెస్సెస్ ఫాసిస్టు సంస్కృతికి వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ సంస్కృతిని ముందుకు తేవాలని, ఈ విషయంలో బాలోత్సవాలు, విజ్ఞాన కేంద్రాల ద్వారా పార్టీ నిర్వహిస్తున్న కృషి బాగానే ఉందని, అయితే, ఇది చాలదని ఆయన చెప్పారు. ఆరెస్సెస్ ఫాసిస్టు సాంస్కృతిక జాతీయవాదానికి వ్యతిరేకంగా పోరాడేటప్పుడు మెజార్టీ మతోన్మాద ప్రమాదాన్ని ఎండగట్టాలన్నారు. అదే సమయంలో మైనార్టీ మతోన్మాదాన్ని కూడా ఉపేక్షించకూడదన్నారు. మతానికి సంబంధించి బకునిన్‌కు , మత భావజాలానికి వ్యతిరేకంగా ప్రచారం చేసేటప్పుడు మతానికి సంబంధించిన మార్క్సిస్టు అవగాహనను దృష్టిలో పెట్టుకుని వ్యవహరించాలన్నారు. సమాజంలో వస్తున్న మార్పులపై రాజకీయంగా, సైద్ధాంతికంగా, నిర్మాణ పరంగా ప్రజలను ఎడ్యుకేట్ చేయడంలో విజ్ఞాన కేంద్రాలు, గ్రంథాలయాలు కీలక భూమిక వహించాలన్నారు. గ్రంథాలయాల ప్రాధాన్యతను గుర్తించిన పుచ్చల పల్లి సుందరయ్య విద్యార్థి దశలో ఉండగానే బాలగంగాధర్ తిలక్ పేరుతో సొంత లైబ్రరీని ఏర్పాటు చేసిన విషయాన్ని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బేబి గుర్తు చేశారు.

ప్రజా ఉద్యమాలు బలోపేతం

- చర్చలు సమీక్షిస్తూ వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-సీతారాం ఏచూరి నగర్ (నెల్లూరు)

గత మహాసభ నుండి ఈ మహాసభ మధ్య కాలంలో ప్రజా సమస్యలపై జరిగిన ఉద్యమాలు, పోరాటాలను వచ్చే మూడేళ్లలో మరింత పటిష్టంగా నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. నెల్లూరులో జరుగుతున్న సిపిఎం రాష్ట్ర 27వ మహాసభలో భాగంగా మూడో రోజైన సోమవారం రాజకీయ నిర్మాణ నివేదికపై ప్రతినిధుల చర్చ అనంతరం సమీక్షిస్తూ ఆయన మాట్లాడారు. మహాసభలో పాల్గొన్న ప్రతినిధులందరూ తమ జిల్లాలు, రంగాల వారీగా గ్రూపు చర్చల్లో పాల్గొన్నారు. 33 రంగాలు, 27 జిల్లాలకు చెందిన 83 మంది చర్చల్లో పాల్గొన్నారని, అంటే, మహాసభకు హాజరైన ప్రతి ఆరుగురిలో ఒకరు వేదికపై చర్చల్లో పాల్గొనడం మంచి పరిణామమని వివరించారు. అఖిల భారత రాజకీయ విధానంలో భాగంగా ఇండియా బ్లాక్‌తో సర్దుబాటు చేసుకున్న విధానాన్ని రాష్ట్రంలో అమలు చేశామని, ఓట్ల రూపంలో గణనీయమైన మార్పు రానప్పటికీ ఒక వాతావరణం ఏర్పడడానికి దారితీసిందని వివరించారు. ఇళ్ల స్థలాల సమస్యపై పాలకులు దోబూచులాడుతున్నారని, ఒకరు సెంటు ఇస్తానంటే...మరొకరు రెండు, మూడు సెంట్లు ఇస్తామని భ్రమలు కల్పిస్తున్నారని విమర్శించారు. పోలవరం నిర్వాసితులకు పరిహారం కోసం, ఏజెన్సీలో జీవో నెం.3 పునరుద్ధరణ కోసం, భాషా వలంటీర్ల సమస్యపై ఆందోళనలు జరిగాయని, విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో ఫార్మా కంపెనీల్లో ప్రమాదాల్లో మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు, ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట సిమెంట్ ఫ్యాక్టరీలో బాయిలర్‌పేలి కొంతమంది మృతిచెందిన ఘటనలో గరిష్టస్థాయిలో పరిహారం ఇప్పించేలా కృషి చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. విజయనగరం మిమ్స్‌లో ఆందోళనలు జయప్రదం కావడం, తాండవ షుగర్స్ రైతులు చెరకు బకాయిలు సాధించడం, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను అడ్డుకోవడం, తిరుపతిలో టిటిడి అటవీ కార్మికుల రిలే దీక్షలు, పాణ్యం గ్రీన్‌కోలో ఆందోళన, నెల్లూరు జెన్‌కో ప్రయివేటీకరణను అడ్డుకోవడం వంటి విషయాల్లో పార్టీ చురుకుగా పనిచేసిందని చెప్పారు. చెత్తపన్నుపై విశాఖ, విజయవాడ, కర్నూలు, నెల్లూరుల్లో పార్టీ ఆందోళనా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల చెత్తపన్ను వసూలును ప్రభుత్వం రద్దు చేసుకుందని వివరించారు. వివిధ సమస్యలపై వివిధ జిల్లాల్లో పాదయాత్రలు చేయడం మంచిదేనని, అయితే అనంతపురం జిల్లా మాదిరిగా ఒక దాని వెంట మరోటి నిర్వహించేలా ప్రణాళికలు ఎక్కడికక్కడ రూపొందించుకోవాలని, రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు సహా వివిధ మౌలిక

సదుపాయాల కోసం స్థానిక నాయకత్వం చొరవ పెంచుకోవాలని సూచించారు. వరద సహాయ కార్యక్రమాల్లో విజయవాడ, గుంటూరు, కర్నూలు వంటి జిల్లాల్లో పార్టీ శ్రేణులు చురుకుగా పాల్గొన్నాయని చెప్పారు. అయితే మనం చేసిన ఉద్యమాలు, పోరాటాలు, సేవా కార్యక్రమాలకు తగ్గట్లుగా ప్రజాపునాది పెరగలేదన్నారు. ప్రజా రంగాలు సమస్యలను అధ్యయనం చేసి ఆందోళనా కార్యక్రమాలను రూపొందించుకోవాలని, సొంత చొరవతో ప్రజలతో మమేకం కావాల్సి ఉందని చెప్పారు. పార్టీలో కొన్ని అన్యవర్గ ధోరణులు వ్యక్తమవుతున్నాయని, సైద్ధాంతిక చైతన్యాన్ని పెంచడం ద్వారా వాటిని నిరోధించాలన్నారు. రాష్ట్రంలో మతోన్మాద ప్రమాదం పెరుగుతోందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు ఉధృతం చేయాలని చెప్పారు. పార్టీ సొంత బలం పెంచుకోవడంతో పాటు వామపక్ష ఐక్యతకు కృషి చేయాలన్నారు. వామపక్ష ప్రజాతంత్ర ప్రత్యామ్నాయాన్ని నిర్మించేందుకు విశాల శక్తులను కూడగట్టాలని పిలుపునిచ్చారు.

ఎక్కువ కాలం జైలు జీవితం — కా॥ మూలం రమేష్ (5సం॥ల 3నెలలు)

ఎక్కువ కాలం అజ్ఞాత వాసం — కా॥ సిహెచ్ నర్సింగరావు (10 నెలలు)

ఎక్కువ కేసులు — కా॥ డి. కాశీనాథ్ (36 కేసులు)

ఉద్యమించి.. కేసులు ఎదుర్కొని ...

- ప్రతినిధుల విశ్లేషణ

ప్రజాశక్తి - కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్

సిపిఎం రాష్ట్ర 27వ మహాసభలకు అన్ని తరగతులకు ప్రాతినిధ్యం వహిస్తూ వివిధ రంగాల నుంచి 472 మంది హాజరయ్యారు. ఇందులో 463 మంది (పురుషులు 375 మంది, మహిళలు 88 మంది) ఇచ్చిన వివరాల ఆధారంగా మహాసభల అర్హతల కమిటీ విశ్లేషణ చేసింది. ఇందులో ప్రతినిధులు 362 మంది కాగా, పరిశీలకులు 101 మంది. సభకు హాజరైన ప్రతినిధుల్లో అత్యధికులు వివిధ ప్రజాపోరాటాల్లో పాల్గొని, అరెస్టులను ఎదుర్కొన్నవారు కావటం సిపిఎం సమరశీల ఉద్యమాలకు అద్దం పడుతోంది. ప్రతినిధుల్లో 73 శాతం మంది అంటే దాదాపు మూడొంతుల మంది (337) వివిధ ప్రజా ఉద్యమాల సందర్భంగా అరెస్టయి, పోలీసు కేసులకు ఎదుర్కొన్నారు. నెల్లూరు జిల్లాకు చెందిన మూలం రమేష్ అత్యధికంగా ఐదు సంవత్సరాల ఆరు నెలల పాటు జైలు జీవితం అనుభవించారు. వి.ఉమా మహేశ్వరరావు (రాష్ట్ర కేంద్రం), ఎం.జీవరత్నం (ఏలూరు) ఆరేసి నెలల పాటు జైల్లో ఉన్నారు. సిహెచ్.నర్సింగరావు 10 నెలల పాటు అజ్ఞాతంలో ఉన్నారు. ప్రజా ఉద్యమాల్లో పాల్గొని అత్యధిక కేసులు (36) ఎదుర్కొన్న వారిలో దోనేపూడి కాశీనాథ్ ఉన్నారు. హాజరైన ప్రతినిధుల్లో 360 మంది అంటే 76 శాతం ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బిసి తరగతుల నుంచి ఉన్నారు. మొత్తం ప్రతినిధుల్లో 200 మంది అంటే 43 శాతం మంది 50 ఏళ్ల లోపు వారు ఉన్నారు. ప్రతినిధుల సగటు వయసు 51.9 ఏళ్లుగా ఉంది. హాజరైన వారిలో 25 ఏళ్ల లోపు వయసు వారు ఇద్దరున్నారు. వారు ఎన్టీఆర్ జిల్లా నుంచి సిహెచ్.వెంకటేశ్వరరావు, అనంతపురం నుంచి సి.సుగుణ. అత్యధిక వయస్కులు వై.కేశవరావు (84 ఏళ్లు).

సరళీకరణ విధానాలు ప్రారంభమైన 1991 తరువాత పార్టీలో చేరిన వారిలో 318 మంది - ఈ సభలకు ప్రతినిధులకు వచ్చారు. ఇందులో 1991 - 2000 మధ్య చేరినవారు 167 మంది కాగా, 2001 -10 మధ్య చేరినవారు 103 మంది, 2011 - 25 మధ్య చేరిన వారు 48 మంది ఉన్నారు. రంగాల వారీగా చూస్తే - కార్మికరంగం నుంచి 152 మంది, వ్యవసాయ కార్మిక 42, రైతు 23, కౌలురైతు 12, మహిళ 30, యువజన ఏడుగురు, విద్యార్థి ఆరుగురు, గిరిజన 24, సామాజిక రంగం నుంచి 10 మంది హాజరయ్యారు. వివిధ సామాజిక తరగతులకు ప్రాతినిధ్యం వహిస్తూ ఎస్సీల నుంచి 87 మంది, ఎస్టీల నుంచి 39 మంది, వెనుకబడిన తరగతుల నుంచి 197 మంది సభల్లో పాల్గొన్నారు. క్రిష్టియన్, ముస్లిం తరగతుల నుంచి 37 మంది హాజరయ్యారు. ప్రతినిధుల్లో ఆరుగురు నిరక్షరాస్యులు కాగా, సగానికి పైగా (267 మంది) ఉన్నత విద్యావంతులు. టెన్త్, ఇంటర్మీడియట్ చదివినవారు 173 మంది ఉన్నారు.

అతి పెద్ద వయస్సు   అతి పిన్న వయస్సు

మతోన్మాదంపై ఐక్య పోరాటం

- సిపిఎం నేతలు ఉమామహేశ్వరరావు, రమాదేవి

ప్రజాశక్తి- కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్ (నెల్లూరు)

హిందూత్వశక్తుల మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజాతంత్ర, లౌకిక శక్తులను కలుపుకొని పోరాటాలు చేయబోతున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు, డి.రమాదేవి తెలిపారు. నెల్లూరు నగరంలో సిపిఎం రాష్ట్ర మహాసభ అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిందని చెప్పారు. మన రాష్ట్రంలో మత సామరస్యం ఉందన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రావడం, ఈ కూటమిలో బిజెపి ఉండడంతో రాష్ట్రానికి మతోన్మాద ప్రమాదం పెరిగిందన్నారు. మత ఘర్షణలు రెచ్చగొట్టే యత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మతోన్మాదాన్ని అడ్డుకోవాలని సిపిఎం రాష్ట్ర మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించినట్లు చెప్పారు. రాష్ట్రంలో శాంతిని, సామరస్యాన్ని కాపాడుకొనేందుకు వామపక్షాలు, ప్రజాతంత్ర, లౌకిక శక్తులను కలుపుకొని పోరాటానికి సిద్ధమవుతామని తెలిపారు. మంచి మద్యం పేరుతో టిడిపి కూటమి ప్రభుత్వం మద్యం వ్యాపారం చేస్తోందన్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి దొరుకుతోందని, బెల్ట్ షాపులు హల్‌చల్ చేస్తున్నాయని తెలిపారు. వీటివల్ల, సాంస్కృతిక కాలుష్యం పెరిగి మహిళలు, యువతపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. వీటిని అరికట్టాల్సిన రాష్ట్ర ప్రభుత్వం చేష్టలుడిగిందని విమర్శించారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు, డి.రమాదేవి, మూలం రమేష్

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన విజన్ 2047 వల్ల కార్పొరేట్ శక్తులకు విజన్ తప్ప, సామాన్య ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధిని సిపిఎం కోరుకుంటోందని, అందుకోసం పోరాటాలు కొనసాగిస్తామని చెప్పారు. రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి కల్పిస్తేనే ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందని, తద్వారా రాష్ట్రానికి ఆదాయం పెరుగుతుందని వివరించారు. రాష్ట్ర ఆదాయం పెరగాలంటే కార్పొరేట్ శక్తులకు ఐదు లక్షల ఎకరాలు ఇవ్వాల్సిన అవసరం లేదని, అదే ఐదు లక్షల ఎకరాలను భూమిలేని నిరుపేదలకు ఇస్తే ఆదాయం పెరిగి ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందని తెలిపారు. ఎన్‌డిఎ ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న చంద్రబాబు, పవన్ కల్యాణ్ రాష్ట్ర విభజన హామీలపై ఎందుకు నోరుమెదపడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలోని 1.50 కోట్ల మందికిపైగా ఉన్న కార్మికుల సంక్షేమాన్ని కోరే వారైతే కార్మిక చట్టాల స్థానే తీసుకొచ్చిన లేబర్ కోడ్స్‌ను రాష్ట్రంలో అమలు చేయబోమని కేంద్రానికి చంద్రబాబు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ దమ్ము చంద్రబాబుకు ఉందా? అని ప్రశ్నించారు. పట్టణ ప్రాంతాల్లోనూ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేరళ, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వాలు పట్టణ ప్రాంతాల్లోనూ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేస్తున్నాయని గుర్తు చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షించాలని, ప్రత్యేక గనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు సంస్థ ఆర్సెల్ మిట్టల్‌కు గనులు ఇవ్వడానికి తపనపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు... విశాఖ స్టీల్ ప్లాంట్‌కు గనులు కేటాయించేందుకు ఎందుకు లేదని ప్రశ్నించారు. ప్రజా అజెండాయే ధ్యేయంగా కలిసి వచ్చే శక్తులు, వ్యక్తులను కలుపుకొని సిపిఎం ప్రజాపోరాటాలు నిర్వహిస్తుందని చెప్పారు.

నిర్బంధంపై సమరశీల పోరాటం

- కొత్త పరిచయాలతో సంఘం బలోపేతం
- ఆదివాసీ ఉద్యమ నాయకులు లోతా రామారావు

ప్రజాశక్తి - కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్ (నెల్లూరు)

రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధాన్ని ఎదుర్కొని పోరాటాలు నిర్వహించినట్లు ఆదివాసీ ఉద్యమ నాయకులు లోతా రామారావు తెలిపారు. సిపిఎం రాష్ట్ర మహాసభకు విచ్చేసిన ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే.. "ఆదివాసీ ప్రాంతాల్లో వంద శాతం ఉపాధ్యాయ పోస్టులు గిరిజనులకే చెందాలని, జిఒ నెం.3ని అమలు చేయాలని దశలవారీగా పోరాటాలు నిర్వహించాం. కలెక్టరేట్, ఐటిడిఎల ముట్టడి, మన్యం బంద్‌కు ఆదివాసీల నుంచి మంచి స్పందన వచ్చింది. ఈ ఆందోళనలతో యువతలోకి వెళ్లగలిగాం. బోయ వాల్మీకులను ఆదివాసీ తెగల్లో కలిపేందుకు రాష్ట్రప్రభుత్వం కుట్ర పన్నింది. దీనికి వ్యతిరేకంగా రాష్ట్ర బంద్ నిర్వహించారు. ఎంఎల్ఎలను, ప్రజాప్రతినిధులను అడ్డుకోవడంతో ఈ అంశం ఆదివాసీ ప్రజల్లో విస్తృత చర్చ జరిగింది. ప్రజలే తమ ఆందోళనతో స్వచ్ఛందంగా వీధుల్లోకి వచ్చారు. ఫలితంగా ఇతర పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు స్పందించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆదివాసీలకు వారి సొంత భాషల్లో విద్యా బోధన చేసేందుకు ప్రభుత్వం నియమించిన భాషా వలంటీర్లను ప్రభుత్వం రెన్యువల్ చేయలేదు. దీంతో వేలాదిమంది భాషా వలంటీర్ల జీవితాలు ప్రశ్నార్థకంగా మారాయి. దీనిపై సాగించిన పోరాట ఫలితంగా ప్రభుత్వం వెనక్కి తగ్గి రెన్యువల్ చేసింది.

ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం వంకవారిగూడెంలో నేవీ ఆయుధ డిపో ఏర్పాటుకు 1800 ఎకరాల ఆదివాసీల భూములను గుంజుకునేందుకు ప్రభుత్వం కుట్ర పన్నింది. ఈ డిపో ఏర్పాటుకు వ్యతిరేకంగా ఆ ప్రాంతంలోని గ్రామసభలన్నీ తీర్మానం చేశాయి. అయినప్పటికీ ప్రభుత్వం వెనక్కితగ్గలేదు. మరోమారు గ్రామసభ నిర్వహించగా, ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకించి డిపో ఏర్పాటుకు వ్యతిరేకంగా తీర్మానం చేయడంతోపాటు మినిట్స్‌లో రాయించారు. దీంతో ప్రభుత్వం వెనుకడుగు వేసింది. పర్యాటక అభివృద్ధి పేరుతో 1/70 చట్టానికి సవరణ చేయాలని అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలతో గిరిజనుల్లో ఆందోళన నెలకొంది. దీనికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టాం. ఈ కాలంలో ప్రతిరోజూ నిర్బంధాలను ఎదుర్కొంటున్నాం."

చినుకు పడితే కొండలెక్కాల్సిందే

- పోలవరం నిర్వాసిత కుటుంబాల వ్యథలు వర్ణనాతీతం
- నిర్వాసితుల ఉద్యమ నేత ఎం.నాగమణి

ప్రజాశక్తి - కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్ (నెల్లూరు)

'చినుకు పడితే చాలు.. పోలవరం నిర్వాసితులు కొండలు, గుట్టలు ఎక్కాల్సిందే.. అంతకుమించి తమను తాము రక్షించుకునేందుకు మరో మార్గం లేదు. ఇటువంటి గ్రామాల్లో పర్యటించిన నాకు, మా బృందానికి కన్నీళ్లు తెప్పించే సమస్యలు కన్పించాయి' అని పోలవరం నిర్వాసితుల ఉద్యమ నేత ఎం.నాగమణి ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం రాష్ట్ర మహాసభకు ప్రతినిధిగా హాజరైన ఆమె తనను కలిసిన ప్రజాశక్తితో మాట్లాడారు. వివరాలు ఆమె మాటల్లోనే..

ప్రభుత్వాలన్నీ పోలవరం ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్టు చెబుతున్నప్పటికీ, దానికోసం తాత, తండ్రుల నాటి భూములు, పుట్టి పెరిగిన ఊళ్లు త్యాగం చేసిన నిర్వాసితులను మాత్రం పట్టించుకోవడం లేదు. వీరి సమస్యలు పరిష్కరించాలని పార్టీ ఆధ్వర్యంలో ఎన్నోసార్లు వినతులు, ధర్నాలు, రాస్తారోకోలు తదితర రూపాల్లో నిరసన తెలియజేసినప్పటికీ గత వైసిపి ప్రభుత్వంగాని, నేటి టిడిపి కూటమి ప్రభుత్వంగాని పట్టించుకోలేదు. ఈ నేపథ్యంలో నిర్వాసిత గ్రామాల్లో క్షేత్రస్థాయి పరిస్థితులను తెలుసుకునేందుకు సిపిఎం ఆధ్వర్యాన పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు నేతృత్వంలో 'పోలవరం పోరుకేక' పాదయాత్ర నిర్వహించాం. ఆ పాదయాత్రలో నేను కూడా పాల్గొన్నాను. నిర్వాసితుల కోసం పునరావాస కాలనీలు ఏర్పాటు చేసినప్పటికీ అవి లోతట్టు ప్రాంతాల్లో ఉన్నాయి. పోలవరం ప్రాజెక్టు ముంపు గ్రామాలకు, వీటికి పెద్ద తేడా లేదు. దీంతో పోలవరం మండలంలోని నిర్వాసితులు పునరావాస కాలనీలకు వెళ్లలేదు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని నిర్వాసితులు గోదావరి వరద ముంపులో ఉండలేక కాలనీలకు వెళ్లారు. తగిన రోడ్లు డ్రయినేజీలు, చివరకు శ్మశాన వాటికలు కూడా లేకపోవడం వల్ల నిర్వాసితులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా వర్షాలు పడినప్పుడల్లా పిల్లాపాపలతో కొండలు, గుట్టలు ఎక్కి తలదాచుకోవాల్సిన పరిస్థితులను వారంతా మాకు వివరించారు. ఈ కాలనీల్లో ఉన్నా.. గోదాట్లో ఉన్నా ఒక్కటే అని మా బృందానికి అనిపించింది. ఈ నేపథ్యంలో చాలా సందర్భాల్లో ఫుడ్ ప్యాకెట్లు, దుస్తులు ప్రజల నుంచి సహకరించి నిర్వాసితులకు పార్టీ తరపున అండగా నిలిచాం. ఈ క్రమంలో యువత పాలక పార్టీలు చేస్తున్న అన్యాయాన్ని తెలుసుకుని ప్రతిఘటనకు కలిసొస్తున్నారు. ఈ సందర్భంగా పాలకులు మా నాయకులపై బెదిరింపు చర్యలకు, గృహనిర్బంధాలకు పాల్పడుతున్నారు. అయినా మేం వెనక్కితగ్గలేదు. అమాయక గిరిజన నిర్వాసితుల కోసం పోరాడుతున్నామనే సంతృప్తితో మేము మరింత ముందుకు సాగుతాం. ప్రజలు ఇచ్చిన స్ఫూర్తితో ఢిల్లీ స్థాయి వరకు పోలవరం ఉద్యమాన్ని తీసుకెళ్లాం. కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అర్జున్ ముండాను కలిసి సమస్యలను విన్నవించాం.'

సంపాదకీయం

మోసపూరిత బడ్జెట్

నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరోసారి దేశప్రజల ముందు వంచనా శిల్ప విన్యాసాన్ని ప్రదర్శించింది. ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2025-26వ ఆర్థిక సంవత్సరపు బడ్జెట్‌లో ప్రజలను మభ్య పరిచే మాటలే ఎక్కువ! వరుసగా ఎనిమిది సంవత్సరాలు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఘనత దక్కించుకున్న నిర్మలా సీతారామన్ అన్ని బడ్జెట్‌లలోనూ సామాన్యులను విస్మరించారు. తాజా బడ్జెట్‌లోనూ అదే ఒరవడి కొనసాగించి, మహా సంపన్నుల పట్ల మహా విధేయతను ప్రదర్శించారు. దేశంలోని మౌలిక సమస్యలను పూర్తిగా మరచిపోయిన తాజా బడ్జెట్ కార్పొరేట్ల చుట్టూ ప్రదక్షిణ చేసింది. ప్రైవేటీకరణ, ఆశ్రిత పెట్టుబడిదారి విధానాలకు మరింతగా ఊతమిచ్చే ప్రతిపాదనలతో బడ్జెట్ పత్రాలు నిండిపోయాయి. ఆదాయపన్ను పరిమితిని 12 లక్షల రూపాయలకు పెంచడాన్ని కేంద్ర పాలకులు ఘనంగా చెప్పుకుంటున్నారు. అయితే, దీనివల్ల లబ్ధి పొందే ప్రజానీకం దేశ వ్యాప్తంగా ఒక్క శాతం కూడా లేరన్న విషయాన్ని వారు దాచిపెడుతున్నారు. పైగా కార్పొరేట్లకు ఇచ్చిన రాయితీలతో పోల్చుకుంటే ఇది సముద్రంలో నీటిబొట్టంత కూడా లేకపోవడం గమనార్హం. దశాబ్ధకాలంగా దేశంలో నిరుద్యోగం, నిత్యావసర వస్తువుల ధరలు ,అసమానతలు, పేదరికం భారీగా పెరిగాయి. పొదుపు రేట్లు నేల చూపులు చూస్తున్నాయి. ప్రభుత్వ పెట్టుబడులతో పాటు, ప్రైవేటు పెట్టుబడులు కూడా కొరతను ఎదుర్కొంటున్నాయి. ఉదారవాద విధానాల్లో భాగంగా ప్రభుత్వ రంగ సంస్థలను, ఆస్తులను తెగనమ్ముతున్నా ఆర్థిక వ్యవస్థ నానాటికీ తీసికట్టుగానే మారుతోంది. ఈ కీలకమైన సమస్యలకు పరిష్కారం చూపడంలో కేంద్ర బడ్జెట్ పూర్తిగా విఫలమైంది. అదే సమయంలో జాతీయ దృక్పథం ఏమాత్రం లేకుండా సంకుచిత రాజకీయ ప్రయోజనాలే లక్ష్యంగా బడ్జెట్ సాగింది. ఆంధ్రప్రదేశ్‌తో సహా దక్షిణాది రాష్ట్రాల ప్రస్తావనే బడ్జెట్‌లో కనపడకపోవడం, త్వరలో ఎన్నికలు జరగనున్న బీహార్‌కు పథకాల వరద పారించడం దీనికి నిదర్శనం.

వందశాతం విదేశీపెట్టుబడులను అనుమతించడం బీమా రంగంలో విదేశీ గుత్తపెట్టుబడిదారి సంస్థల ఆధిపత్యానికి దారి తీయనుంది. మౌలిక వసతుల కల్పన పేరుతో రోడ్లు, పోర్టులు, విమానాశ్రయాలు, రైల్వేల వంటి కీలక సదుపాయాలను కార్పొరేట్లకు అప్పగించనున్నారు. రానున్న ఐదేళ్లకాలంలో ఈ పిపిపి ప్రాజెక్టుల విలువ 10 లక్షల కోట్ల రూపాయలుగా అంచనా వేశారు. అదే సమయంలో కీలకమైన వ్యవసాయ రంగానికి ఎటువంటి ఎటువంటి ఉపశమనమూ దక్కలేదు. రైతాంగం ఏళ్లతరబడి ఆందోళనలు చేస్తున్నా కనీస మద్దతు ధర అంశాన్ని పట్టించుకోలేదు. రుణ ఉపశమనంతో సహా ఇతర రాయితీలు లేవు.వంద జిల్లాలకు ప్రకటించిన ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజనను రాష్ట్ర ప్రభుత్వాలే నిర్వహించుకోవాల్సిఉంది. 2017 బడ్జెట్‌లో పేర్కొన్న విధంగానే ఐదేళ్లలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న మాటను మళ్లీ చెప్పారు. ఎరువులు, ఆహార,సబ్సిడీలు, పంటలబీమాకు కోతపడింది. గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలుకు నిధులు పెంచలేదు. కార్మికులు, యువత, మహిళలు, పిల్లలు, ఇతర అణగారిన వర్గాలను బడ్జెట్‌లో పూర్తిగా విస్మరించారు. వీరందరి జీవనస్థితిగతులు మెరుగుపరచకుండా, కొనుగోలుశక్తి పెంచకుండా వృద్ధి లక్ష్యాలను సాధించడం, దేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడం సాధ్యం కాదన్న ఆర్థికవేత్తల సూచనలను కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు.

ఇక, ఆంధ్రప్రదేశ్‌కు బడ్జెట్‌లో మోడీ ప్రభుత్వం మరోసారి అన్యాయం చేసింది. విభజనతో కుదేలైన రాష్ట్రానికి ప్రత్యేకహోదా ప్రకటించే విషయాన్ని ఎప్పుడో పక్కనపెట్టేశారు. ఇతరత్రా విభజన హామీల అమలు అంశాన్ని కూడా పట్టించుకోవడం లేదు. కీలకమైన రాజధాని అమరావతి నిర్మాణంతో పాటు, విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలోనే కొనసాగించడం, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసం వంటి అంశాలు బడ్జెట్‌లో కనీసం ప్రస్తావనకు కూడా నోచుకోలేదు. ఉడప ఉక్కు పరిశ్రమది ఇదే దుస్థితి. ఈ తరహా నిర్లక్ష్యాన్ని బిజెపికి కొమ్ము కాస్తున్న టిడిపి, జనసేనలు సమర్థించుకోవచ్చు. ప్రధాన ప్రతిపక్షమైన వైసిపి నోరు విప్పకపోవచ్చు. కానీ, రాష్ట్ర ప్రజలు ఆగ్రహించకమానరు. ధరలు, నిరుద్యోగం, ఆకలిని పెంచి, ప్రైవేటీకరణ అజెండాను అమలు చేస్తూ, రాష్ట్ర ప్రయోజనాలను కాలరాస్తున్న కేంద్ర బడ్జెట్‌పై నిరసన వ్యక్తం కావడం సహజం.

మహనీయుల మాట

కార్మికవర్గ పోరాటం వారి విముక్తి కోసమే కాదు. అణిచివేత నుంచి, దోపిడీ నుంచి మొత్తం మానవాళి విముక్తి కోసం అది పోరాడుతుంది.

- హోచిమిన్,
వియత్నాం విప్లవ సారథి.

కేంద్రీకరణ వల్ల ప్రమాదాలు



వనరుల కేంద్రీకరణతోబాటు అధికారాల కేంద్రీకరణ కూడా సాగుతోంది. ఇందుకు కేంద్రం నియమించే గవర్నర్లు ఒక సాధనంగా ఉపయోగపడుతున్నారు. నమ్మకమైన హిందూత్వవాదులో, లేకపోతే కేంద్రం చెప్పు చేతల్లో మెలిగే అధికారులో మాత్రమే ఈ మధ్య గవర్నర్లుగా నియమించబడుతున్నారు. దీనిని మొదట్లో ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. గవర్నరు పదవి అనేది గౌరవ సూచకమైనదని, నామక: అధికారాలు మాత్రమే ఉంటాయని, ఆ పదవిలో రిటైరైన రాజకీయ నాయకులనో, అధికారులనో నియమించడం వలన పెద్ద ప్రమాదం ఏమీ లేదని అనుకున్నారు. కాని ఈ మధ్య కాలంలో గవర్నర్లు అన్ని వ్యవహారాల్లో వేలు పెడుతూ ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వపు కార్యకలాపాలకు ఆటంకంగా తయారౌతున్నారు.

ఆధునిక భారతదేశంలో ప్రజల మనస్సుల్లో రెండు రకాల జాతీయ చైతన్యం ఉంటుందని, అందులో ఒకటి భాషా-ప్రాంతీయ జాతీయత-అంటే ఒక బెంగాలీగానో తమిళుడిగానో, ఒక గుజరాతీగానో, ఒక ఒడియాగానో-రెండవది యావత్ భారతదేశానికీ చెందిన భారత జాతీయతగా ఉంటాయని ప్రముఖ మార్క్సిస్టు పండితుడు లేటు అమలేందు గుహ ఎవ్వరూ కాదనలేని విధంగా వాదించారు. ఈ ద్వంద్వ స్వభావాన్ని గుర్తించి, ఆమోదించడం అవసరమని, ఈ రెండింటిలో ఏ ఒక్కదానిపైనో అతిగా నొక్కి రెండవదానిని విస్మరిస్తే చాలా ప్రమాదకరంగా ప్రతిస్పందనలు వస్తాయని ఆయన చెప్పాడు. అతిగా కేంద్రీకరణకు పూనుకోవడం అంటే విశాల భారత జాతీయత మీదనే ఎక్కువగా నొక్కడం అవుతుంది. అది దానికి వ్యతిరేకంగా ప్రతిచర్యలకు దారి తీస్తుంది. అది ప్రాంతీయ వేర్పాటువాదానికి, ఒక్కోసారి ఈ దేశం నుండే విడగొట్టుకోవాలనే ధోరణికి దారితీసి దేశ సమైక్యతకే ముప్పు తెస్తుంది.

ఇందిరా గాంధీ హయాంలో జరిగిన కేంద్రీకరణ-అందులో హిందూత్వ-నయా ఫాసిస్టు లక్షణాలేమీ లేవు-1980లలో అస్సాం వేర్పాటువాదానికి దారితీసిన నేపథ్యంలో అమలేందు గుహ తన వ్యాసాన్ని రచించారు. ఇప్పుడు నయా ఫాసిస్టు కేంద్రీకరణ మన ముందు అత్యంత దిగ్భ్రాంతికర వేగంతో ఆవిష్కరించబడుతున్న నేపథ్యంలో మళ్ళీ అటువంటి వేర్పాటువాద ప్రమాదమే దాని వెనుక పొంచివుంది.

ప్రభాత్ పట్నాయక్

ఫాసిజం ఎక్కడ ఏయే ప్రత్యేకతలతో ఉన్నప్పటికీ, అనివార్యంగా కేంద్రీకరణతో ముడిపడి వుంటుంది. నిజానికి నాయకుని పట్ల భక్తితో వ్యవహరించే దాని స్వభావం వలన అధికారం యొక్క మూలాలు తల్లకిందులౌతాయి. మామూలుగా ప్రజాస్వామ్యంలో అధికార మూలాలు ప్రజల దగ్గర మొదలౌతాయి. నాయకులంటే ఆ ప్రజలకు ప్రతినిధులుగా వ్యవహరించేవారుగా ఉంటారు. కాని ఫాసిస్టు పాలన ఉన్న చోట నాయకుడు తానే యావన్మంది ప్రజలకీ ప్రతినిధిని అని ప్రకటించుకుంటాడు. ఇక్కడ ప్రజలు అంటే వాస్తవ ప్రజానీకం కాదు. ఒక ఊహాజనితమైన ఉనికి (అది కూడా మొత్తం ప్రజలలో ఒక భాగం మాత్రమే) కలిగి వుంటారు. అంటే ఇక్కడ హిందువులు లేదా ఇంకొక దేశంలో మెజారిటీ జాతిగా ఉండేవారు ఎవరైనప్పటికీ, ప్రజల్లో కొంతమందిని 'పరాయివారు'గా చిత్రించి వారిని మినహాయించి తక్కిన వారందరికీ ఏకైక ప్రతినిధి నాయకుడే ఔతాడు. ఆ నాయకుడే అధికారానికి మూలమూ, కేంద్రమూ కూడా ఔతాడు. ఈ విధంగా నిజమైన అధికారం ఎక్కడి నుంచి పుట్టుకొస్తుందో, ఆ వాస్తవాన్ని తల్లకిందులు చేసేసినప్పుడు అనివార్యంగా అది కేంద్రీకరణ రూపంలో వ్యక్తం ఔతుంది. అందుచేత ఎన్డీయే ప్రభుత్వం ముందెన్నడూ లేని విధంగా చాలా ఎక్కువగా వనరులను, అధికారాన్ని కేంద్రీకరించడం ఆశ్చర్యాన్ని కలిగించదు.

నయా ఉదారవాదంతోబాటే కేంద్రీకరణ కూడా సాగుతుంది. స్వల్ప సంఖ్యలో ఉండే కార్పొరేట్-ఫైనాన్స్ గుత్తాధిపతులు నయా ఉదారవాద వ్యవస్థలో పెత్తనాన్ని చెలాయిస్తారు. తమకు అన్ని విధాలా లొంగివుండే ప్రభుత్వం చేతుల్లో అధికారాలు, వనరులు అన్నీ కేంద్రీకరించబడి వుండాలని వారు కోరుకుంటారు. ఐతే కార్పొరేట్-నయా ఫాసిస్టు కూటమి ఏర్పడడంతో, నయా ఉదారవాదం సంక్షోభంలో పడినప్పుడు, ఈ కేంద్రీకరణ క్రమం మరింత ఎక్కుగా బలపడుతుంది.

ఇక్కడ ఎక్కువ వివరాల్లోకి పోనవసరం లేదు. పాత అమ్మకపు పన్ను స్థానంలో ప్రవేశపెట్టిన జిఎస్‌టి వనరుల కేంద్రీకరణకు స్పష్టమైన ఉదాహరణ. రాజ్యాంగంలో ఈ అమ్మకపు పన్ను అనేది రాష్ట్రాలకు ప్రధాన ఆదాయ వనరుగా పరిగణించబడింది. రాష్ట్రాలకు వచ్చే ఆదాయంలో దాదాపు 80 శాతం అమ్మకపు పన్ను ద్వారానే సమకూరేది. దాని స్థానంలో జిఎస్‌టి విధించినప్పుడు ముందుకు తెచ్చిన వాదనలు బూటకమైనవే అయినా, వాటికి నయా ఉదారవాదం అండ ఉంది. విలువ ఆధారిత పన్ను (వ్యాట్)-ఇదే తర్వాత జిఎస్‌టి అయింది-విధిస్తే అప్పుడు పన్ను మీద పన్ను విధించే పరిస్థితి ఉండదని, అంతేగాక, ప్రతీ వస్తువు మీదా దేశమంతటా ఒకే రేటులో పన్ను విధిస్తే దాని వలన జాతీయ మార్కెట్ అంతా ఐక్యంగా రూపొందుతుందని దీనిని సమర్థించినవారు వాదించారు. ఇలా దేశమంతటా ఒకే రేటు పన్ను విధించడానికి వేరు వేరు రాష్ట్ర ప్రభుత్వాల నుండి పన్ను విధించే అధికారాన్ని వేరే ఒక సంస్థకు అప్పగించాలని, రాష్ట్ర ప్రభుత్వాలు పన్ను విధించే తమ అధికారాలను ఆ సంస్థకు కట్టబెట్టాలని వారు చెప్పారు. ఆ సంస్థే జిఎస్‌టి కౌన్సిల్. ఇందులో రాష్ట్ర ప్రభుత్వాలతోబాటు కేంద్ర ప్రభుత్వం కూడా ప్రాతినిధ్యం కలిగివుంటుంది.

జిఎస్‌టి ని సమర్థిస్తూ చేసిన వాదనలు బూటకం అని చెప్పడానికి అమెరికా ఉదాహరణ చాలు. ప్రపంచంలోని అతి పెద్ద పెట్టుబడిదారీ దేశం అమెరికా. అక్కడ పన్ను రేట్లు రాష్ట్రాలను బట్టి మారుతూ వుంటాయి. అంటే అక్కడ సమాఖ్యతత్వం అమలు అవుతోందన్నమాట. అంతమాత్రాన అమెరికాలో ఏకీకృతమైన మార్కెట్ లేదని ఎవరూ అనలేరు. అలాగే వేర్వేరు రాష్ట్రాలలో వేర్వేరు పన్ను రేట్లు ఉండడం అమెరికా బలమైన ఆర్థిక శక్తిగా ఎదగడానికి ఆటంకం కాలేదు.

జిఎస్‌టి అంటే రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగబద్ధంగా సంక్రమించిన అధికారాన్ని అవి ఒదులుకోవడమే. ఐతే అలా ఒదులుకోడానికి ఒక హామీ ఇచ్చి రాష్ట్రాలను ఒప్పించారు. జిఎస్‌టి అమలు మొదలైన సంవత్సరం నుండి పన్ను ఆదాయంలో ఆ యా రాష్ట్రాలకు కలిగే వృద్ధి గనుక 14 శాతం కన్నా తక్కువ ఉంటే ఆ కొరవను ఐదేళ్ళపాటు కేంద్రం భర్తీ చేస్తుందన్నదే ఆ హామీ. నిజానికి జిఎస్‌టి అమలులోకి వచ్చిన తర్వాత కాలాన్ని ఆ ముందు కాలంతో పోల్చుకుంటే రాష్ట్ర జిఎస్‌టి (ఎస్‌జిఎస్‌టి) నుండి వచ్చే ఆదాయం, కేంద్రం నుండి వచ్చే నష్ట పరిహారం కలిపి పెరిగిన రేటు కన్నా జిఎస్‌టి ద్వారా వచ్చిన ఆదాయం పెరిగిన రేటు ఎక్కువగా ఉంది. అంటే జిఎస్‌టి వర్తించే సరుకుల మీద పాత విధానం ప్రకారమే రాష్ట్రాలు పన్నులు విధించివుంటే వాటికి ఎక్కువ ఆదాయం లభించి వుండేదన్నమాట. కేంద్రం ఇచ్చే నష్టపరిహారాన్ని కలుపుకున్నా, ఇంకా రాష్ట్రాలు నష్టపోతున్నాయి. అంతకన్నా ముఖ్యంగా రాష్ట్రాలు తమకు రాజ్యాంగబద్ధంగా లభించిన హక్కును కోల్పోయాయి. ఇప్పుడు కేంద్రం ముందు అడుక్కు తినేవాళ్ళుగా మిగిలిపోయాయి. ఫెడరల్ స్వభావానికి ఇది తీవ్ర విఘాతం.

వనరుల కేంద్రీకరణతోబాటు అధికారాల కేంద్రీకరణ కూడా సాగుతోంది. ఇందుకు కేంద్రం నియమించే గవర్నర్లు ఒక సాధనంగా ఉపయోగపడుతున్నారు. నమ్మకమైన హిందూత్వవాదులో, లేకపోతే కేంద్రం చెప్పు చేతల్లో మెలిగే అధికారులో మాత్రమే ఈ మధ్య గవర్నర్లుగా నియమించబడుతున్నారు. దీనిని మొదట్లో ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. గవర్నరు పదవి అనేది గౌరవ సూచకమైనదని, నామక: అధికారాలు మాత్రమే ఉంటాయని, ఆ పదవిలో రిటైరైన రాజకీయ నాయకులనో, అధికారులనో నియమించడం వలన పెద్ద ప్రమాదం ఏమీ లేదని అనుకున్నారు. కాని ఈ మధ్య కాలంలో గవర్నర్లు అన్ని వ్యవహారాల్లో వేలు పెడుతూ ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వపు కార్యకలాపాలకు ఆటంకంగా తయారౌతున్నారు.

గవర్నర్లు ఈ విధంగా వ్యవహరిస్తున్న ఒక కీలకమైన రంగం విశ్వవిద్యాలయాలు. ఇక్కడ గవర్నర్లు చాన్సలర్లుగా వ్యవహరిస్తారు. అదొక గౌరవపూర్వకమైన హోదాయే. ఆ హోదాలో గవర్నరు వైస్ చాన్సలర్లను నియమిస్తూ ఆదేశాలు జారీ చేస్తారు. కాని ఇప్పుడు వైస్ చాన్సలర్ల నియామకం విషయంలో రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలకు విలువ ఇవ్వకుండా గవర్నర్లే తమకు నచ్చినవారిని నియమిస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వం నియమించే యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌లో అందరూ కేంద్రానికి విశ్వాసంగా మెలిగేవారే ఉంటారు. ఆ సంస్థ ఇటీవల కొన్ని మార్గదర్శక సూత్రాలను ప్రతిపాదించింది. అవి అమలైతే దేశంలో ఉన్నత విద్య చాలా తీవ్రంగా దెబ్బ తింటుంది. ఐతే ఇక్కడ ఒక్క విషయాన్ని మాత్రమే తీసుకుందాం. ఆ మార్గదర్శకాలలో రాష్ట్రాల యూనివర్సిటీలకు వైస్ చాన్సలర్లను నియమించడంలో రాష్ట్రాలకు ఏ పాత్రా లేకుండా పోయింది.

ఇంతవరకూ అమలులో ఉన్న పద్ధతి ప్రకారం వైస్ చాన్సలర్‌ను నియమించడానికి ముగ్గురు సభ్యులతో కూడిన ఒక సెర్చ్ కమిటీని ఏర్పాటు అవుతుంది. ఆ కమిటీలో యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు ఇద్దరు ఉంటారు. ఒకర్ని చాన్సలర్, అంటే గవర్నర్ నియమిస్తారు. మామూలుగా అయితే ఈ విషయంలో గవర్నర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదిస్తారు. కాని ఇప్పుడు యుజిసి మార్గదర్శకాల ముసాయిదా ప్రకారం ముగ్గురు సెర్చ్ కమిటీ సభ్యులలో ఒకర్ని యుజిసి, ఒకర్ని గవర్నర్, ఒకర్ని యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నియమిస్తారు. గవర్నర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించాల్సిన పనే లేదు. అంటే వైస్ చాన్సలర్ నియామకంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి పాత్రా లేదు. ఆ యూనివర్సిటీలకు నిధులు మాత్రం రాష్ట్రమే సమకూర్చాలి. వైస్ చాన్సలర్‌ను మాత్రం యుజిసి రూపంలోను, గవర్నర్ రూపంలోను కేంద్రమే నిర్ణయిస్తుంది.

ఉన్నత విద్యా రంగంలో కేంద్రం రాష్ట్రాలమీద పగ సాధిస్తున్న రీతిలో కేంద్రీకరణకు పాల్పడుతోంది.

రాష్ట్ర ప్రభుత్వాలతో సంబంధం లేకుండా గవర్నర్లు స్వతంత్రంగా వ్యవహరించడం అనేది రాజ్యాంగంలో పేర్కొన్నదానికి, రాజ్యాంగ స్ఫూర్తికి కూడా పూర్తి విరుద్ధం. కేంద్ర ప్రభుత్వం చెప్పినట్టల్లా వ్యవహరిస్తూ గవర్నర్లు రాజకీయ వ్యవస్థను కేంద్రీకరణ వైపు వేగంగా నెడుతున్నారు. ప్రజలెన్నుకున్న ప్రభుత్వం మీద పెత్తనం చెలాయించడం ద్వారా గవర్నర్లు ప్రజల ఆదేశాన్ని తృణీకరిస్తున్నారు. ఎన్నికల ద్వారా నియామకం కాని గవర్నర్ ఎన్నికైన ప్రభుత్వాన్ని, దాని నిర్ణయాలను కాదని స్వతంత్రంగా వ్యవహరించడం అంటే అది ప్రజాస్వామ్యం మీద దాడి అవుతుంది. ఈ విధమైన దాడి కొనసాగితే దానికి ప్రతిచర్యగా వచ్చే పరిణామాలు దేశ స్థిరత్వాన్నే ప్రమాదంలో పడవేస్తాయి.

కేంద్రం, రాష్ట్రాల నడుమ వనరులను, అధికారాలను వేరు చేసి వుంచడంలో రాజ్యాంగం చాలా శ్రద్ధ చూపింది. ఒక స్వతంత్రమైన ప్రతిపత్తి ఉన్న ఫైనాన్స్ కమిషన్‌ను ఏర్పరచడం ఈ సమ తూకాన్ని పాటించడం కోసమే. ఆధునిక భారతదేశ ప్రజల ద్వంద్వ జాతీయ చైతన్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ఏర్పాటు చేశారు. కేంద్రీకరణ అంటే రాష్ట్ర ప్రభుత్వాలను అణచివేయడం. అంటే భాషా-ప్రాంతీయ చైతన్యానికి విలువనివ్వకుండా నిరాకరించడమే. రాజ్యాంగపు ఈ స్ఫూర్తిని ఉల్లంఘించడం వలన చాలా తీవ్ర పరిణామాలు జరుగుతాయి. కాని ముందుచూపు లోపించిన ఈ కేంద్ర ప్రభుత్వానికి ఆ ప్రమాదాలేవీ కనిపించడం లేదు.

(స్వేచ్ఛానుసరణ)

కేంద్రం, రాష్ట్రాల నడుమ వనరులను, అధికారాలను వేరు చేసి వుంచడంలో రాజ్యాంగం చాలా శ్రద్ధ చూపింది. ఒక స్వతంత్రమైన ప్రతిపత్తి ఉన్న ఫైనాన్స్ కమిషన్‌ను ఏర్పరచడం ఈ సమ తూకాన్ని పాటించడం కోసమే. ఆధునిక భారతదేశ ప్రజల ద్వంద్వ జాతీయ చైతన్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ఏర్పాటు చేశారు. కేంద్రీకరణ అంటే రాష్ట్ర ప్రభుత్వాలను అణచివేయడం. అంటే భాషా-ప్రాంతీయ చైతన్యానికి విలువనివ్వకుండా నిరాకరించడమే. రాజ్యాంగపు ఈ స్ఫూర్తిని ఉల్లంఘించడం వలన చాలా తీవ్ర పరిణామాలు జరుగుతాయి. కాని ముందుచూపు లోపించిన ఈ కేంద్ర ప్రభుత్వానికి ఆ ప్రమాదాలేవీ కనిపించడం లేదు.

విమర్శ

సి.సాంబిరెడ్డి

కార్పొరేట్ల దురాశ

మన దేశంలో తాండవిస్తున్న దరిద్రానికి ఈ బడా కార్పొరేట్లే కారణం. కార్పొరేట్లు మరింతగా తమ ఆస్తులను పోగేసుకోటానికి పని గంటలు పెంచమని నిర్లజ్జగా డిమాండు చేస్తున్నారు. ఎంత దురాశ? ఎంత అమానుషం? అయినా కోట్లాది మంది కష్టజీవుల బలిదానంతో సిద్ధించిన ఈ 8 గంటల పని దినాన్ని నేటి కష్టజీవులు అంత తేలికగా వదులుకుంటారా? కనీస మద్దతు ధర కోసం లక్షలాది రైతాంగం సంవత్సరాల తరబడి ఎండనక వాననక చలనక సాగిస్తున్న సమరశీల పోరాటాన్ని మనం చూస్తూనే వున్నాం. 8 గంటల పని దినాన్ని కాపాడుకోటానికి ఇంతకుమించిన పట్టుదలతో ప్రతిఘటనను కష్టజీవులు చేపట్టాలని, చేపడతారని ఆశిద్దాం.

ఈ మధ్య కార్పొరేట్ దిగ్గజాలు కొందరు పని గంటలు పెంచాలనే డిమాండును బలంగా ముందుకు తెస్తున్నారు. ఈ డిమాండు ఈనాటిది కాదు. పెట్టుబడిదారీ విధానం ప్రాణం పోసుకున్న దగ్గర నుండి పెట్టుబడిదారీ వర్గం నిరంతరం ఈ పని గంటలు పెంచే ప్రయత్నం చేస్తూనే వుంది. కార్మిక వర్గం దానిని అంతే బలంగా తిప్పికొట్టి వుండకపోతే, ఈపాటికి వాళ్ళ పని దినాలను పూర్తిగా 24 గంటలకు పెంచి వుండేవాళ్ళేమో! 24 గంటలా, అని ఆశ్చర్యపోనవసరం లేదు. ఎందుకంటే, చరిత్రలో వాళ్ళ పని గంటలను పెంచుకున్న తీరును చూస్తే, వాళ్ళ దురాశకు హద్దులుండవని మనకు అర్థమౌతుంది.

ఇంగ్లండులో ఫాక్టరీ ఇన్‌స్పెక్టర్ల నివేదికలు చూస్తే, మార్క్స్‌కే ఆశ్చర్యం కలిగింది. అక్కడ పని గంటలు 13, 14, 15, అట్లా హనుమంతుని తోకలా 16, 17, 18 గంటల వరకు పెరుగుతూ పోయాయి. ఇంకా ముందుకు పోవాలనే వాళ్ళ కోరిక. కాని పోలేకపోయారు. కారణం, వున్నది రోజుకు 24 గంటలే. వాటిలో 18 పోతే, ఇక మిగిలేది 6 గంటలు మాత్రమే. ఆ 6 గంటల్లో ఉదయాన్నే నెరవేర్చాల్సిన కాలకృత్యాలు, వంట, రెండు సార్లు తిండి, పిల్లలను సముదాయించటం, నిద్రపోవటం-ఇవన్నీ సాధ్యమా? అసాధ్యమనే, మనం అనుకుంటాం. అయినా, రాజు తల్చుకుంటే, దెబ్బలకు కొదవా, అన్నట్లు పెట్టుబడిదార్లు తలచుకుంటే జరగనిది ఏముంటుంది? వాళ్ళ అనుకున్నారు. కార్మికులు అన్నిటినీ ఆ 6 గంటల్లోనే ముగించారు.

కార్మికులను ఫ్యాక్టరీలోనే వుండమన్నారు. అక్కడే తిండి, అక్కడే పడక, అక్కడే సంసారం. అక్కడే అన్నీ ఎట్లా? ఫ్యాక్టరీ ఆవరణలోనే గూళ్ళ లాంటి చిన్న చిన్న గదులు కట్టారు. ఒక్కొక్క దాంట్లో, నలుగురైదుగురిని కుక్కారు. అక్కడే ఆడవాళ్ళు, అక్కడే మగవాళ్ళు, అక్కడే బాల కార్మికులలోని మగ పిల్లలు, ఆడ పిల్లలు. అందరూ కలిసే వుంటారు. కలిసే తింటారు. కలిసే నిద్రపోతారు. ఈ క్రమంలో ఎన్ని ఘోరాలు జరుగుతాయో మనం వూహించగలమా? (ఇదంతా పూర్తిగా అర్థం కావాలంటే మార్క్స్ కాపిటల్ గ్రంథం చదవాల్సిందే.). ఆ పుట్టే బిడ్డల బాధ్యత ఎవరిది? ఇంత అమానుషత్వానికి, ఇంత దుర్మార్గానికి పాల్పడగలిగింది, ఒక్క పెట్టుబడిదారీ వర్గమే. వీళ్ళ వారసులే ఇప్పటి మన కార్పొరేట్ దిగ్గజాలు. ఆనాడు వాళ్ళు ఎందుకు చేశారు ఈ దుర్మార్గమంతా? ఆ 18 గంటలు పని చేయించుకొని గరిష్ట లాభాలను గుంజటానికే. వారి సంపదలు పెంచుకోటానికే, కదా!

ఈ పరిస్థితిని ఇట్లాగే ఎల్లకాలం కొనసాగించాలని వారు కలలు కన్నారు. కాని, అది వారి పేరాశే అని తరువాత రుజువైంది. పని గంటల తగ్గింపు కోసం జరిగిన పోరాటం మొదట 1866లో చికాగో నగరంలో జరిగింది. దానిమీద ప్రభుత్వం కాల్పులు జరిపింది. ఆరుగురు కార్మికులు ఆ పోరాటంలో నేలకొరిగారు. వారి రక్తంతో తడిచిన బట్టే ఈనాటి మన ఎర్రజెండా. కార్మికవర్గ పోరాటాలకు అది శాశ్వత చిహ్నంగా నిలిచి పోయింది.

ఐరోపాలో జరిగిన పునరుజ్జీవనోద్యమం తరువాత పెట్టుబడిదారీ విధానం బాగా బలపడింది. ఇటు కార్మికవర్గం, అటు బూర్జువావర్గం రెండూ కూడా బలపడ్డాయి. కార్మికవర్గం ఆ రోజుల్లో వేతనాల పెంపు, పని గంటల తగ్గింపు కొరకు రాజీ లేని పోరాటాలు నిర్వహించింది. దానికి మార్క్సిస్టు సిద్ధాంతం తోడవడంతో అది మరింత బలపడింది. అనేక ఐరోపా దేశాల్లో జరిగిన కార్మికవర్గ పోరాటాలు తిరుగుబాటు రూపం కూడా తీసుకున్నాయి. సామ్రాజ్యవాదుల మధ్య జరిగిన మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో కార్మిక వర్గ నాయకత్వాన రష్యాలో సోషలిస్టు రాజ్యం యేర్పడింది. రెండవ ప్రపంచ యుద్ధంలో అదే కార్మికవర్గాల నాయకత్వాన అనేక ఐరోపా దేశాల్లో సోషలిస్టు రాజ్యాలు యేర్పడ్డాయి. మరికొన్ని ఐరోపా దేశాల్లో సోషల్ డెమొక్రాట్ల నాయకత్వాన పురోగామి ప్రభుత్వాలు యేర్పడ్డాయి. ఈ కాలంలో పెట్టుబడిదారీ శక్తులు బలహీన పడటం, సోషలిస్టు శక్తులు బలపడటం మనం చూస్తాము. యీ పోరాటాల్లో, అంటే పని గంటలు, వేతనాల కోసం జరిగిన పోరాటాలతో పాటు జరిగిన తిరుగుబాట్లు, యుద్ధాలు, విప్లవాలలో కష్టజీవుల నెత్తురు ఏరులై పారింది. రష్యాలో సోషలిస్టు వ్యవస్థను కాపాడుకోటానికి ఫాసిస్టు జర్మనీ (హిట్లర్)కి వ్యతిరేకంగా జరిగిన రెండవ ప్రపంచ యుద్ధంలో ఒక్క రష్యాలోనే నాలుగు కోట్ల మంది కష్ట జీవులు ప్రాణ త్యాగం చేశారు. ఇట్లా అనేక పోరాటాల్లో కోట్లాది మంది చిందించిన రక్తం ఫలితంగానే 18 గంటల పనిదినం క్రమ క్రమంగా తగ్గి, అది 8 గంటలకు చేరింది. ఈ పోరాటాల ఫలితంగానే బూర్జువా ప్రభుత్వాలు కూడ సంక్షేమ పథకాలను అమలు జరపక తప్పని పరిస్థితి ఏర్పడింది. అలాంటి రాజ్యాల్నే సంక్షేమ రాజ్యాలంటున్నాము.

ఇన్ని త్యాగాలతో సాధించిన 8 గంటల పని దినాన్ని మన కష్టజీవులు అంత తేలిగ్గా వదులుకుంటారా?

ఈ సందర్భంగా మరొక విషయం కూడా ప్రస్తావించాలి. మన కార్పొరేటు దిగ్గజాలు పని గంటలు పెంచమని ఎందుకు డిమాండు చేస్తున్నాయి? తమ సంపదలు పెంచుకోటానికే, కదా! దానధర్మాలు చేయటానికి కాదు, కదా! మన ప్రధాని నరేంద్ర మోడీ...అంబానీ, అదానీల లాంటి కార్పొరేట్ దిగ్గజాల బ్యాంకు అప్పులు 16 లక్షల కోట్ల రూపాయలు రద్దు చేశాడు. ఇది అప్పనంగా ప్రజాధనాన్ని వాళ్లకు దోచి పెట్టటమే కదా!

వారి ఆస్తులను ఒకసారి పరిశీలిద్దాం. అంబాని ఆస్తి క్ష్మ రూ.8,37,810 కోట్లు. ఆదాని ఆస్తి క్ష్మ రూ.7,02,960 కోట్లు. సాధారణ వ్యవసాయ కార్మికుని సగటు ఆస్తి క్ష్మ రూ.2 లక్షలు. వాళ్లేమో లక్షల కోట్లలో వుంటారు. వీళ్లేమో వట్టి లక్షల్లో మాత్రమే వుంటారు. ఈ దిగ్గజాల ఆస్తి వ్యవసాయ కార్మికుల ఆస్తుల కంటే 4 కోట్ల రెట్లు ఎక్కువ. ఆకాశానికి భూమికి వున్నంత తేడా. వీళ్ల వ్యవహారం ఇంకా బాగా అర్థం కావాలంటే, వాళ్ల దినసరి ఆదాయాలు కూడా పరిశీలించాలి.

అదానీ ఆదాయం రోజుకు 1600 కోట్ల రూపాయలు. వ్యవసాయ కార్మికుని దినసరి సగటు ఆదాయం కేవలం 33 రూపాయలు. దేశంలో ఇంత దరిద్రం వుంది కాబట్టే ఆకలి సూచీలో మన దేశం 107వ స్థానంలో వుంది (లెక్కలు తీసిన మొత్తం దేశాలు 121). మన చుట్టూ వున్న దేశాలు-చైనా, బంగ్లాదేశ్, నేపాల్, భూటాన్ మన కంటే బాగా మెరుగైన స్థానాల్లోనే వున్నాయి. మనతోపాటు, మన స్థాయిలో వున్నది ఒక్క పాకిస్తాన్ మాత్రమే. ఆకలి సూచీ మాత్రమే కాదు. మన దేశంలో అవసరమైన పోషకాలందక పిల్లలు గిడసబారిపోతున్నారు. దేశంలో ఇంత దరిద్రం ఎందుకున్నట్లు? కారణం, సంపన్నుల దగ్గర మేరు పర్వతాల్లా సంపదలు పోగు పడడమే. వాళ్ల దగ్గర వున్న సంపదలను కొంతవరకు తగ్గిస్తే దానితో పేదలు కొంత వరకు తేరుకోగలుగుతారు.

సంపదలు పోగుపడటానికి కారణం దోపిడీ అని అందరికీ తెలిసిందే. బ్రిటీష్‌వాళ్లు మన దేశాన్ని పాలిస్తున్న కాలంలో అనేక కరువులు సంభవించాయి. కోట్లాది మంది కరువు వాత పడ్డారు. ఒక్క బెంగాల్ కరువులోనే 44 లక్షల మంది చనిపోయారు. బ్రిటీష్‌వాళ్ల దోపిడియే మన కరువులకు కారణమని ఆనాటి మన మేధావులు కరెక్టుగానే చెప్పారు. బ్రిటీష్‌వాళ్లు పరోక్షంగానైనా దానిని అంగీకరించారు. కాబట్టే వాళ్లు మన నదులకు ఆనకట్టలు కట్టి రైతులకు సాగునీరు అందించారు. ఆ విధంగా ధాన్యం ఉత్పత్తిని పెంచి కరువుల తీవ్రతను తగ్గించారు.

మన దేశంలో తాండవిస్తున్న దరిద్రానికి ఈ బడా కార్పొరేట్లే కారణం. కార్పొరేట్లు మరింతగా తమ ఆస్తులను పోగేసుకోటానికి పని గంటలు పెంచమని నిర్లజ్జగా డిమాండు చేస్తున్నారు. ఎంత దురాశ? ఎంత అమానుషం? అయినా కోట్లాది మంది కష్టజీవుల బలిదానంతో సిద్ధించిన ఈ 8 గంటల పని దినాన్ని నేటి కష్టజీవులు అంత తేలికగా వదులుకుంటారా? కనీస మద్దతు ధర కోసం లక్షలాది రైతాంగం సంవత్సరాల తరబడి ఎండనక వాననక చలనక సాగిస్తున్న సమరశీల పోరాటాన్ని మనం చూస్తూనే వున్నాం. 8 గంటల పని దినాన్ని కాపాడుకోటానికి ఇంతకుమించిన పట్టుదలతో ప్రతిఘటనను కష్టజీవులు చేపట్టాలని, చేపడతారని ఆశిద్దాం.



కవిత్వం

కర్మభూమిలో జన్మించిన కర్షకుడు..!!

పుడమికి పచ్చని రంగేస్తున్నాడు
పుట్టెడు ధాన్యం పండిస్తూ
ధాన్యలక్ష్మిని దర్జాగా బండిలో తిప్పుతూ
కాళ్లకు బురదను పారాణిలా సింగారించుకొని...

ధాన్యపు గింజలు ముత్యాల్లా పోసుకుంటూ
గృహలక్ష్మిని బంగారంతో సింగారిస్తూ
చెమట బిందువుల వర్షం పొలములో కురిపిస్తూ
నేల తల్లికి రుణపడి జీవనం సాగిస్తున్నాడు.

రైతు అడుగు పెట్టిన చోటు సస్యశ్యామలం
కూడుకి లోటు లేని అక్షయపాత్ర అతను
విశ్వ జనావళికి మూలపు కలిమి
పిడికెడు మెతుకులతో తృప్తి చెందెను..

కర్మభూమిలో జన్మించిన కర్షకుడు
సమస్త ప్రజలకు అన్నం పెట్టే అన్నదాత
పక్క వాడిని పీక్కు తినే గుణం లేనివాడు
ఈర్ష్యా ద్వేషం తెలియని అమాయకుడతడు..

పొలం చుట్టూ కంచె వేసిన అతను
మనసులో కంచెలు దాటి జీవిస్తున్నాడు
కులమతాలు ఎరుగని సేద్యం
సాయం చేయడం లోనే నిమగ్నమైన జీవితం..

అతని జీవితమంతా సర్కార్ ముళ్ల కంచెలు
ఎదగనీయకుండా ఎండగడుతున్నాయి
అన్నపూర్ణ పుత్రుడైనా అవిటివాడుగా తిరిగే
అతనొక వికలుడై బ్రతుకుతున్నాడు నేడు..

అతనికొచ్చే స్వప్నములో పశువుల ఏడుపు
పెద్ద కొడుకు లాంటి ఎద్దుల రోదనలు
ఇంటి ఆవరణములో రాబందుల అరుపులు
తియ్యటి కలలు ఏనాడు పలకరించలేదు..

మట్టి మనిషికి త్రిశంకుని స్వర్గమే
ప్రకృతిలో అతివృష్టి అనావృష్టి పలకరింపులే
కరువు కాటకాలు జోడు గుర్రాల్లా వెంబడిస్తుంటే
అదే మట్టిని అమ్మి తనువుపై చల్లుకుంటున్నాడు..

- కొప్పుల ప్రసాద్, నంద్యాల, 9885066235.

అమరావతి నుంచి విశాఖ, చెన్నయ్, బెంగళూరు, కోల్‌కతాకు రైల్వే కనెక్టివిటీ

- విజయవాడ డిఆర్ఎం నరేంద్ర ఎ పాటిల్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజధాని అమరావతి కేంద్రంగా ఎర్రుపాలెం నుంచి నంబూరు వరకు 57 కిలోమీటర్లు కొత్త రైల్వేలైన్ వేయనున్నట్లు విజయవాడ రైల్వే డిఆర్ఎం నరేంద్ర ఎ పాటిల్ తెలిపారు. రాజధానితో విశాఖ, చెన్నయ్, బెంగళూరు, కోల్‌కతాకు రైల్వే కనెక్టివిటీ ఉంటుందన్నారు. విజయవాడ రైల్వే డిఆర్ఎం కార్యాలయంలో సోమవారం కేంద్ర రైల్వే బడ్జెట్ కేటాయింపులపై ఆయన మీడియాతో మాట్లాడారు. విజయవాడ డివిజన్ 2024లో అత్యున్నత పనితీరు కనబరచడంతో అత్యంత ప్రతిష్టాత్మకమైన 'ఓవరాల్ జనరల్ మేనేజర్స్ ఎఫిషియెన్సీ షీల్డ్' పొందారన్నారు. 2025–26 కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి రూ.9,417 కోట్లు కేటాయించారన్నారు. రైల్వే బోర్డు తాజాగా నిర్వహించిన సమీక్షలో విజయవాడ రైల్వే స్టేషన్ వార్షిక ఆదాయం రూ.500 కోట్లను అధిగమించి నాన్ సబర్బన్ గ్రూప్ (ఎన్ఎస్‌జి–1) కేటగిరి హోదాను పొందడం ద్వారా చరిత్ర సృష్టించిందన్నారు. రాష్ట్రంలో రైల్వే నెట్‌వర్క్ నూరు శాతం విద్యుదీకరించడం పూర్తయ్యిందన్నారు. గత పదేళ్లలో రాష్ట్రంలో 1,560 కిలోమీటర్లు కొత్త రైల్వే ట్రాక్‌లను నిర్మించామన్నారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద రాష్ట్రంలోని 73 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేసినట్లు డిఆర్ఎం వెల్లడించారు. ప్రస్తుతం రూ.518.23 కోట్లతో అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద డివిజన్‌లోని 20 స్టేషన్లను అభివృద్ధి చేస్తామన్నారు. విజయవాడ నుంచి గూడూరు వరకు వందేభారత్ రైలు 130 కిలోమీటర్ల వేగంతో నడుస్తుందన్నారు. 8 వందే భారత్ రైళ్లు 100 ఆక్యుపెన్సీతో నడుస్తున్నాయని, రాష్ట్రంలో 43 ప్రాజెక్టులు 5,560 కిలోమీటర్లు దూరం రూ.80,097 కోట్లతో రైల్వే ట్రాక్ పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. 2014 నుంచి ఇప్పటి వరకు 770 ఫ్లైఓవర్స్ అండర్ బ్రిడ్జిల నిర్మాణాలు చేపట్టామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రీ డెవలప్‌మెంట్ కింద రూ.446 కోట్లతో విశాఖ, రూ.103 కోట్లతో నెల్లూరు, రూ.312 కోట్లతో తిరుపతి, రూ.271.43 కోట్లతో రాజమండ్రి, మొత్తమ్మీద రూ.1,132.43 కోట్లతో పనులు జరుగుతున్నాయని, ఒకట్రెండు పనులు టెండర్ దశలో ఉన్నాయన్నారు. విజయవాడ డివిజన్ స్థూల ఆదాయం 2025 జనవరి వరకు రూ.4,864.57 కోట్లు కాగా, గతేడాది ఇదే కాలంతో పోలిస్తే 3.62 శాతం పెరుగుదల నమోదైందన్నారు. 2025 జనవరి వరకు సరుకు రవాణా ఆదాయం రూ.3,544.48 కోట్లు రాగా, గతేడాదితో పోల్చితే 4.18 శాతంగా పెరిగిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి విజయవాడ డివిజన్ రూ.5 వేలకోట్ల రాబడిని అధిగమిస్తుందని డిఆర్ఎం వెల్లడించారు. డివిజన్‌లో ఇప్పటి వరకు 55.35 మిలియన్ల మంది ప్రయాణికులు రైళ్ల ద్వారా ప్రయాణించడంతో ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.1,149.12 కోట్లు రాబడి వచ్చిందన్నారు.

గిట్టుబాటు ధరకు ధాన్యం కొనుగోలు

- విప్ కాలవ శ్రీనివాసులు

ప్రజాశక్తి–బొమ్మనహాల్ (అనంతపురం)

మండలంలోని తుంగభద్ర ఆయకట్టు కింద వరి పంట పండించిన రైతుల నుంచి సొసైటీ సహకారంతో గిట్టుబాటు ధరతో వరి ధాన్యం కొనుగోలు చేశామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. బొమ్మనహాల్ మండలంలోని శ్రీధరఘట్ట గ్రామంలో సోమవారం రైతులు ఏర్పాటుచేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. శ్రీధరఘట్ట చెరువుకు ప్రత్యేక డిస్ట్రిబ్యూటర్ ఏర్పాటు చేస్తామన్నారు. నేమకల్లు గ్రామం వద్ద రిజర్వాయర్ ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం చంద్రబాబు ప్రకటించారని, అది త్వరలోనే కార్యరూపం దాస్తుందని తెలిపారు.

అడవికి నిప్పు

ప్రజాశక్తి–రొద్దం

ఆకతాయిలు నిప్పు పెట్టడంతో సత్యసాయి జిల్లా రొద్దం మండలంలోని పెనుకొండ–పావగడ ప్రధాన రహదారి పక్కన అటవీ ప్రాంతంలో పెద్దఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. పెనుకొండ ప్లేట్ల వద్ద గుర్తు తెలియని వ్యక్తులు అడవికి నిప్పు పెట్టడంతో సోమవారం పెద్ద పెద్ద చెట్లు కాలి బూడిదైపోయాయి. ఏటా ఎండాకాలంలో నిప్పు పెడుతున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నా అధికారుల్లో ఎలాంటి చలనం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఇకనైనా అటవీ శాఖ అధికారులు రోడ్డు పక్కన కంచె ఏర్పాటు చేసి చెట్లను కాపాడాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. అడవిలో నిప్పు పెట్టిన వారిని వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని, ఇలాంట సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)
ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు:

1. మెస్సర్స్ శ్రీ వెంకటరమణ ఫుట్‌వేర్, (ప్రొ. శ్రీ గాలి మురళీ, ఆర్.ఎస్.నెం. 227, బి.ఆర్.టి.ఎస్ రోడ్డు, వడవల్లిపాడు, విజయవాడ–520003. 2. మెస్సర్స్ శ్రీ వెంకటరమణ ఫుట్‌వేర్, (ప్రొ. శ్రీ గాలి మురళీ, ఈశ్వరీయ సూపర్ మార్కెట్ పక్కన, ఏలూరు రోడ్డు, ఎనికేపాడు, విజయవాడ–521104. 3. మెస్సర్స్ శ్రీ వెంకటరమణ ఫుట్‌వేర్, (ప్రొ. శ్రీ గాలి మురళీ, ఈశ్వరీయ సూపర్ మార్కెట్ పక్కన, ఏలూరు రోడ్డు, ఎనికేపాడు, విజయవాడ–521104. 4. శ్రీ గాలి మురళీ, (ప్రొ. మెస్సర్స్ శ్రీ వెంకటరమణ ఫుట్‌వేర్, తండ్రి: జి.వెంకటేశ్వరరావు, ఫ్లాట్ నెం.403, బాలాజీ టవర్స్, బి.ఎం.పి.ఎస్ రోడ్డు, ప్రసాదంపాడు, విజయవాడ రూరల్ మండలం, కృష్ణాజిల్లా–521108. 5. శ్రీమతి గాలి దీప, w/o శ్రీ గాలి మురళీ, తండ్రి: జి.వెంకటేశ్వరరావు, ఫ్లాట్ నెం.403, బాలాజీ టవర్స్, బి.ఎం.పి.ఎస్ రోడ్డు, ప్రసాదంపాడు, విజయవాడ రూరల్ మండలం, కృష్ణాజిల్లా–521108.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి శ్రీమతి గాలి దీప కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.14-08-2023** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.10-11-2023** న అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.14-08-2023** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:

ఆస్తి: కృష్ణాజిల్లా, విజయవాడ రూరల్ మండలం, విజయవాడ తూర్పు రిజిస్ట్రేషన్ జిల్లా, సబ్ రిజిస్ట్రార్ అధికార పరిధి, ప్రసాదంపాడు (గ్రామపంచాయితీ), ప్రసాదంపాడు గ్రామ పరిధిలో ఆర్.ఎస్.నెం.74/6 మరియు 74/7, నవీన డోర్ నెం.6–192లో ఉన్న ఆస్తికి హద్దులు: షెడ్యూల్–ఏ: స్థలం హద్దులు: తూర్పు: [illegible] గారి ఆస్తి, దక్షిణం: వసంత ఈశ్వరమ్మ మరియు ఇతరుల ఆస్తి, 6 అడుగుల వెడల్పు మార్గం, పడమర: [illegible] మొత్తం 748.33 చ.మీ.ల విస్తీర్ణంలో [illegible] షెడ్యూల్–బి: ఫ్లాట్ హద్దులు: [illegible] సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 2623/2014, తేది: 14 వ 2024, వెడ్ డాక్యుమెంట్: 2654/2014, తేది: 15/05/2014, ఎం.ఓ.డి డాక్యుమెంట్: 2672/2014, తేది: 16/05/2014 & ఎం.ఓ.డి డాక్యుమెంట్: 801/2017, తేది: 16.02.2017. కోఆర్డినేట్స్–Flat-16°31'02.0"W, 80°41'26.6"E (16.517264,80.690631).

తేది: 31-01-2025
ప్రదేశము: విజయవాడ

అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

చదివేదెలా..?

- నేటికీ అందని టెన్త్ స్టడీ మెటీరియల్
- సమీపిస్తున్న పరీక్షల గడువు
- విద్యార్థులకు తప్పని ఇబ్బందులు
- పట్టించుకోని కూటమి సర్కార్

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

10వ తరగతి పరీక్షలు విద్యార్థులకు చాలా కీలకం. ఈ పరీక్షలు వారి భవిష్యత్తును ప్రభావితం చేస్తాయి. పరీక్షలను విజయవంతంగా అధిగమించడానికి విద్యార్థులు క్రమబద్ధమైన, సమయపూర్వకమైన ప్రణాళికతో శ్రమిస్తారు. టెన్త్ తర్వాత వారు ఎంచుకునే కోర్సులు, వృత్తి విద్యా కోర్సులు, సర్టిఫికేట్ కోర్సులు, పాలిటెక్నిక్, డిప్లోమా వంటివి వారి వారి భవిష్యత్తుకు కీలకంగా ఉంటాయి. ఈ నేపథ్యంలో మార్చి 17 నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. అయితే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రభుత్వం ప్రతి ఏడాది ప్రత్యేకంగా స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేస్తూ వస్తుంది. పరీక్షలు సమీపిస్తున్న వేళ మెటీరియల్ పంపిణీ విషయంలో ఈ ఏడాది సర్కారు చేతులెత్తేయడంతో చదివేదెలా అంటూ విద్యార్థులు తలలు పట్టుకుంటున్నారు.

కాకినాడ జిల్లాలో 457 పాఠశాలల్లో 27,498 మంది 10వ తరగతి రెగ్యులర్ విద్యార్థులు ఉన్నారు. వీరిలో 13,763 మంది బాలురు, 13,735 మంది బాలికలు ఉన్నారు. మార్చి 17 నుంచి 142 కేంద్రాల్లో పరీక్షలు జరగనున్నాయి. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. పరీక్షల నిర్వహణకు యంత్రాంగం ఏర్పాటు చేస్తుంది. ఇదిలా ఉండగా రాష్ట్ర వ్యాప్తంగా ఒకే ప్రణాళికను విద్యాశాఖ తయారు చేసింది. ఆ ప్రణాళిక ప్రకారం చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేకంగా సబ్జెక్టు నిపుణులతో తయారు చేయించిన స్టడీ మెటీరియల్‌ను అందజేయాల్సి ఉంది. అయితే ఇంతవరకు ఆ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టలేదు. స్టడీ మెటీరియల్ ఇచ్చేందుకు తమ వద్ద నిధులు లేవంటూ విద్యార్థులపైనే భారం వేస్తోంది. ప్రతీ ఏడాది జడ్‌పి నుంచి స్టడీ మెటీరియల్‌ను అందజేసేవారు. ఈ ఏడాది ఇప్పటివరకు ప్రభుత్వం పంపిణీకి సంబంధించి ఎటువంటి ఏర్పాట్లు చేయలేదు. గతంలో పాలన సాగించిన టిడిపి, వైసిపి ప్రభుత్వాలు సకాలంలోనే విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేశాయి. అయితే ఈ సారి ఎందుకో కూటమి ప్రభుత్వం దీనిపై పెద్దగా దృష్టి పెట్టినట్లు కనిపించడం లేదు.

విద్యార్థులపైనే పిడిఎఫ్ ప్రింట్ల భారం

రాష్ట్ర విద్యాశాఖ తయారు చేసిన క్వశ్చన్ బ్యాంక్, మోడల్ ప్రశ్న పత్రాలతో కూడిన బుక్లెట్లను పిడిఎఫ్ ఫైల్ రూపంలో వచ్చిన వాటిని అలాగే స్కూళ్లకు పంపించినట్లు అధికారులు చెబుతున్నారు. వాటిని ప్రింట్ తీసుకుని చదువుకోవాలని సూచిస్తున్నట్లు విద్యార్థులు వాపోతున్నారు. లాంగ్వేజెస్ బుక్ లెట్ 198, నాన్ లాంగ్వేజెస్ 218 పేజీలు ఉండడంతో ప్రింటింగ్ తీయించుకుని చదువు కోవాలంటే విద్యార్థులకు అదనపు భారం తప్పడం లేదు. పేద, మధ్యతరగతి విద్యార్థులు నగదు వెచ్చించి ప్రింట్ తీయించుకోవడానికి అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఒక్కో పేపర్‌కు కనీసం రూ. 2 నుంచి రూ.3 చొప్పున లెక్కించినా రూ. వెయ్యి పైనే ఖర్చు అవుతోంది. ఇలా మొత్తం విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా చూస్తే వారిపై దాదాపు రూ.2.74 కోట్ల భారం పడుతోంది.

40 రోజులే గడువు

వచ్చేనెల 17 నుంచి 31వ తేదీ వరకు 10వ తరగతి పరీక్షలు జరగనున్నాయి. కేవలం 40 రోజులే గడువు ఉంది. ఇప్పటికే విద్యాశాఖ అధికారులు 100 రోజుల ప్రణాళికతో సన్నద్ధం చేస్తున్నారు. అయితే ఏటా ప్రభుత్వం స్టడీ మెటీరియల్ రూపొందించి ఇచ్చేది. అయితే ఈ ఏడాది అటువంటి ప్రయత్నమేమీ చేయకపోవడంతో విద్యార్థులు ప్రభుత్వ తీరుతో మండిపడుతున్నారు.

10 నుంచి టెన్త్ ప్రీఫైనల్ పరీక్షలు

ప్రజాశక్తి–అమరావతి బ్యూరో

పదోతరగతి విద్యార్థులకు ఈ నెల 10వ తేదీ నుంచి ప్రీఫైనల్ పరీక్షలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన టైమ్ టేబుల్‌ను ఎస్‌సిఇఆర్‌టి విడుదల చేసింది. ఈ నెల 10న మొదటి భాషతో ప్రారంభం కానున్నాయి. 20న సోషల్ స్టడీస్‌తో ముగుస్తాయి. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయి.

ఆసక్తి వ్యక్తీకరణ కొరకు ఆహ్వానం

మెసెర్స్. ఫాస్ట్‌లేన్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో)
నమోదిత కార్యాలయం : 5-87-60, ఎటిఆర్ కాంప్లెక్స్, 1వ అంతస్తు, మెయిన్ రోడ్డు, చైతన్య టెక్నో స్కూల్ ఎదురు, లక్ష్మీపురం, గుంటూరు - 522007, ఆంధ్రప్రదేశ్.
లిక్విడేటర్ : శ్రీనివాస్ గుండ్ల రావు
లిక్విడేటర్ చిరునామా : ఫ్లాట్ నం.201, బిఆర్‌స్ ప్రిన్స్‌టోన్ అపార్టుమెంట్స్, సిబిఎమ్ కాంపౌండ్, విఐపి రోడ్డు, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530003, ఇ-మెయిల్ ఐడి : fastlanecirp@gmail.com,
సంప్రదించాల్సిన నం.: 8885524036

దివాలా మరియు దివాలాకోడ్, 2016 క్రింద స్వీకరించదగిన ప్రైవేటు రాబడుల వేలం

గౌరవనీయులైన ఎన్‌సిఎల్‌టి, అమరావతి బెంచ్ ద్వారా ఆమోదించిన ప్రైవేటు వేలం విక్రయంలో **మెసెర్స్.ఫాస్ట్‌లేన్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్ లో)** రాబడులను కొనుగోలు చేయడానికి ఆసక్తిని వ్యక్తం చేసేందుకు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమైనది. ఆసక్తి వ్యక్తీకరణను దిగువసంతకందారుకు **11.02.2025 లోపు** పంపవలెను.

సం/- శ్రీనివాస్ గుడ్లరావు
మెసెర్స్. ఫాస్ట్‌లేన్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్
లిక్విడేటర్ విషయంలో
IBBI/IPA-001/IP-P02093/2020-2021/13333

తేది : 03.02.2025
ప్రదేశం : విశాఖపట్నం

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
IDFC FIRST Bank
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది)
సిఐఎన్ : ఎల్65110టిఎన్2014పిఎల్‌సి097792
రిజిష్టర్డు ఆఫీసు : కెఆర్ఎం టవర్స్, 8వ అంతస్తు, హర్రింగ్టన్ రోడ్, చెట్పెట్, చెన్నై - 600031. టెలి:+91 44 4564 4000, ఫ్యాక్స్:+91 44 4564 4022

అనుబంధం 4 (రూల్ 8(1))
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైనది)** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, **తేది: 31.07.2024 నాటి** డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీత, సహ–రుణగ్రహీతలు మరియు హామీదారులు **1. దొడ్డాక నాగ వీరేంద్ర, 2. దొడ్డాక శ్రీనివాస రావు, 3. దొడ్డాక శివ నాగ మల్లేశ్వరి** లను సదరు డిమాండ్ నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు **30.07.2024** నాటికి **రూ.30,09,611.14 పై.లు (రూపాయలు ముప్పై లక్షల తొమ్మిది వేల ఆరు వందల పదకొండు మరియు పద్నాలుగు పైసలు మాత్రమే)** లను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.

రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు ది సెక్యూరిటీ ఇంటరెస్టు (ఎన్ఫోర్సుమెంటు) రూల్సు, 2002 యొక్క రూలు 8తో చదువబడే చట్టం యొక్క సెక్షను 13 యొక్క సబ్–సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ వివరించిన ఆస్తిని **30 జనవరి 2025న లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకున్నారు.** ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైనది)**నకు **రూ.30,09,611.14 పై.లు (రూపాయలు ముప్పై లక్షల తొమ్మిది వేల ఆరు వందల పదకొండు మరియు పద్నాలుగు పైసలు మాత్రమే)** మరియు దానిపై తదుపరి వడ్డీను చెల్లింపులుచేయుటకులోబడి ఉంటుంది.

సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్–సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీత శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

స్థిరాస్తుల వివరణ

గుంటూరు, తెనాలి, ఆం.ప్ర.–522213 వద్ద ఈజిమెంటరీ హక్కులన్నింతితో, డోర్ నం.7–2/1 సమీపాన, డోర్ నం.7–2, అసెస్మెంట్ నం. 1059, ఎక.1.86 సెంట్లకుగాను 963.7 చ.గ.ల విస్తీర్ణంతో డోర్ నం.260, చేబ్రోలు మండలం, సెకురు గ్రామం, సెకురు గ్రామపంచాయతి, తెనాలి రిజిస్ట్రేషన్ జిల్లా, తెనాలి సబ్–డిస్ట్రిక్ట్, గుంటూరు జిల్లా వద్దగల ఆస్తి యొక్క మొత్తం భాగం. మరియు **సరిహద్దులు: తూర్పు: యారదేశి వేంకటేశ్వర్లు, బొంత వేంకటేశ్వర రావు లకు చెందని కొంత విస్తీర్ణంతో ఆస్తి, మరో విస్తీర్ణంతో వి. కృష్ణ మూర్తిచేత దొడ్డాక శ్రీనివాస రావుకు విక్రయించిన ఆస్తి, పడమర: జిల్లా పరిషత్ రోడ్, ఉత్తరం: వి. కృష్ణమూర్తిచేత దొడ్డాక శ్రీనివాస రావుకు విక్రయించబడిన ల్యాండ్, దక్షిణం: దొడ్డాక కృష్ణ మూర్తి & ఇతరుల ఆస్తి.**

సం/-
అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది)

తేది : 30.01.2025
ప్రదేశం : ఆం.ప్ర.
రుణ ఖాతా నం.: 45147321

ఫీజు పోరు జగన్ ఇంటి ముందు చేయాలి

- టిడిపి నేత నాదెండ్ల బ్రహ్మం

ప్రజాశక్తి–అమరావతి బ్యూరో

ఫీజు పోరు పేరుతో వైసిపి నిర్వహించనున్న కార్యక్రమాన్ని కలెక్టరేట్ల ముందు కాదని, జగన్ ఇంటి వద్ద చేయాలని టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి నాదెండ్ల బ్రహ్మం పేర్కొన్నారు. టిడిపి కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం పెట్టిన బకాయిలు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విడుదల చేసిన బకాయిల నిధులపై చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. నకిలీ ధర్నాలు, ఫీజు పోరులు చెల్లవని పేర్కొన్నారు. విద్యార్థులు, విద్యారంగంపై చిత్తశుద్ధి ఉంటే వైసిపి నాయకులు వారి అక్రమాలు, అన్యాయాలు, మోసాలపై చర్చకు రావాలన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరిన విద్యార్థి సంఘం నాయకులను పోలీసులతో కొట్టించి జైళ్లకు పంపారన్నారు.

తాడేపల్లికి చేరుకున్న జగన్

ప్రజాశక్తి–అమరావతి బ్యూరో

వైసిపి అధినేత, మాజీ సిఎం వైఎస్ జగన్ విదేశీ పర్యటన ముగించుకుని సోమవారం సాయంత్రం తాడేపల్లిలోని ఆయన నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా తాడేపల్లిలోని ఆయన నివాసంలో మాజీ మంత్రులు, ఆ పార్టీ సీనియర్ నాయకులు జగన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. జగన్‌ను కలిసిన వారిలో మాజీ మంత్రులు అంబటి రాంబాబు, పేర్ని నాని, వెలంపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపి నందిగం సురేష్, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, మొండితోక అరుణ్‌కుమార్, రుహుల్లా, ఎన్‌టిఆర్ జిల్లా పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్, మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్‌రావు ఉన్నారు.

నేడు తిరుపతి కార్పొరేషన్‌తో పాటు

- నందిగామ, తుని,పిడుగురాళ్ల, పాలకొండల్లో ప్రత్యేక సమావేశాలు : ఎన్నికల కమిషన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఖాళీగా ఉన్న మునిసిపాలిటీ ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు ఎంపిక కోసం ప్రత్యేక సమావేశాలను నిర్వహించాలంటూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ జనవరి 27న నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈనెల3న వివిధ కారణాలతో ప్రక్రియ నిలిచిపోయిన తిరుపతి కార్పొరేషన్, నందిగామ, తుని,పిడుగురాళ్ళ మునిసిపాలిటీలు, పాలకొండ నగర పంచాయతీల్లో ఎన్నికల ప్రక్రియ వాయిదా పడ్డాయి. వాయిదా పడిన నాలుగు చోట్ల ఈనెల 4న ఉదయం 11 గంటలకు ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని ఎన్నికల కమిషన్ సంబంధిత అధికారులను ఆదేశించింది.

నిష్పాక్షికంగా జరిగేలా చర్యలు

- తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నికపై పోలీసులకు హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి–అమరావతి

తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఎన్నిక నిష్పాక్షికంగా, ప్రశాంతంగా జరిగేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికలు జరిగే ఎస్‌వి యూనివర్సిటీ, సెనేట్ హాలు బయట కూడా సిసి కెమెరాలు పెట్టాలంది. పోలీస్ ఎస్కార్ట్ ఇవ్వాలని ఎస్‌పికి వైసిపి కార్పొరేటర్లు వినతిపత్రం ఇవ్వాలంది. బస్సుల్లో వెళ్లే వైసిపి కార్పొరేటర్ల ఆధార్ కార్డులను, బస్ నెంబర్లను ఆ పార్టీ ఎస్‌పికి ఇవ్వాలంది. ఆ తర్వాత వైసిపి కార్పొరేటర్లకు ఎస్‌వి యూనివర్సిటీ, సెనేట్ హాలు వద్ద వరకు పోలీసు ఎస్కార్ట్ ఇవ్వాలని ఎస్‌పికి జస్టిస్ సుజాత సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. తమ పార్టీ కార్పొరేటర్లు ఓట్లు వేసేందుకు వెళితే దాడులు జరిగే అవకాశం ఉందంటూ వైసిపి ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి, డిప్యూటీ మేయర్‌గా పోటీ చేసే భాస్కర్‌రెడ్డి వేసిన లంచ్‌మోషన్ పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు పైవిధంగా ఉత్తర్వులు జారీ చేసింది.

వార్డులకు ఎన్నికలు జరిగాకే...

ప్రజాశక్తి–అమరావతి

కృష్ణా జిల్లా, నందిగామ మున్సిపాల్టీలో ఖాళీగా ఉన్న 7, 11 వార్డులకు ఎన్నికలు జరిగాకే మున్సిపల్ ఛైర్మన్ పదవికి ఎన్నికలు నిర్వహించేలా అధికారులకు ఆదేశాలివ్వాలంటూ నాదెండ్ల హారిక వేసిన పిటిషన్‌ను జస్టిస్ సుజాత విచారించారు. న్యాయవాది వాదిస్తూ.. ఆ రెండు వార్డులకు ఎన్నికల్లో గెలుపొందిన వారికి కూడా ఛైర్మన్‌గా ఎన్నికయ్యే అవకాశం ఉండేలా చేయాలని కోరారు. దీనిపై కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ ప్రతివాదన చేస్తూ, కోరం ఉన్నప్పుడు మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నికను నిర్వహించాలన్నారు. వాదనల తర్వాత హైకోర్టు తీర్పును వాయిదా వేసింది.

పాలకొండ ఛైర్‌పర్సన్ ఎన్నిక నోటిఫికేషన్ కొట్టేయాలని పిల్

ప్రజాశక్తి–అమరావతి

పార్వతీపురం మన్యం జిల్లాలోని పాలకొండ నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ ఎన్నిక నోటిఫికేషన్‌ను కొట్టేయాలంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఖాళీగా ఉన్న 19వ వార్డుకు ఎన్నిక నిర్వహించాకే ఛైర్‌పర్సన్ ఎన్నిక జరపాలంటూ ఎం స్వర్ణకుమారి పిటిషన్ వేశారు. దీనిని జస్టిస్ సుజాత విచారణ జరిపారు. ఛైర్‌పర్సన్ పోస్టు ఎస్‌టిలకు రిజర్వు చేస్తూ వెలువడిన నోటిఫికేషన్ అందజేయాలని న్యాయమూర్తి ఆదేశించి విచారణను మంగళవారానికి వాయిదా వేశారు.

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)
ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు:

1. శ్రీ కూచిపూడి ప్రసాద రావు, (ఋణగ్రహీత), తండ్రి: విజయబాబు, చిరునామా: డోర్ నెం.11–76, నందివెలుగు, తెనాలి, కొత్తపేట, ఏపి–522306. **1. శ్రీ కూచిపూడి ప్రసాద రావు, (తనఖాదారు),** తండ్రి: విజయబాబు, చిరునామా: డోర్ నెం.11–76, నందివెలుగు, తెనాలి, కొత్తపేట, ఏపి–522306.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి శ్రీ కూచిపూడి ప్రసాద రావు కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.12-04-2021** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.31-01-2022** న అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.12-04-2021** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:

ఆస్తి–1: గుంటూరు జిల్లా, మంగళగిరి, పెద్దవూట్లపూడి గ్రామం మరియు గ్రామపంచాయితీ, డి.నెం.277/సి3లో రాయల్ రెసిడెన్సీ, 2వ అంతస్తులో అవిభక్త వాటా 70 చ.గ.లు మరియు 1486.25 చ.అ.ల ప్లింత్ ఏరియాతో గల నివాస ఫ్లాట్ నెం.యస్.ఈ.1కు హద్దులు: **తూర్పు:** 40.00 అడుగుల పంచాయితీ రోడ్డు, **పడమర:** సంగ లక్ష్మీకాంతం గారి ఆస్తి, **ఉత్తరం:** మంగళగిరి ఆర్&బి రోడ్డు, **దక్షిణం:** సంగ సాంబశివరావు గారి ఆస్తి, **తూర్పు:** శూన్యాకాశము, **దక్షిణం:** శూన్యాకాశము, **పడమర:** కామన్ కారిడార్, **ఉత్తరం:** శూన్యాకాశము. సేల్ డీడ్ వైడ్ డాక్యుమెంట్ నెం.433/2020, తేది: 24-01-2020, కోఆర్డినేట్లు: 16.412610, 80.604375

తేది: 31-01-2025
ప్రదేశము: విజయవాడ

అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నష్టాలు మిగిల్చిన 'కంది'

- ఎకరాకు రెండు నుంచి 3.5 క్వింటాళ్లు
- పెట్టుబడులు కూడా రాని వైనం

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల (నంద్యాల)

నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలంలోని కోటపాడు, కలవటాల, నందిపాడు, కొలిమిగుండ్ల, తిమ్మనాయుని పేట, నాగిశెట్టిపల్లె, బి ఉప్పలూరు, బి తాడిపత్రి, హనుమంతుగుండం, పెద్దవింతుర్ల, కమ్మవారిపల్లె, చింతలాయపల్లె, కోరుమానుపల్లె, అబ్దుల్లాపురం గ్రామాల్లో 1800 ఎకరాలల్లో రైతులు కంది పంటను సాగు చేశారు. ఒక ఎకరా కంది పంటను సాగు చేయడానికి రైతులు రూ.25 వేల నుండి 30 వేల రూపాయల వరకు పెట్టుబడులు పెట్టారు. ఈ ఏడాది వర్షాలు



ఆశాజనకంగా పడడంతో కంది పంట బాగా వస్తుందని ఆశించారు. అయితే పూత, పిందె దశలో తుఫాన్ ప్రభావంతో పూత, పిందె రాలిపోవడంతో దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపింది. ఎకరాకు ఆరు నుండి ఎనిమిది క్వింటాళ్ల వరక రావాల్సిన దిగుబడి రెండు నుండి 3.5 క్వింటాళ్లకు పరిమితమయింది. బహిరంగ మార్కెట్‌లోని నవంబర్, డిసెంబర్ మాసాలలో కందులు క్వింటా రూ. 10 వేలు ధర పలికింది. ప్రస్తుతం మార్కెట్‌లో కందుల ధరలు క్వింటా రూ. 6500 నుండి రూ.6900 ధర పలకడంతో రైతులు నిరాశ చెందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరతో క్వింటాకు రూ. 7,550లతో కందులు కొనుగోలు చేస్తుంది. అయితే వచ్చిన దిగుబడిని ఈ ధరకు అమ్ముకున్నా పంట సాగుకు చేసిన అప్పులు కూడా తీరడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దిగుబడి లేదు.. ధర లేదు
రైతు శ్రీనివాసులు, కొలిమిగుండ్ల.

ఆరు ఎకరాలలో కంది పంట సాగు చేశాను. ఎకరాకు 25 వేల నుండి 30 వేల రూపాయలు పెట్టుబడి పెట్టాను. 20 క్వింటాలు దిగుబడి వచ్చింది. మార్కెట్‌కు కందులు తీసుకెళ్దామంటే ధర తక్కువగా ఉండడంతో ప్రైవేటు వ్యాపారస్తుల దగ్గర అమ్ముకున్నాను. తీవ్ర నష్టం వచ్చింది. అప్పులు మిగిలాయి.

క్రీడల అభివృద్ధికి చర్యలు

శాప్ ఛైర్మన్ రవినాయుడు

ప్రజాశక్తి–అనంతపురం కలెక్టరేట్

అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అనంతపురం జిల్లాలో క్రీడల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ రవినాయుడు పేర్కొన్నారు. అనంతపురం డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీని సోమవారం ఆయన సందర్శించారు. ఆర్చరీ, ఫెన్సింగ్, కబడ్డీ, వివిధ స్పోర్ట్స్ కోర్టులను పరిశీలించారు.

డిఎస్ఏ నిర్వహణ, అభివృద్ధి పనుల పురోగతి, క్రీడావసతుల కల్పనపై ఆరా తీశారు. అనంతరం ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. అనంతపురంలో స్టేడియం ఏర్పాటుకు స్థల సమస్య ఏర్పడిందని, మల్టీపర్పస్ స్టేడియానికి అనుగుణంగా సెంట్రల్ యూనివర్సిటీ సమీపంలో 15 ఎకరాల స్థలాన్ని గుర్తించామని వివరించారు. స్థల సేకరణలో సాంకేతిక సమస్యలున్నప్పటికీ ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్ సాయంతో త్వరలోనే స్టేడియం ఏర్పాటుకు చర్యలు చేపడతామన్నారు. కేంద్ర ప్రభుత్వం, శాప్ నిధులతో అనంతపురంలో స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. అనంతపురం డిఎస్ఎ అభివృద్ధికి నిర్దిష్టమైన ప్రణాళికలతో డిపిఆర్‌లు సిద్ధం చేశామన్నారు. పాఠశాల స్థాయి నుంచే క్రీడాకారులను తయారుచేయాలనేది విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారి సంకల్పం అన్నారు.

shubham

శుభం హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం : 425, ఉద్యోగ్ విహార్ ఫేజ్ 4, గుర్గావ్-122015 (హర్యాణ)
ఫోన్:0124-4212530/31/32, ఇమెయిల్: customercare@shubham.co వెబ్‌సైట్: www.shubham.co

స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి కొరకు)

ఏదైతే దిగువసంతకందారు అయిన శుభం హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ఇకపై శుభం గా పిలువబడుతుంది) యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూర్డ్ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, యొక్క రూల్ 3 తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అతనికి ఇవ్వబడిన అధికారాలను వినియోగిస్తూ పేర్కొన్న నోటీసు రసీదు తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలమైనందున, రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమెకు అందించిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద వివరించిన ఆస్తిని దిగువసంతకందారు స్వాధీనపరచుకోవడమైనది.

ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు శుభం హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌కు ఇక్కడ క్రింద వివరించిన మొత్తం చెల్లించి జరుపవలెను.

రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను ఆహ్వానించడమైనది.

క్ర సం.	లోన్ నం./ రుణగ్రహీతల పేరు	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	సెక్యూర్డ్ అసెట్	అనుబంధ తేది
1	Loan No. OVDA2305000005063011 బొడ్డులూరి చందురాణి, బొడ్డులూరి అమర్‌నాథ్	22-11-2024 & ₹ 8,67,550/-	ఆర్ఎస్ నం.419/5, డో.నం.4–3, మూల్యాంకనం నం.603, బుధవరం రెవెన్యూ గ్రామం, దావాజిగూడెం గ్రామం గన్నవరం మండలం కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్–521101.	31-01-2025

ప్రదేశం : గుర్గావ్
తేది:03.02.2025

అధీకృత అధికారి
శుభం హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

ముంబయి రంజీ జట్టులో సూర్యకుమార్, దూబే

ముంబయి: హర్యానాతో 8నుంచి జరిగే రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ ముంబయి 18 మందితో జట్టును ప్రకటించింది. వెటరన్ బ్యాటర్ అజింక్య రహానే కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ముంబయి సెలెక్టర్లు భారత టి20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, టీమిండియా విధ్వంసకర బ్యాటర్ శివమ్ దూబేను ఎంపిక చేశారు. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌కు భారతజట్టుకు ఎంపికైన శ్రేయస్ అయ్యర్, రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ పేర్లను ముంబయి సెలెక్టర్లు పరిగణలోకి తీసుకోలేదు. ముంబయి జట్టులో యువ బ్యాటర్లు ఆయుశ్ మాత్రే, అంగ్‌క్రిష్ రఘువంశీ, సిద్దేశ్ లాడ్, బౌలింగ్ అటాక్‌ను శార్దూల్ లీడ్ చేస్తాడు.

జట్టు: రహానే(కెప్టెన్), ఆయుష్ మంత్రే, రఘువంశీ, భక్తల్, సూర్యకుమార్, శిద్దేశ్ లాడ్, శివమ్ దూబే, ఆకాశ్ ఆనంద్, హార్దిక్ టమోర్(వికెట్ కీపర్లు), సూర్యాంశ్ షిండే, శార్దూల్ ఠాకూర్, శామ్స్ ములాని, తనుష్ కొటియన్, మోహిత్ అవస్థీ, సిల్వెస్టర్, రోస్టర్ డియాస్, అంకొలేకర్, హర్ష్ తన్నా.

పథకాలపై అభిప్రాయ సేకరణ

- సమీక్షలో సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుకు నిరంతరం అభిప్రాయ సేకరణ చేయాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. పథకాల అమలు విషయంలో ఎక్కడా అలసత్వం, అవినీతి, నిర్లక్ష్యం కనిపించకూడదని చెప్పారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల నిర్వహణపై వివిధ రూపాల్లో సేకరించిన సమాచారంపై సచివాలయంలోని తన కార్యాలయంలో సోమవారం ఆయన సమీక్ష నిర్వహించారు. పథకాల అమల్లో ప్రజల ఫిర్యాదులు, ఫీడ్‌బ్యాక్‌పై సమగ్రంగా విచారించి పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు. పింఛను ఇంటివద్ద అందడం లేదని, దీపం పథకంలో ఉచిత గ్యాస్ సిలిండర్ డెలివరీలో సమస్యలు వచ్చినా, అవినీతి ఉన్నా, ఆస్పత్రిలో సేవలపై అసంతృప్తి వ్యక్తం చేసినా వాటిపై చర్చించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పొరపాట్లు జరిగితే సరిదిద్దాలని, అయితే ఉద్యోగుల నిర్లక్ష్యం, అవినీతి ఉంటే మాత్రం సహించొద్దని చెప్పారు. పింఛన్ల పంపిణీ ఉదయం 5 గంటలకే మొదలుపెట్టాల్సిన అవసరం లేదని, 7 గంటలకు మొదలుపెట్టి సాయంత్రం 6 గంటలలోపు పూర్తి చేయాలని సూచించారు. పింఛన్ల పంపిణీ సక్రమంగా జరగాలన్నదే తన ఆలోచన అని, ఆ పేరుతో అనవసర నిబంధనలతో ఉద్యోగులను ఇబ్బందిపెట్టాల్సిన అవసరం లేదన్నారు. ఇంటివద్దనే పింఛన్ అనే విధానం పక్కాగా అమలు కావాలని తెలిపారు. లబ్ధిదారులతో ఉద్యోగులు గౌరవంగా, సౌకర్యవంతంగా వ్యవహరించాలని చెప్పారు. రాష్ట్రంలో పంటల సాగు విషయంలో రైతులను కొత్త సాగు పద్ధతులవైపు తీసుకెళ్లాలని ఎరువుల సరఫరా సమీక్షలో చంద్రబాబు అన్నారు. టెక్నాలజీ ఉపయోగాలు రైతులకు వివరించి, వారిని ప్రోత్సహించాలని చెప్పారు. మితిమీరిన స్థాయిలో రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకం వల్ల కలిగే దుష్ఫలితాలను వివరించాలని తెలిపారు. డ్రోన్ల ద్వారా లిక్విడ్ రూపంలో ఎరువులను పిచికారీ చేసే విధానాలను అమలు చేయాలని చెప్పారు.

ముఖ్యమంత్రితో సోనూసూద్ భేటీ

- ప్రభుత్వానికి 4 అంబులెన్స్‌లు అందజేత

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో సినీ నటుడు, 'సూద్ చారిటీ ఫౌండేషన్' వ్యవస్థాపకులు సోనూసూద్ సోమవారం సచివాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా 'సూద్ చారిటీ ఫౌండేషన్' తరపున నాలుగు ఎమర్జెన్సీ లైఫ్‌సేవింగ్ కోసం అంబులెన్స్‌లు ప్రభుత్వానికి అందజేశారు. ఈ సందర్భంగా అత్యవసర సమయాల్లో రోగులను ఆస్పత్రికి తరలించేందుకు సుదూర ప్రాంతాల్లో క్లిష్టమైన వైద్యసేవలందించేందుకు వీలుగా అంబులెన్స్‌లు ఇచ్చిన సోనూసూద్‌ను సిఎం చంద్రబాబు అభినందించారు. రాష్ట్రంలో మారుమూల ప్రాంతాలకు సైతం అత్యవసన వైద్య చికిత్సలు, అత్యాధునిక సౌకర్యాలతో వైద్యం అందేలా ఆరోగ్య సంరక్షణలో మౌలిక సదుపాయాలను కల్పించడానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని సిఎం తెలిపారు. ఈ ఆశయంలో 'సూద్ చారిటీ ఫౌండేషన్' భాగస్వామి కావడం పట్ల సిఎం కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సోనూసూద్ మాట్లాడుతూ.. సామాన్యుల కోసం తన ఫౌండేషన్ పనిచేస్తుందని, ఎపి బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండేందుకు తాను సిద్ధమని ఆయన పేర్కొన్నారు. తాము అందించిన అంబులెన్స్‌లతో ఆపదలో ఉన్నవారికి భరోసా లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తన సతీమణి ఆంధ్రాకు చెందిన వారేనని, కోవిడ్ సమయంలోనే ప్రజలను ఆదుకోవాలన్న నా బాధ్యత మొదలైందన్నారు. సమాజానికి మేలు చేయాలనే విషయంలో సిఎం చంద్రబాబు చాలా మందికి స్ఫూర్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యారోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎమ్‌టి కృష్ణబాబు పాల్గొన్నారు.

మొరాయించిన ఎన్‌విఎస్-02 ఉపగ్రహం

- పనిచేయని ఇంజిన్లు
- నిర్దేశిత కక్ష్యలోకి చేరని శాటిలైట్

న్యూఢిల్లీ : కొన్ని రోజుల కిందట ప్రయోగించిన ఎన్‌వీఎస్-02 ఉపగ్రహాన్ని నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. శాటిలైట్‌లోని ఇంజిన్లు ప్రజ్వరిల్లకపోవడమే ఇందుకు కారణం. భారత ఉపగ్రహ ఆధారిత నేవిగేషన్ వ్యవస్థలో ఎన్‌వీఎస్-02 ఉపగ్రహం చాలా కీలకం. దీన్ని జీఎస్‌ఎల్‌వీ రాకెట్ ద్వారా గత నెల 29న నింగిలోకి ప్రయోగించారు. ఇస్రోకు అది వందో ప్రయోగం. ఎన్‌వీఎస్-02 ఉపగ్రహాన్ని నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టేందుకు ఇస్రో తాజాగా కసరత్తు చేపట్టింది. ఇందుకోసం శాటిలైట్‌లోని ఇంజిన్లలోకి ఆక్సిడైజర్‌ను పంపి, అవి ప్రజ్వరిల్లేలా చేయాలి. అయితే ఆక్సిడైజర్‌ను ఇంజిన్లలోకి చేరవేసే వాల్వ్‌లు తెరుచుకోలేదు. దీంతో ఇంజిన్లు ప్రజ్వరిల్లలేదని ఇస్రో ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొంది. ప్రస్తుతం ఈ ఉపగ్రహం.. భూఅనువర్తిత బదిలీ కక్ష్య (జీటీవో)లో పరిభ్రమిస్తోంది. ఈ కక్ష్య.. నేవిగేషన్ వ్యవస్థ కార్యకలాపాల నిర్వహణకు అనువైంది కాదు. ప్రత్యామ్నాయ మార్గాలను ఇస్రో పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

స్పెషల్ కలక్టరు (భూసేకరణ) వారి కార్యాలయము, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

ఫారమ్ నెం.VII

Ref: B1/49/2020 — ది. 03-2-2025

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమాళి 2014లో రూల్ 125, సబ్ రూల్(1) ననుసరించి)

రూఢీ ప్రకటన

ఈ దిగువ షెడ్యూలులో నిర్ధిష్టపరచిన భూములను మరియు వారి విస్తీర్ణం య. 10.26 సెంట్లును ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ఎడమ కాలువకు కి.మీ. 176.135 నుండి కి.మీ. 176.749 వరకు కాలువ ఏర్పాటు చేయు నిమిత్తము భూమి అవసరమైనట్లు ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 15వ విభాగం ననుసరించి సంబంధిత వ్యక్తుల నుండి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు మరియు ఈ క్రింది రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి చేయబడినది.

రూఢీ ప్రకటన

ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి ఈ దిగువ నుదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వారి విస్తీర్ణం య. 10.26 సెంట్లను ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ఎడమ కాలువకు కి.మీ. 176.135 నుండి కి.మీ. 176.749 వరకు కాలువ ఏర్పాటు చేయు నిమిత్తము అవసరమైనవని ఇందుమూలముగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

జిల్లా: అనకాపల్లి — మండలం: మునగపాక — గ్రామం: జె.పి.అగ్రహారం

క్రమ సంఖ్య	సర్వే నెం. స.డి. నెం.	వర్గీకరణ	మొత్తం విస్తీర్ణం	భూసేకరణ క్రింద విస్తీర్ణం	సంబంధిత ఆసామి పేరు మరియు చిరునామా	సరిహద్దులు ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు / కట్టడములు వగైరా వివరాలు
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	(10)	(11)
1	7-5B	ప్రభుత్వ నంజ	0.88	0.41	పతకంశెట్టి సన్యాసి నాయుడు (ఎ.0.15సెంట్లు) పతకంశెట్టి మోహన్ రావు (ఎ.0.26సెంట్లు)	7-5A	7-11	7-5C	7-10	కొబ్బరి -7 ఖాళీ
2	7-7B	ప్రభుత్వ నంజ	0.57	0.39	సూరిశెట్టి మోహనరావు (ఎ.0.25సెంట్లు) అడారి పోలి కిరణ్ కుమార్ అడారి పోలి ప్రకాష్ (ఎ.0.14సెంట్లు)	7-7A	7-7C	7-10	7-8B	ఖాళీ మొక్కజొన్న తోట, బొప్పాయి తోట
3	7-8B	ప్రభుత్వ నంజ	1.36	0.83	సూరిశెట్టి కోటేశ్వరి (భర్త) మోహన్ రావు (ఎ.0.19సెంట్లు) అడారి పోలి కిరణ్ కుమార్ అడారి పోలి ప్రకాష్ (తండ్రి) పోలి మహేశ్వర రావు (ఎ.0.64సెంట్లు)	7-8A	7-8C	7-7B	వి. నెం ఉమ్మలాడ	ఖాళీ మొక్కజొన్న తోట, బొప్పాయి తోట
4	7-9A	ప్రభుత్వ నంజ	0.42	0.39	అడారి పోలి ప్రకాష్ (అడారి పోలి మహేశ్వర రావు) (Ac.0.21 cts.,) అడారి పోలి కిరణ్ కుమార్ (మహేశ్వరి) (Ac.0.18 cts.,)	7-8C	7-9B	7-8C	వి. నెం ఉమ్మలాడ	మొక్కజొన్న తోట, బొప్పాయి తోట, కొబ్బరి -1
5	7-11	ప్రభుత్వ నంజ	0.48	0.48	కొణతాల శ్రీనివాసరావు (చిన్నయ్య), (ఎ.0.24 సెంట్లు) కొణతాల రాజ్యలక్ష్మి (శ్రీనివాసరావు) (ఎ.0.24 సెంట్లు)	7-5B, 5C	7-12A	8	7-10	కొబ్బరి -3, పశుగ్రాసం
6	7-12A	ప్రభుత్వ నంజ	0.48	0.29	భీమశెట్టి రాజమోహన్ రావు (వెంకటసత్యనారాయణ), (ఎ.0.24సెంట్లు) భీమరశెట్టి మహాలక్ష్మి నాయుడు (అప్పారావు) (ఎ.0.05 సెంట్లు)	7-11	7-12B	8	7-10	కొబ్బరి -3, నేరేడు- 1, వేప-1, మామిడి -1 ఖాళీ
7	8-3B	ప్రభుత్వ నంజ	0.07	0.01	అడారి పోలి కిరణ్ కుమార్	8-3A	8-4B	8-4B	17	ఖాళీ
8	8-4B	ప్రభుత్వ నంజ	0.71	0.63	పెతకంశెట్టి సన్యాసి నాయుడు (తండ్రి) వెంకట రమణ (ఎ.0.32 సెంట్లు) అడారి పోలి కిరణ్ కుమార్ (ఎ.0.31 సెంట్లు)	8-3B, 4A	8-5	8-4C	17	ఖాళీ
9	8-5	ప్రభుత్వ నంజ	0.31	0.31	కాండ్రేకుల వి.యస్.ఆర్. సత్యనారాయణ (భోగలింగం)	8-4B,C	8-6,7	8-9A	17	కొబ్బరి -.23, వేప-7, నేరేడు - 5
10	8-6	ప్రభుత్వ నంజ	0.01	0.01	పతకంశెట్టి జగ్గయమ్మ	8-5	8-7	8-7	17	ఖాళీ
11	8-7	ప్రభుత్వ నంజ	0.32	0.32	పతకంశెట్టి జగ్గయమ్మ	8-5	8-8A	8-9A	8-6, 17	పశుగ్రాసం
12	8-8A	ప్రభుత్వ నంజ	0.30	0.04	భీమశెట్టి నాగేశ్వర రావు (అప్పారావు)	8-7	8-8B	8-9A	17	ఖాళీ
13	8-9A	ప్రభుత్వ నంజ	0.48	0.36	శరగడం రమణ (తండ్రి) మాధవ స్వామీ (ఎ.0.07 సెంట్లు) భీమరశెట్టి నాగమణి (వరాహ సత్యనారాయణ) (ఎ.0.29సెంట్లు)	8-10	8-9B	8-12A	8-4C,5, 7,8A	చెరకు మొక్క జొన్న తోట
14	8-11B	ప్రభుత్వ నంజ	1.28	0.17	భీమరశెట్టి వీరసన్యాసి నాయుడు (తండ్రి) ఆదినారాయణ	8-11A	8-10	10	8-10	కొబ్బరి చెట్లు -13, మామిడి -1, వేప-3
15	8-12A	ప్రభుత్వ నంజ	0.48	0.37	దొడ్డి దొరం నాయుడు (తండ్రి) అప్పలనాయుడు	8-10	8-12B	8-10, Sy.No. 12	8-9A	కొబ్బరి చెట్లు -2, జామ -1, బొప్పాయి -1, కరివేపాకు చెట్టు -1
16	10-3	ప్రభుత్వ నంజ	0.46	0.46	పోలమరశెట్టి అప్పలనరస (సూర్యనారాయణ) (ఎ.0.16సెంట్లు) శరగడం శివ (పరదేశి నాయుడు) (ఎ.0.15 సెంట్లు) బొడ్డాడ గౌరీ నాయుడు (వెంకటస్వామి) (ఎ.0.15 సెంట్లు)	10-1	10-4,5	10-6B	8	కొబ్బరి -18, వేప-1 కొబ్బరి -7, బొప్పాయి -3 ఖాళీ
17	10-4	ప్రభుత్వ నంజ	0.20	0.20	భీమరశెట్టి సింహాలక్ష్మి (నాయుడు)(ఎ.0.10సెంట్లు) భీమశెట్టి ఆదిబాబు (భీమశెట్టి) (ఎ.0.10సెంట్లు)	10-3	12	10-5	8	టేకు -4, జామ -2, కొబ్బరి -7, మామిడి -1, రామాఫలం -1
18	10-5	ప్రభుత్వ నంజ	0.22	0.22	దాడి అప్పారావు (తండ్రి) కన్నయ్య	10-3	12	10-6B	10-4	కొబ్బరి -7, వేప-2, అరటితోట, బొప్పాయి మొక్కలు
19	10-6B	ప్రభుత్వ నంజ	0.60	0.48	దొంతులూరి నారాయణరావు (తండ్రి) అనంతరావు	10-6A	12	11	10-3,5 Sy.No. 12	ఖాళీ
20	11-1B	ప్రభుత్వ నంజ	0.24	0.10	ఆడారి పుష్పలత (భర్త) ఆడారి శ్రీనివాసరావు (లేటు)	11-1A	11-2	11-4B	10	టమోటా తోట
21	11-2	ప్రభుత్వ నంజ	0.12	0.12	K.D.V.G.D.V. జగన్నాధరావు (తండ్రి) రామునాయుడు)	10-1B	10-3	10-4B	10	కొబ్బరి చెట్లు -8, టమోటా తోట
22	11-3	ప్రభుత్వ నంజ	0.26	0.26	K.D.V.G.D.V. జగన్నాధరావు (తండ్రి) రామునాయుడు)	10-2	12	10-4B, 6	10	కొబ్బరి చెట్లు -8, అరటి తోట
23	11-4B	ప్రభుత్వ నంజ	0.21	0.15	K.D.V.G.D.V. జగన్నాధరావు (రామునాయుడు)(ఎ.0.09 సెంట్లు) ఆడారి పుష్పలత (ఆడారి శ్రీనివాసరావు లేటు) (ఎ.0.05 సెంట్లు) ఆడారి గంగ మహేశ్వర రావు (ఆడారి పోలి నాగేశ్వర రావు)(ఎ.0.01 సెంట్లు)	10-4A	10-6	10-5B	10-1B, 2,3	కొబ్బరి చెట్లు -6 సిమెంటు స్థంబాలతో పశువుల షెడ్డు --
24	11-5B	ప్రభుత్వ నంజ	0.30	0.25	ఆడారి పుష్పలత (ఎ.0.15సెంట్లు) ఆడారి గంగా మహేశ్వర రావు (ఎ.0.10సెంట్లు)	10-5A	10-6	13	10-4B	మునగ -3, నేరేడు-1 నేరేడు-4, బొప్పాయి -4, సిమెంట్ స్థంబాలతో పశువుల షెడ్డు
25	11-6	ప్రభుత్వ నంజ	0.68	0.68	కాండ్రేగుల రామునాయుడు (కాండ్రేగుల జగన్నాధం)(ఎ.0.28 సెంట్లు) కాండ్రేగుల J.V.V.N.N.S. చంద్ర రావు (రాము నాయుడు) (ఎ.0.40సెంట్లు)	10-4B, 5B	12	13	11-3, Sy.No 12	కొబ్బరి-9, మామిడి -1, పెంకులతో షెడ్డు -1 కొబ్బరి-11, మామిడి -1, జామ -1, బావి -1, బోరుతో ఉన్న షెడ్డు -1
26	12-1A	ప్రభుత్వ నంజ	0.02	0.01	భీమరశెట్టి వి.ఆర్. నాగేశ్వర రావు (ఆదినారాయణ)	12-8	12-1B	12-3A	8	కొబ్బరి చెట్లు -2, కొబ్బరి మొక్కలు -2
27	12-3A	ప్రభుత్వ నంజ	0.26	0.12	దొడ్డి వెంకట ఉమ మహేశ్వరావు (లేటు రామునాయుడు)	12-8	12-3B	12-5A, 8	12-1A	కొబ్బరి చెట్లు -13, కొబ్బరి మొక్కలు -3
28	12-5A	ప్రభుత్వ నంజ	0.40	0.04	మల్ల గోపాలరావు (ఆదినారాయణ)	12-8	12-5B	12-6A	12-3A	కొబ్బరి చెట్లు -6, టేకు-3, నేరేడు -1
29	12-6A	ప్రభుత్వ నంజ	0.23	0.03	మల్ల సూర్యారావు	12-8	12-6B	12-8	12-5A	కొబ్బరి చెట్లు -11, నేరేడు -1
30	14-1B	ప్రభుత్వ నంజ	0.52	0.48	1) దాసరి వెంకటయ్య (తండ్రి) పెద్ద మాలకొండయ్య 2) రాజాన వెంకటేశ్వర్లు 3) దాసరి లక్ష్మమ్మ 4) అల్లు శ్రీనివాస్ 5) ముల్లా గిరిధర్	14-1A	14-7A, 5A	14-2B	13	సిమెంట్ బావి -1, కొబ్బరి చెట్లు -10, సపోటా చెట్లు -2, కుంకుడు చెట్టు -1, నేరేడు -2, రాతి ప్రహరీ గోడ, గోబర్ గ్యాస్ ప్లాంట్, బాత్ రూమ్ -1 పానస చెట్లు -2, రాతి ప్రహరీ గోడ కొబ్బరి చెట్లు -2, పనస చెట్టు -1, గుమ్మడి -1, ఎ.సి. షీట్ షెడ్డు -1, ఇటుకల ప్రహరీ గోడ, బాత్ రూమ్ -1, బావి -1, బోరు -1 చింత -2 ఖాళీ
31	14-2B	ప్రభుత్వ నంజ	1.36	1.35	దాడి వెంకట సోమేశ్వరంబ (రామ సూర్యనారాయణ (లేటు) వేగి వెంకట రమణ కుమారి (వెంకట అప్పారావు) బొడ్డెడ జగదీష్ (వెంకట నరసింహం) బొడ్డెడ తరుణ్ మనోజ్ (వెంకట నరసింహం)	14-2A, 3, అనకాపల్లి గ్రామం	14-4A, 5A, అనకాపల్లి గ్రామం	14-3, అనకాపల్లి గ్రామం	14-1B	కొబ్బరి చెట్లు -1 కొబ్బరి చెట్లు -1 కొబ్బరి చెట్లు -3 కొబ్బరి చెట్లు -2
32	14-3	ప్రభుత్వ నంజ	0.06	0.06	బొడ్డెడ వెంకట నరసింహం (తండ్రి) జగ్గారావు	అనకాపల్లి గ్రామం	14-2B	అనకాపల్లి గ్రామం	14-2B	తాడి -1
33	14-4A	ప్రభుత్వ నంజ	0.04	0.03	బొడ్డెడ వెంకట నరసింహం (తండ్రి) జగ్గారావు	14-2B	14-4B	14-2B	14-5A	కొబ్బరి చెట్లు -10, వెదురు పొదలు -2, పొసి చెట్లు -1, టేకు చెట్టు -1, బావి-1, పశువల పాక -1
34	14-5A	ప్రభుత్వ నంజ	0.36	0.18	బొడ్డెడ జగదీష్ (తండ్రి) వెంకట నరసింహం బొడ్డెడ తరుణ్ మనోజ్ (తండ్రి) వెంకట నరసింహం	14-1B, 2B,4A	14-5B	14-2B, 4A	14-7A	కొబ్బరి చెట్లు -10, పాసి చెట్లు -1,
35	14-7A	ప్రభుత్వ నంజ	0.32	0.03	శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం	14-1B	14-7B	14-5A	Rs.No: 13	--
మొత్తం			15.01	10.26						

ఈ భూముల ప్లాన్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎడమ ప్రధాన కాలువ యూనిట్-1, రాజమహేంద్రవరం వారి కార్యాలయము నందు ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పని వేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకొనవచ్చును.

చట్టంలోని అంశములను అనుసరించి శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), వారిచే తయారు చేయబడిన నివేదిక ఆధారంగా ఈ భూసేకరణ వలన ప్రాజెక్ట్ ప్రభావిత కుటుంబములు మరియు ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబములు ఎవ్వరూ లేరు. బొగ్గు గనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వట గాని, తొలగించుట గాని చేయవలెను.

సం/- **శ్రీమతి ఎస్.సరళ వందనం,** స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

చంద్రికా టాండన్‌కు గ్రామీ అవార్డ్

ప్రపంచ సంగీత రంగంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే గ్రామీ అవార్డును భారత సంతతికి చెందిన అమెరికన్ సింగర్, వ్యాపారవేత్త చంద్రికాటాండన్ అందుకున్నారు. లాస్ ఏంజెల్స్ వేదికగా 67వ గ్రామీ అవార్డుల ప్రధాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రపంచవ్యాప్తంగా పేరుపొందిన గాయకులు, సంగీత దర్శకులు పాల్గొని సందడి చేశారు. చంద్రికా టాండన్ రూపొందించిన త్రివేణి' ఆల్బమ్ బెస్ట్ న్యూ ఏజ్ యాంబియంట్ ఆర్ చాంట్ ఆల్బమ్‌గా అవార్డు దక్కించుకుంది. ఆమెను గతంలో కూడా గ్రామీ అవార్డు వరించింది. చెన్నైలో పెరిగిన చంద్రిక ప్రస్తుతం అమెరికాలో స్థిరపడ్డారు. పలు దేశాల్లో వ్యాపారవేత్తగా రాణిస్తున్నారు. పెప్సికో మాజీ సిఇఒ ఇంద్రానూయికి చంద్రిక సోదరి. చెన్నైలో జన్మించిన ఆమె తన చిన్నతనం నుంచే సంగీతంపై ఎక్కువ మక్కువ చూపారు. ఆమె తల్లి సంగీత విద్వాంసురాలు కావటంతో శిక్షణ తీసుకోవడంతో చంద్రికా టాండన్‌కు మరింత సులువయ్యింది. వ్యాపార రంగంలో రాణిస్తూనే సంగీత ప్రపంచంలో ఎందరినో మెప్పిస్తున్నారు. ఆమెకు మరోసారి గ్రామీ-2025 అవార్డు దక్కటంతో అభిమానులతోపాటుగా కుటుంబ సభ్యులు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

'ది అవార్డ్ 1996' ట్రైలర్ విడుదల

చేనేత రంగంలో ప్రతిభావంతులైన కళాకారులు దళారుల చేతుల్లో ఎలా మోసపోతున్నారనే కథాంశంతో భూదాన్ పోచంపల్లికి చెందిన యువ దర్శకుడు బడుగు విజయ్‌కుమార్ దర్శకత్వం వహించారు. మెగా మేజ్ ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై శ్రీకాంత్ సి.సమర్పణలో చిందాసు ధనుంజయ్ నిర్మించారు. హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోస్‌లో సురేష్ ప్రొడక్షన్స్ అధినేత సురేష్‌బాబు ట్రైలర్‌ను విడుదల చేశారు. వీక్షించిన సురేష్‌బాబు అనంతరం దర్శక,నిర్మాతలు, నటీనటులు, సాంకేతిక నిపుణులను అభినందించారు. ఈ చిత్రంలో శివరామ్‌రెడ్డి, సాయిచందన జంటగా నటించారు. బన్నీ అభిరన్ కీలకపాత్ర పోషించారు. సంగీతం ప్రశాంత్‌మార్క్, సినిమాటోగ్రాఫర్ లింగా గౌడ్, ఎడిటింగ్ రాజ్‌చెన్నూరి, పవన్ అందించారు.

సతీ లీలావతి షూటింగ్ ప్రారంభం

ఆనంది ఆర్ట్స్ సమర్పణలో లావణ్యత్రిపాఠి, మలయాళ నటుడు దేవ్‌మోమన్ ప్రధాన పాత్రల్లో దుర్గాదేవి పిక్చర్స్, ట్రియో స్టూడియోస్ పతాకాల సంయుక్త నిర్మాణ సారథ్యంలో ప్రొడక్షన్ నం.1గా దర్శకుడు తాతినేని సత్య దర్శకత్వంలో నాగమోహన్‌బాబు ఎం. రాజేశ్ టి.నిర్మాతలుగా రూపొందుతున్న చిత్రం 'సతీ లీలావతి'. రామోజీ ఫిల్మ్ సిటీలోని సంఘి హౌస్‌లో సోమవారం ఉదయం పూజా కార్యక్రమాలు జరిగాయి. కథానాయకుడు వరుణ్‌తేజ్, చిత్ర సమర్పకులు జెమినీకిరణ్, నిర్మాతలు హరీష్ పెద్ది, వి.ఆనందప్రసాద్, అన్నే రవి, సీనియర్ డైరెక్టర్ టి.ఎల్.వి.ప్రసాద్ సహా పలువురు సినీ ఇండస్ట్రీ ప్రముఖులు పాల్గొన్నారు. నిర్మాత హరీష్ పెద్ది క్లాప్ కొట్టారు. వరుణ్‌తేజ్ కెమెరా స్విచ్చాన్‌చేశారు. టి.ఎల్.వి.ప్రసాద్ గౌరవ దర్శకత్వం వహించారు.

కన్నప్పల్లో ప్రభాస్ 'రుద్ర' అవతారం

మంచు విష్ణు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రాజెక్టు 'కన్నప్ప'. ఈ సినిమాలో దక్షిణాది, బాలీవుడ్‌కు చెందిన నటీనటులు నటిస్తున్నారు. ఈ సినిమాలో ప్రభాస్ కూడా నటిస్తున్నారు. ఆయన పాత్రలో ఫస్ట్‌లుక్‌ను మేకర్స్ రివీల్ చేశారు. ఈ చిత్రంలో శివుడి పరమ భక్తుడు కన్నప్ప పాత్రలో విష్ణు నటిస్తున్నారు. రుద్ర పాత్రలో ప్రభాస్ నటిస్తున్నారు. ముకేశ్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో ఏప్రిల్ 25న విడుదల చేయనున్నారు. మొదట శివుడి పాత్ర చేయాలని ప్రభాస్‌ను కోరగా అది కాకుండా మరో పాత్రేమైనా ఉంటే చెప్పాలని కోరగా రుద్ర పాత్రను అప్పజెప్పారు. శివుడిగా బాలీవుడ్ కథానాయకుడుగా అక్షయ్‌కుమార్ నటిస్తున్నారు. అవా ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మంచు మోహన్‌బాబు నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో మోహన్‌బాబు, అక్షయ్‌కుమార్, మోహన్‌లాల్, శరత్‌కుమార్, బ్రహ్మానందం, ప్రీతి ముకుందన్, కాజల్ అగర్వాల్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.

14న కృష్ణ అండ్ హిజ్ లీలా

సిద్ధూ జొన్నలగడ్డ కథానాయకుడిగా నటించిన 'కృష్ణ అండ్ హిజ్ లీలా' ఈనెల 14న విడుదల కానుంది. కరోనా కారణంగా 2020లో ఆహా, నెట్‌ఫ్లిక్ ఓటీటీ వేదికగా విడుదలైన ఈ చిత్రం యువతను బాగా ఆకట్టుకుంది. క్షణం సినిమాను తెరకెక్కించిన దర్శకుడు రవికాంత్ పేరపు ఈ చిత్రాన్ని రూపొందించారు. సురేష్ ప్రొడక్షన్స్, వయకామ్ 18, సంజయ్‌రెడ్డి సంయుక్తంగా నిర్మించారు. శ్రద్ధా శ్రీనాథ్, సీరత్‌కపూర్, షాలినీ వందికట్టి కథానాయికలుగా నటించారు. అప్పట్లో ఈ సినిమా విడుదల సందర్భంగా కథానాయకుడు రానా దగ్గుపాటి ప్రమోషన్స్ చేశారు. థియేటర్లలో విడుదల సందర్భంగా మళ్లీ ఇప్పుడు మరోసారి ఆయనే ప్రమోట్ చేస్తున్నారు. తన సోషల్‌మీడియాలో ఒక ఫన్నీ వీడియోతో సినిమా విడుదల తేదీని సిద్ధూ ప్రకటించారు. ఈసారి 'ఇట్స్ కాంప్లికేటెడ్‌' పేరుతో ఈనెల 14న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

మహా కుంభమేళా తొక్కిసలాటపై

గందరగోళం



ప్రతిపక్షాల ఆందోళన, వాకౌట్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల మూడో రోజు ప్రతిపక్షాల ఆందోళనలతో ఉభయ సభలు ప్రారంభమయ్యాయి. సోమవారం సమావేశాల్లో ప్రతిపక్ష ఎంపిలు మహా కుంభమేళా విషాదంపై లోక్‌సభలో చర్చకు పట్టుబట్టారు. ప్రతిపక్ష సభ్యులు, ప్రశ్నోత్తరాలను సస్పెండ్ చేసి, గత నెల 29న ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాలో జరిగిన తొక్కిసలాటపై చర్చ జరపాలని డిమాండ్ చేశారు. అలాగే తొక్కిసలాటలో మరణించిన వారి పూర్తి జాబితాను విడుదల చేయాలని నినదించారు. అనంతరం సభ్యులు సభలోని వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలు చేస్తూ నిరసనలు తెలిపారు. విపక్షాల ఆందోళనపై స్పీకర్ ఓంబిర్లా అసహనం వ్యక్తం చేశారు. "ప్రజలు మిమ్మల్ని ఎంపిలుగా ఎన్నుకున్నది. నినాదాలు చేయడం, సభా కార్యకలాపాలకు భంగం కలిగించడం, బల్లలు పగలగొట్టేందుకా?" అని మండి పడ్డారు. అయినా ప్రతిపక్ష ఎంపిలు 'తానాషాహీ నహీ చలేగీ' అని నినాదాలతో హోరెత్తించారు. ప్రతిపక్ష ఎంపిలు ప్రశ్నలు లేవనెత్తడానికి కూడా స్పీకర్ అవకాశం ఇవ్వాలన్నారు. దీంతో స్పీకర్ ఓం బిర్లా ప్రతిపక్ష ఎంపిలకు మరోసారి విజ్ఞప్తి చేస్తూ "దయచేసి ప్రశ్నోత్తరాల సమయానికి అంతరాయం కలిగించకండి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం సందర్భంగా ప్రతి ఎంపి తమ అభిప్రాయం చెప్పేందుకు అవకాశం ఇస్తాం' అని అన్నారు. గందరగోళం మధ్యే లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయం ముగిసింది. ప్రశ్నోత్తరాలు ముగిసిన తరువాత కాంగ్రెస్, డిఎంకె, టిఎంసి, ఎస్‌పి సహా ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేశారు.

రాజ్యసభ లోనూ..

రాజ్యసభలోనూ ప్రతిపక్ష సభ్యులు ఆందోళన కొనసాగించారు. సోమవారం ఇటీవల మరణించిన ఎంపిలకు నివాళులర్పిస్తూ రాజ్యసభ ప్రారంభమైంది. అయితే మహాకుంభ మేళ ఘటనపై ప్రతిపక్షాలు నినాదలు చేశాయి. గత పార్లమెంట్ సమావేశంలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై దృష్టి సారించి దేశవ్యాప్తంగా రాజ్యాంగం, బిఆర్ అంబేద్కర్ పట్ల పెరుగుతున్న అగౌరవ సంఘటనలపై చర్చించడానికి కాంగ్రెస్ రాజ్యసభ ఎంపి రణదీప్ సింగ్ సూర్జేవాలా సోమవారం మోషన్ నోటీసును సమర్పించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన సామాజిక న్యాయం, సమానత్వ సూత్రాలను అణగదొక్కేందుకు ఉద్దేశపూర్వక ప్రయత్నం జరుగుతోందని తన నోటీసులో పేర్కొన్నారు. అయితే జీవో అవర్ ప్రారంభించే ముందు ధన్ ఖర్ మాట్లాడుతూ, రూల్ 267 కింద తొమ్మిది నోటీసులు వచ్చాయని, అయితే ఈ నోటీసులు మార్గదర్శకాలకు అనుగుణంగా లేవని, వాటిని తిరస్కరిస్తున్నట్లు ధనకర్ తెలిపారు. అనంతరం మహాకుంభ్ తొక్కిసలాట ఘటనపై యుపిలోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష ఎంపిలు నినాదాలు చేస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు.

సోనియా గాంధీపై సభాహక్కుల ఉల్లంఘన నోటీసు

కాంగ్రెస్ ఎంపి సోనియా గాంధీపై బిజెపి ఎంపిలు సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసిన ప్రసంగంపై అభ్యంతరకర పదాలు వాడారని ఎంపిలు విమర్శించారు. సోనియా చేసిన వ్యాఖ్యలు రాష్ట్రపతి గౌరవానికి భంగం వాటిల్లేవేనని అందులో పేర్కొన్నారు. 'సోనియా గాంధీ వాడిన పదాలు రాష్ట్రపతి స్థాయి, గౌరవాన్ని కించపరిచే విధంగా ఉన్నాయి. అటువంటి వ్యాఖ్యలు పార్లమెంటు సమావేశాల పవిత్రతను కూడా దెబ్బతీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాం' అని ఎంపిలు పేర్కొన్నారు. ఈ అంశానికి ఉన్న తీవ్రత దృష్ట్యా.. వీటిని పరిగణనలోకి తీసుకొని సోనియా గాంధీపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని కోరారు.

రాజస్థాన్‌లోనూ మతమార్పిడి నిరోధక బిల్లు

- మతం మారితే పదేళ్ల జైలుశిక్ష.. భారీగా జరిమానా.

జైపూర్ : రాజస్థాన్‌లోనూ మత మార్పిడులను నిరోధించే బిల్లును తీసుకొచ్చారు. సోమవారం అంసెబ్లీ సమావేశాల్లో ఈ బిల్లును భజన్ లాల్ శర్మ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టింది. రాజస్థాన్ చట్టవిరుద్ధ మతమార్పిడి నిషేధ బిల్లు 2024 (రాజస్థాన్ ప్రోహిబిషన్ ఆఫ్ అన్ లాఫుల్ కన్వర్షన్ ఆఫ్ రిలిజియన్ బిల్లు 2025)ను మంగళవారం అసెంబ్లీలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గజేంద్ర సింగ్ ఖింవ్సార్ ప్రవేశపెట్టారు. గతేడాది అంటే 2024 నవంబర్‌లో ఈ బిల్లు ముసాయిదాను కేబినెట్ ఆమోదించింది. ఈ బిల్లు ప్రకారం మత మార్పిడి చేసుకోవాలని నిర్ణయించుకున్నవారు దాదాపు రెండు నెలల ముందు జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆ క్రమంలో తాము మత మార్పిడి చేసుకోవాలని తమ సొంతంగా నిర్ణయం తీసుకున్నామని జిల్లా ఉన్నతాధికారి ముందు ఒప్పుకోవాల్సి ఉంది. ఇందులో ఎవరి బలవంతం కానీ.. ఎవరి ప్రోద్బలం కానీ లేదని తెలుపాలి. అనంతరం మత మార్పిడికి అనుమతి లభిస్తుంది.

ఒకవేళ షెడ్యూల్ కులాలు, తెగలకు చెందిన వారితోపాటు మహిళలు, మైనర్లను బలవంతంగా మత మార్పిడులకు ప్రోత్సహిస్తే.. రెండు నుంచి 10 ఏళ్ల జైలు శిక్షతోపాటు రూ.25 వేల వరకు జరిమానా సైతం విధించే విధంగా ఈ బిల్లును రూపొందించారు. ఈ బిల్లును ప్రతిపక్ష కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకించింది. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు బిజెపి చేస్తున్న ప్రచారంలో ఇది భాగమని విమర్శించింది. కాగా, ఇప్పటికే కొన్ని బిజెపి పాలిత రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మత మార్పడి నిరోధక బిల్లును ఆమోదించిన సంగతి తెలిసిందే.

విభజన సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోండి

- ఎపి, తెలంగాణ సిఎస్‌లకు కేంద్రం స్పష్టత

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య అపరిషతంగా ఉన్న విభజన సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని కేంద్రం స్పష్టం చేసింది. ఈ అంశాలపై న్యాయస్థానాలను ఆశ్రయిస్తే సమస్యలు మరింత జఠిలమయి ఆలస్యం అవుతుందని సూచించింది. రెండు రాష్ట్రాల మధ్య పెండింగ్‌లో ఉన్న అంశాలపై సోమవారం కేంద్ర హోం శాఖ సెక్రటరీ గోవింద్ మోహన్ అధ్యక్షతన కీలక భేటి జరిగింది. ఈ భేటిలో ఇరు రాష్ట్రాల సిఎస్ లు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. దాదాపు అరగంటకు పైగా సాగిన ఈ భేటిలో... కీలకంగా విభజన చట్టంలోని 9, 10 షెడ్యూల్ లోని అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఇందులో ప్రధానంగా అప్పులు, ఆస్తుల పై సవిరంగా చర్చ చేసినట్లు సమాచారం. అయితే... ఈ రెండు షెడ్యూల్ లకు సంబంధించిన 20 సంస్థల నిధుల పంపకంపై సానుకూలంగా ఉండాలని కేంద్రం సూచించింది. వీటిపై రెండు రాష్ట్రాలు సానుకూల వాతావరణంలో సామరస్యంగా పరిష్కరించుకోవాలని కేంద్ర హెూం శాఖ సెక్రటరీ సూచించారు. అవసరమైతే దష్టికి అంశాల వారిగా సమస్యలను రెండు రాష్ట్రాల సిఎంల తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని చెప్పినట్లు తెలిసింది.

విదేశీ అప్పుల పంపకంపై చర్చ

విదేశీ అప్పుల పంపకంపై రెండు రాష్ట్రాల సిఎస్ లకు కేంద్రం సూచనలు చేసింది. ఈ అప్పులపై న్యాయ సలహా తో ముందుకెళ్లాలని దిశా నిర్దేశం చేసింది. ఇందుకు ఇరు రాష్ట్రాలు అంగీకారం చెబుతూనే అడ్వకేట్ జనరల్ తో (ఎజి)లతో చర్చించి, అభిప్రాయం తీసుకుంటామని రాష్ట్ర అధికారులు బదులిచ్చినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. అయితే ఎజి అభిప్రాయాల తర్వాత మరోసారి భేటి అయి, నిర్ణయం తీసుకుందామని కేంద్ర సెక్రటరీ చెప్పారని తెలిసింది. అయితే తాజా మీటింగ్ లోని అంశాలను సిఎం దృష్టికి తీసుకెళ్లి, తదుపరి మీటింగ్ కు హాజరవుతామని అధికారులు తెలిపారు.

'కుంభమేళా ఘటన'పై పిల్ తిరస్కరించిన సుప్రీం

న్యూఢిల్లీ : ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా తొక్కిసలాట ఘటన దురదృష్టకరమని, ఆందోళన కలిగించే విషయమని సోమవారం సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. అయితే ఈ ఘటనకు సంబంధించి ఉత్తర్‌ప్రదేశ్ అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ, దేశవ్యాప్తంగా వచ్చే భక్తుల భద్రత విషయంలో ఆదేశాలు ఇవ్వాలంటూ దాఖలైన పిల్‌ను తిరస్కరించింది. దీనిపై అలహాబాద్ హైకోర్టుకు వెళ్లాలని సూచించింది

ఎపికి నిధులు కేటాయించండి

మొదటి పేజీ తరువాయి

గత ప్రభుత్వ విధ్వంసంతోనూ రాష్ట్రం దెబ్బతిన్నది' అని అన్నారు. ఏడు నెలల్లో రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామని, 15 శాతం వృద్ధి రేటు లక్ష్యంగా ముందుకె ళుతున్నామని అన్నారు. 'ఎఐ, గ్రీన్ ఎనర్జీ, అగ్రికల్చర్, జీరో పావర్టీ, ఎంఎస్‌ఎంఇల విషయంలో కేంద్రం ఆలోచనలకు తగ్గట్టు ఏపి అనుసరిస్తోంది. కొందరు రాజకీయ లబ్ధి కోసం బడ్జెట్‌లో ఎపికి చేసిన కేటాయింపులపై విమర్శలు చేస్తున్నారు. బడ్జెట్‌లో ఎపి పేరు ప్రస్తావనపై మాట్లాడుతున్నారు. కేంద్రం మన రాష్ట్రానికి నిధులు కేటాయించి ఆదుకోవడం ముఖ్యం కానీ ప్రతిసారీ పేరు చెప్పాల్సిన అవసరం లేదు' అని అన్నారు.

స్వతంత్ర బలంపై దృష్టి

- వామపక్ష, ప్రజాతంత్ర శక్తుల ఐక్యతకు కృషి
- సిపిఎం ముసాయిదా రాజకీయ తీర్మానం విడుదల

ప్రజాశక్తి - న్యూఢిల్లీ బ్యూరో

పార్టీ స్వతంత్ర బలం పెంచుకునేందుకు తగిన వ్యూహాన్ని రూపొందించడంపై దృష్టిసారించనున్నట్లు సిపిఎం ముసాయిదా రాజకీయ తీర్మానం ఉద్ఘాటించింది. ఏప్రిల్ 2 - 6 తేదీల మధ్య మదురైలో జరగనున్న సిపిఎం 24వ అఖిల భారత మహాసభ ముందు ఉంచడం కోసం రూపొందించిన ముసాయిదా రాజకీయ తీర్మానాన్ని పార్టీ సభ్యులు, ప్రజల పరిశీలన, సూచనలు, సవరణలు, సలహాల నిమిత్తం సోమవారం నాడిక్కడ సిపిఎం పొలిట్‌బ్యూరో సమన్వయకర్త ప్రకాశ్ కరత్ విడుదల చేశారు. మోడీ ప్రజా వ్యతిరేక విధానాలపై సైద్ధాంతిక పోరాటం కొనసాగుతుందని ఆయన మీడియాకు తెలిపారు. ఎన్నికల్లో బిజెపి వ్యతిరేక ఓట్లను వీలైనంత ఎక్కువగా సంఘటితం చేసేందుకు లౌకిక, ప్రజాతంత్ర పార్టీలతో కలుపుకుని విశాల వేదిక ఏర్పాటు కోసం కృషి కొనసాగుతుందని చెప్పారు. ఇది ఇండియా బ్లాక్‌కు మాత్రమే పరిమితం కాదని, ఇంతకుమించిన వేదిక ఏర్పడాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ అంశానికి సంబంధించి గత మహాసభలో తీసుకున్న విధానంలో చెప్పుకోదగ్గ మార్పులేవీ లేవని చెప్పారు. వామపక్షాల ఐక్యతను పటిష్టపరుచుకోవడానికి ముసాయిదా రాజకీయ తీర్మానం పిలుపునిస్తోందని అన్నారు. లౌకిక, ప్రజాతంత్ర శక్తులను కలుపుకుని విశాలమైన వేదిక ఏర్పాటుకు కృషి కొనసాగుతోందని చెప్పారు. త్రిపుర, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో పార్టీ తిరిగి పుంజుకునేందుకు కృషి చేస్తామన్నారు.

జనవరి 17 నుంచి మూడు రోజులపాటు కొల్‌కతాలో జరిగిన కేంద్ర కమిటీ సమావేశంలో ముసాయిదా రాజకీయ తీర్మానాన్ని ఖరారు చేశామని తెలిపారు. ముసాయిదా తీర్మానంపై వచ్చే సూచనలు, సవరణలు పరిశీలించి మార్చి 22, 23 తేదీల్లో కేంద్ర కమిటీ తుది ముసాయిదాను రూపొందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు తపన్‌సేన్, అశోక్‌దావలే, నీలోత్పల్ బసు పాల్గొన్నారు.

ఢిల్లీలో ముగిసిన ప్రచారం

- రేపే ఎన్నికలు

న్యూఢిల్లీ : ఢిల్లీలో హోరాహోరీగా సాగిన శాసనసభ ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రం ముగిసింది. ఈ నెల 5న 70 స్థానాలున్న అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. బుధవారం జరిగే పోలింగ్‌లో 1.56 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగించుకోబోతున్నారు. వీరిలో 83.76 లక్షల మంది పురుషులు కాగా 72.36 లక్షల మంది మహిళలు, 1,267 మంది ఇతరులు ఉన్నారు. ఈ ఎన్నికల్లో అధికార అమ్‌ఆద్మీ, ప్రతిపక్ష బిజెపి, కాంగ్రెస్ మధ్య త్రిముఖ పోరు జరగనుందనే ప్రచారం వున్నా, కొన్ని ఒపీనియన్ పోల్స్, పలు సర్వేలు మాత్రం అమ్‌ఆద్మీ పార్టీకే మరోసారి విజయం చేకూరుతుందని అంచనా వేశాయి. 2015లో 67, 2020లో 62 శాసనసభ స్థానాలు గెలుచుకున్న ఆప్ ఈసారి కూడా అదే దూకుడు ప్రదర్శించగలమన్న ధీమాతో ఉంది. గత ఎన్నికల్లో బిజెపి కేవలం ఎనిమిది సీట్లతో సంతృప్తి చెందాల్సి వచ్చింది. ఒకప్పుడు దేశ రాజధానిలో అధికారాన్ని చెలాయించిన కాంగ్రెస్‌కు ఓటర్లు ఒక్క సీటు కూడా ఇవ్వలేదు. 2015 ఎన్నికల్లో బిజెపికి కేవలం మూడు స్థానాలు మాత్రమే దక్కాయి. కాగా ఢిల్లీ శాసనసభ ఎన్నికలతో పాటు ఉత్తరప్రదేశ్‌లోని మిల్కీపూర్, తమిళనాడులోని ఎరోడ్ (ఈస్ట్) అసెంబ్లీ స్థానాలకు కూడా బుధవారమే పోలింగ్ జరుగుతుంది. ప్రచారానికి చివరి రోజున ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్, ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి సంయుక్తంగా కల్కా జీ శాసనసభ స్థానంలో రోడ్‌షో నిర్వహించారు.

అమెరికాపై ప్రపంచ దేశాలు ఒత్తిడి తేవాలి

- డబ్ల్యుహెచ్‌ఓ నుండి వైదొలగడంపై చీఫ్ విజ్ఞప్తి

జెనీవా : ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌ఓ) నుండి వైదొలగాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకునేలా అమెరికాపై ఒత్తిడి తీసుకురావాలని డబ్ల్యుహెచ్‌ఓ చీఫ్ డాక్టర్ టెడ్రోస్ అదనామ్ గెబ్రెయెసెస్ ప్రపంచ నేతలను కోరారు. గత వారం ప్రపంచ దేశాల దౌత్యవేత్తలతో జరిపిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. డబ్ల్యుహెచ్‌ఓకు అతిపెద్ద మొత్తంలో నిధులు అందించే అమెరికా బయటకు వెళ్ళిపోవడం వల్ల తలెత్తే పరిస్థితులను ఎలా సద్దుబాటు చేస్తారో వివరించాలంటూ పలు దేశాలు గత బుధవారం నాటి కీలక బడ్జెట్ సమావేశంలో డబ్ల్యుహెచ్‌ఓను కోరాయి. ప్రస్తుతం పరిస్థితి ఆందోళనకరంగా వుంది. సాధ్యమైనంత త్వరలో మనం ఆ పరిస్థితులను నివారించాలని జర్మనీ దౌత్యవేత్త బిజోర్న్ కమెల్ హెచ్చరించారు.

2024-25 సంవత్సరానికి డబ్ల్యుహెచ్‌ఓకు అమెరికానే అతిపెద్ద విరాళాలు అందించే దేశంగా వుంది. 690కోట్ల డాలర్ల డబ్ల్యుహెచ్‌ఓ బడ్జెట్‌లో 98.8 బిలియన్లు అంటే దాదాపు 14శాతం అమెరికానే అందిస్తోంది. తాజాగా అమెరికా నిర్ణయం వల్ల డబ్ల్యుహెచ్‌ఓ ఆరోగ్య అత్యవసర కార్యక్రమాలు ప్రమాదంలో పడనున్నాయి. ఆనాటి బడ్జెట్ సమావేశంలో డబ్ల్యుహెచ్‌ఓ ఆరోగ్య అత్యవసర కార్యక్రమాలను పరిశీలించినట్లైతే అమెరికా నగదుపైనే భారీగా ఆధారపడినట్లు తెలుస్తోంది. డబ్ల్యుహెచ్‌ఓ యూరప్ కార్యాలయంలోని కార్యకలాపాల్లో 80శాతానికి పైగా కార్యకలాపాలు అమెరికా విరాళాలపైనే ఆధారపడ్డాయి. దాదాపు 40శాతం అత్యవసర కార్యకలాపాలకు అమెరికా నిధులే అందుతాయి. తాజా చర్యల వల్ల మధ్య ప్రాచ్యం, ఉక్రెయిన్, సూడాన్‌ల్లో అత్యవసర ప్రతిస్పందనా చర్యలు ప్రమాదంలో పడతాయని ఆ బడ్జెట్ డాక్యుమెంట్ హెచ్చరించింది. యూరప్‌లో డబ్ల్యుహెచ్‌ఓ చేపట్టే క్షయవ్యాధి నివారణా కార్యకలాపాల్లో 95శాతం అమెరికా నిధులతోనే జరుగుతాయి.

బాధ వున్నా భరించక తప్పదు !

- టారిఫ్‌ల చర్యలపై అమెరికన్లకు ట్రంప్ సూచనలు
- మరిన్ని దిగుమతి సుంకాలు వుంటాయని హెచ్చరిక

పామ్ బీచ్ : కెనడా, మెక్సికో, చైనాలపై తాను విధించిన అదనపు టారిఫ్‌ల వల్ల తలెత్తిన వాణిజ్య యుద్ధంతో అమెరికన్లకు కొంచెం బాధ కలుగుతుందని, కానీ వారు ఆ భారాన్ని మోయక తప్పదని అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు. 'బాధ వుంటే వుండొచ్చు, కానీ అమెరికాను మళ్ళీ మహత్తర దేశంగా మేం తీర్చి దిద్దుతాం. చెల్లించాల్సిన ధరకు ఇది పూర్తి విలువను కలిగి వుంటుంది. అని ట్రంప్ సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. అమెరికాతో వాణిజ్య మిగులు లేకుండా కెనడా ఉనికిలో వుండబోదని వ్యాఖ్యానించారు. మంగళవారం నుండే ఈ టారిఫ్‌లు అమల్లోకి రానున్నాయి.

ఆ మూడు దేశాలపై టారిఫ్‌లు విధిస్తూ ట్రంప్ తీసుకున్న చర్యలతో దశాబ్దాలుగా ఉత్తర అమెరికాలో సాగుతున్న వాణిజ్య బంధాలకు ముప్పు వాటిల్లే పరిస్థితి ఏర్పడింది. తీవ్రమైన ఆగ్రహావేశాలు, అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నాయి. చైనాతో సంబంధాలు మరింత దెబ్బతిన్నాయి.

ఇంకా తీవ్రమైన దిగుమతి సుంకాలు విధించే అవకాశం వుందని హెచ్చరించారు. యురోపియన్ యూనియన్‌పై కచ్చితంగా దిగుమతి సుంకాలు వుంటాయని, బ్రిటన్‌తో కూడా వుండే అవకాశం లేకపోలేదని ఆయన విలేకర్లతో అన్నారు. కెనడా నుండి ప్రతీకార చర్యలు ఎదురయ్యే అవకాశాలను తోసిపుచ్చారు. "వారు ఆట ఆడాలనుకుంటే నాకేం అభ్యంతరం లేదు. వారు కావాలనుకునే ఆటలన్నింటినీ మేం ఆడగలం." అని ట్రంప్ వ్యాఖ్యలు చేశారు. ఫ్లోరిడా నుండి వాషింగ్టన్‌కు తిరిగి వచ్చిన అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ, టారిఫ్‌లను ఎత్తివేయడానికి గానూ కెనడా, మెక్సికోలతో వాణిజ్య అసమాతనలను కూడా తుడిచిపెట్టాల్సిన అవసరం వుందని అన్నారు. తాజాగా తాను తీసుకున్న చర్యల వల్ల తలెత్తే ద్రవ్యోల్బణం గురించి వివరణ ఇస్తూ, స్వల్ప కాల వ్యవధిలో మనకు కొంత బాధ వుండొచ్చు, కానీ ప్రజలు దాన్ని అర్ధం చేసుకుంటారు, కానీ, దీర్ఘకాలంలో అమెరికాను దాదాపు ప్రపంచంలోని ప్రతీ దేశమూ మోసగించిందని ఆయన వ్యాఖ్యానించారు.

మెక్సికోకు ఊరట.. సుంకాల విధింపు తాత్కాలికంగా నిలిపివేత

వాషింగ్టన్ : మెక్సికో, కెనడాలతోపాటు చైనాపైనా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల కొరడా ఝళిపించిన విషయం తెలిసిందే. అయితే, ఈ విషయంలో మెక్సికోకు ప్రస్తుతానికి తాత్కాలికంగా భారీ ఊరట లభించింది. మెక్సికోపై సుంకాల విధింపును నెల రోజులపాటు నిలిపివేయనున్నట్లు ట్రంప్ తెలిపారు. ఆ దేశ అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్‌తో స్నేహపూర్వక ఫోన్ కాల్ చర్చల్లో ఈ మేరకు అంగీకారానికి వచ్చినట్లు చెప్పారు. షీన్‌బామ్ సైతం ఇదే విషయాన్ని 'ఎక్స్' వేదికగా ప్రకటించారు.

మెక్సికో నుంచి అమెరికాకు మాదకద్రవ్యాలు.. ముఖ్యంగా ఫెంటానిల్ అక్రమ రవాణా, అక్రమ వలసదారుల చొరబాట్లను కట్టడి చేసేందుకు వెంటనే 10 వేల మంది సైన్యాన్ని ఉత్తర సరిహద్దుకు తరలించనున్నట్లు షీన్‌బామ్ తెలిపారు. అమెరికా సైతం మెక్సికోకు ఆయుధాల అక్రమ రవాణా నిరోధానికి కట్టుబడి ఉన్నట్లు వెల్లడించిందన్నారు. తమ దేశంపై సుంకాల విధింపు నెలరోజుల కాలానికి నిలిచిపోయిందని, ఈ సమయంలో ఇరుపక్షాల ప్రతినిధులు వాణిజ్యం, భద్రత తదితర అంశాలపై చర్చలు నిర్వహిస్తారని వెల్లడించారు.

యుఎస్ ఎయిడ్ సంస్థకు తాళాలు

- సిబ్బందిని బయటే వుండాల్సిందిగా ఆదేశాలు
- అదో నేర సంస్థ అంటూ మస్క్ వ్యాఖ్యలు

వాషింగ్టన్ : అంతర్జాతీయ అభివృద్ధికి సాయమందించే సంస్థ యుఎస్‌ఎయిడ్ సిబ్బందిని వాషింగ్టన్‌లోని ప్రధాన కార్యాలయానికి వెలుపల వుండా ల్సిందిగా సోమవారం ఆదేశాలు జారీ అయ్యాయి. ఆ మేరకు వారికి నోటీసులు అందచేశారు. సంస్థను మూసివేసేం దుకు అధ్యక్షుడు ట్రంప్ అంగీకరించారని ఎలాన్ మస్క్ ప్రకటించారు. ఆ తర్వాత ఈ పరిణామాలు చోటు చేసుకున్నాయి. సంస్థలోని కంప్యూటర్ వ్యవస్థలకు దూరంగా వుండాల్సిందిగా రాత్రికి రాత్రి 600మంది ఉద్యోగులకు ఆదేశాలు వెళ్ళాయని సంస్థలోని సిబ్బంది చెప్పారు. ఇంకా కంప్యూటర్లపై పనిచేస్తున్న వారికి ఇ మెయిల్స్ అందాయి. సంస్థ నాయకత్వం ఆదేశాల మేరకు ప్రధాన కార్యాలయం భవనాన్ని సోమవారం నుండి మూసివేస్తున్నట్లు ప్రకటించారు. ఆరు దశాబ్దాలుగా సాగుతున్న యుఎస్ ఎయిడ్ అండ్ డెవలప్‌మెంట్ సంస్థను మూసివేయడానికి ట్రంప్ అంగీకరించారంటూ సోమవారం తెల్లవారు జామున మస్క్ ప్రకటించారు. ఆ వెంటనే ఈ పరిణామాలన్నీ చోటు చేసుకున్నాయి.

సంస్థకు సంబంధించిన రహస్య సమాచారం, పత్రాలను మస్క్ తనిఖీ బృందాలకు అప్పగించడానికి ఇద్దరు సెక్యూరిటీ చీఫ్‌లు నిరాకరించడంతో వారిద్దరిని ప్రభుత్వం శలవుపై పంపింది. ఆ నేపథ్యంలో మస్క్ వ్యాఖ్యలు వెలువడ్డాయి. యుఎస్‌ఎయిడ్ సంస్థ ఒక నేర సంస్థ ఇక దాన్ని తొలగించాల్సిన సమయం ఆసన్నమైందని మస్క్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. ట్రంప్ అధికారంలోకి వచ్చిన వెంటనే జారీ చేసిన ఆదేశాల మేరకు ప్రపంచవ్యాప్తంగా అమెరికా అందించే సహాయ కార్యకలాపాలకు కొత్తగా నిధులు అందించడాన్ని అమెరికా విదేశాంగ శాఖ స్తంభింపచేసింది. అమెరికా విధానాలకు అనుగుణంగా విదేశాలకు చేసే సాయం వుంటోందా లేదా అని సమీక్షలు జరుపుతున్న తరుణంలో ఈ చర్యలు, వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

మణిపూర్ సిఎం బీరెన్‌సింగ్‌కు షాక్

- ఆడియో క్లిప్స్‌లోని ఉన్నది ఆయన గొంతే
- సుప్రీంకోర్టుకు 'ట్రూత్ ల్యాబ్' నివేదిక

న్యూఢిల్లీ : మణిపూర్ ముఖ్యమంత్రి బీరెన్‌సింగ్‌కు షాక్ తగిలింది. రాష్ట్రంలో కొనసాగుతున్న హింసాకాండలో ఆయన పాత్రకు సంబంధించి కొన్ని ఆడియో క్లిప్స్ ఇప్పటికే బయటకు వచ్చాయి. హింసను ప్రేరేపించేలా ఆయన మాట్లాడారని విమర్శలు ఉన్నాయి. ఈ ఆడియో క్లిప్స్‌లో ఉన్నది బీరెన్ సింగ్ స్వరమేనని ట్రూత్ ల్యాబ్ నివేదిక పేర్కొంది. క్లిప్స్‌లోని స్వరంతో బీరెన్ సింగ్ స్వర నమూనాలు 93 శాతం మ్యాచ్ అయ్యాయని ప్రయివేటు ఫోరెన్సిక్ ల్యాబోరేటరీ అయిన ట్రూత్ ల్యాబ్ నివేదిక వివరించింది. దీంతో ఆ రెండూ ఒకే గొంతు అనటానికి 'అధిక అవకాశం' ఉన్నదని పేర్కొన్నది. ఈ మేరకు దీనికి సంబంధించి సుప్రీంకోర్టుకు నివేదిక అందింది. జ్యుడిషియల్ కమిషన్‌కు సమర్పించిన క్లిప్‌లలో బీరెన్‌సింగ్‌కు చెందినదిగా చెప్పబడుతున్న గొంతు ప్రామాణికతను ధృవీకరించటానికి ఈ ప్రయివేటు ల్యాబ్ పని చేసింది. బీరెన్‌సింగ్‌కు చెందిన అధికారిక ప్రాంతాల నుంచే తాము వీటిని రికార్డు చేసినట్టు ఆడియో రికార్డింగ్‌లను అందించినవారు తెలిపారు. దీనికి సంబంధించి ఒక కాపీని మణిపూర్ హింసాకాండపై ఏర్పాటైన జ్యుడిషియల్ కమిషన్ చైర్‌పర్సన్ రిటైర్డ్ జస్టిస్ అజయ్ లంబాకు అందించామని చెప్పారు. ఈ కమిటీని కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ గతేడాది మే, 3న ఏర్పాటు చేసింది. దీని తర్వాతే, ఆడియో టేప్ విషయంలో కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తును కోరుతూ కుకీ ఆర్గనైజేషన్ ఫర్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ (కేఓహెచ్‌యూఆర్) సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీంతో ఆడియో టేప్‌లోని గొంతు ప్రామాణికతను వెరిఫై చేసి, కోర్టుకు నివేదిక సమర్పించాలని గతేడాది నవంబర్ 8న పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు అప్పటి ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) డి.వై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం పిటిషనర్‌ను ఆదేశించింది.

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పిటిషనర్ తరఫున న్యాయవాది అయిన ప్రశాంత్ భూషన్ ట్రూత్ ల్యాబ్ సేవలను కోరారు. దీంతో ట్రూత్ ల్యాబ్ సర్టిఫికేషన్ నివేదిక కాపీని అటాచ్ చేస్తూ ప్రశాంత్ భూషన్ గతనెల 22న సుప్రీంకోర్టులో సప్లిమెంటరీ అఫిడవిట్‌ను దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించిన విచారణను కోర్టు సోమవారం చేపట్టింది. ఈ విచారణలో ఆడియో టేప్‌ను ప్రభుత్వానికి చెందిన సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ (సీఎఫ్ఎస్ఎల్) ద్వారా వెరిఫై చేయించటానికి మూడువారాల సమయం కావాలని మణిపూర్, కేంద్ర ప్రభుత్వాల తరఫున కోర్టు ముందు హాజరైన సొలిసిటర్ జనరల్(ఎస్‌జీ) మెహతా న్యాయస్థానాన్ని కోరారు. ఇందుకు సీజేఐ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌లు ఓకే చెప్పారు. సీఎఫ్ఎస్ఎల్ రిపోర్టును మూడువారాల్లోగా సమర్పించాలని ఆదేశించారు. తదుపరి విచారణను మార్చి 24కు వాయిదా వేశారు.

వెల్లివిరిసిన మత సామరస్యం

- కుంభమేళాలో ముస్లింల సేవలు

ప్రయాగ్‌రాజ్ : దేశంలో కుల, మత రాజకీయాలు పెట్రేగుతున్న వేళ.. ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న కుంభమేళాలో మత సామరస్యం వెల్లివిరిస్తోంది. పుణ్య స్నానాల కోసం కోట్లాది మంది ప్రయాగ్‌రాజ్‌కు తరలివస్తుండగా అక్కడి యోగి సర్కార్ ఏర్పాటు చేసిన(మరుగుదొడ్లు, ఇతర) సహాయక కార్యక్రమాలు ఆశించిన మేర సరిపోవడం లేదు. దీంతో ఇది ప్రభుత్వానికి కత్తిమీద సాములా మారింది. ఇలాంటి సమయంలో అక్కడి ముస్లింలు ముందుకొచ్చి సాయమందిస్తున్నారు.

సుదూర ప్రాంతాలనుంచి కుంభమేళాకు వచ్చిన వారికి తాగునీరు, కాలకృత్యాలు తీర్చుకోవటం పెద్ద సమస్యగా మారింది. ఇక మహిళల అవస్థలైతే చెప్పలేనివి. ఇవన్నీ గుర్తించిన ప్రయాగ్‌రాజ్‌లోని ముస్లింలు.. తామున్నామంటూ ముందుకొచ్చారు. తమ వంతు సహాయ సహకారాలందిస్తున్నారు. సాధారణంగా హిందూ ఆలయాల్లో ముస్లింలను అనుమతించరు. కానీ ఇక్కడ సీన్ మరోలా ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద మతపరమైన కార్యక్రమం జరుగుతుంటే.. సర్కారు అందించే సేవలు మాత్రం అంతంతగానే ఉండడంతో ముస్లింలు .. మసీదుల్లో, తమ ఇళ్లలో హిందు భక్తులకు ఆశ్రయమిస్తున్నారు. శీతాకాలం కావటం... మంచుకురుస్తుండడంతో పిల్లలు, మహిళలు వణికిపోతున్నారు. కాస్తంతా చోటు దొరికితే చాలు అనుకుంటున్న వారికి, తమ స్థోమతకు తగ్గట్టు ముస్లింలు వసతి సౌకర్యం కల్పించడంతో పాటు భోజనాలు, దుప్పట్లు, కంబలి ఇలా ఏది ఉంటే అది ఇచ్చి మానవత్వాన్ని చాటుకుంటున్నారు. దేశమంతటా మతరాజకీయాల చిచ్చు పెరుగుతున్న సమయంలో మాకు ఇంతలా సేవలందిస్తారని ఊహించలేదని పలువురు పేర్కొనటం గమనార్హం. అక్కడ ముస్లింలు అందిస్తున్న ఈ సేవలను స్థానిక కార్పొరేట్ మీడియా మరుగునబెడితే..బిబిసి, ఇతర అంతర్జాతీయ మీడియా హైలెట్ చేయటం విశేషం.

ఉత్తర సిరియాలో కారు బాంబు పేలుడు

- 15మంది మృతి, మరో 15మందికి గాయాలు

డమాస్కస్ : ఉత్తర సిరియాలోని మన్‌బిజ్ నగర శివార్లలో కారు బాంబు పేలిన ఘటనలో 15మంది మరణించగా, మరో 15 మంది గాయపడ్డారు. వ్యవసాయ కూలీలను తీసుకెళుతున్న వాహనానికి పక్కనే గల కారును బాంబులతో పేల్చివేయడంతో 14మంది మహిళలు, ఒక పురుషుడు మరణించారని స్థానిక పౌర రక్షణ దళాలు తెలిపాయి. మరో 15మంది మహిళలు గాయపడ్డారని, వారిలో కొందరి పరిస్థితి విషమంగా వుందని వెల్లడించాయి. అయితే ఈ దాడిలో 18మంది మహిళలు, ఒక పురుషుడు మరణించారని సిరియా మానవ హక్కుల పర్యవేక్షణా సంస్థ వెల్లడించింది. అలాగే, కేవలం నెల రోజుల వ్యవధిలో మన్‌జిబ్ నగరంలో ఇది ఏడవ కారు బాంబు పేలుడు ఘటన అని పౌర రక్షణ దళాల డిప్యూటీ డైరెక్టర్ మునీర్ ముస్తఫా తెలిపారు. ఇలా వరుస దాడులు జరుగుతుంటే సిరియాలో యుద్ధానంతరం చేపడుతున్న భద్రత, ఆర్థిక పునరుద్ధరణ కార్యకలాపాలు నిలిచిపోతాయని ఆయన హెచ్చరించారు. డిసెంబరులో అసద్ ప్రభుత్వం పడిపోయిన తర్వాత కూడా మన్‌జిబ్ నగరంలో హింస కొనసాగుతునే వుంది. శనివారం జరిగిన మరో కారు బాంబు పేలుడలో నలుగురు పౌరులు మరణించగా 9మంది గాయపడ్డారని అధికారులు తెలిపారు.

బెదిరింపులు..కిడ్నాపులు

మొదటి పేజీ తరువాయి

చేసుకుంది. వాయిదా పడిన చోట్ల మంగళవారం ఉదయం 11 గంటలకు ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని ఎన్నికల కమిషన్ సంబంధిత అధికారులను ఆదేశించింది. తిరుపతిలో 27 మంది వైసిపి కార్పొరేటర్లు బస్సులో వస్తుండగా ఎస్‌వి యూనివర్సిటీ రోడ్డులో టిడిపి కూటమి పార్టీకి చెందిన కొంతమంది బస్సును అడ్డగించి గాలి తీసేశారు. ఐదు మంది కార్పొరేటర్లను బలవంతంగా తీసుకువెళ్లారు. నిరసనగా తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, మేయర్ డాక్టర్ శిరీష సహా పలువురు వైసిపి కార్పొరేటర్లు ఎస్‌వి యూనివర్సిటీ సెనెట్ హాలు గేటు వద్ద ధర్నా చేయడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కొంతమంది ఇళ్లకు వెళ్లిపోవడంతో సెనెట్‌హాల్లో 22 మంది కార్పొరేటర్లు మాత్రమే మిగిలారు. 'కోరం' లేదని ఎన్నికలను మంగళవారం వాయిదా వేస్తున్నట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నగర పంచాయతీ చైర్మన్ పదవికి పోటీచేసిన అభ్యర్థి మల్లీశ్వరి ఇటీవల టిటిపిలో చేరారు. తాను ఇండిపెండెంట్ అభ్యర్థిగా చైర్మన్ పదవికి పోటీ చేస్తానని మల్లీశ్వరి చెప్పగా అందుకు సబ్‌కలెక్టర్ అంగీకరించలేదు. వైసిపి తరఫున మీకు బి-ఫారం వచ్చిందని, కావున ఇండిపెండెంట్‌గా పరిగణలోకి తీసుకోవడం జరగదని చెప్పారు. టిడిపి, జనసేన కౌన్సిలర్లు సమావేశం నుంచి బయటకు వెళ్లిపోవడంతో వాయిదా వేశారు. కాకినాడ జిల్లా తునిలో మున్సిపల్ కార్యాలయంలోకి కౌన్సిలర్లు వెళ్తుండగా టిడిపి నాయకులు అడ్డుకున్నారు. దీంతో ఇరువురు ఒకరిపై మరొకరు నినాదాలు చేసుకున్నారు. ఉద్రిక్తత పరిస్థితలు తలెత్తడంతో ఎన్నికను వాయిదా వేశారు. ఎన్‌టిఆర్ జిల్లా నందిగామ మున్సిపల్ చైర్మన్ పదవికి నలుగురు కౌన్సిలర్లు పోటీ పడుతుండడంతో ఆ పార్టీలో ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో ఎన్నికకు టిడిపి కౌన్సిలర్లు గైర్హాజరయ్యారు. దీంతో అధికారులు వాయిదా వేశారు. పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మున్సిపల్ వైస్‌చైర్మన్ ఎన్నికను టిడిపి నాయకులు అడ్డుకున్నారు. వైస్‌చైర్మన్ అభ్యర్థి ఉదయం 10 గంటల్లోపు ఫారం-బి లేదా ఫారం-ఎను రిటర్నింగ్ అధికారికి ఇవ్వాల్సి ఉంటుంది. 11 గంటలకు ఎన్నిక నిర్వహిస్తారు. అయితే నిర్ణీత సమయంలో ఎవరూ ఫారాలు ఇవ్వకపోవడంతో ఎన్నికను మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రకటించారు.

పరీక్షలే ప్రధానం... సృజనాత్మకత మృగ్యం

- కానరాని నైపుణ్యం, సమర్థత
- వేధిస్తున్న ఉపాధ్యాయుల కొరత
- ఎఎస్ఇఆర్ తాజా నివేదిక

న్యూఢిల్లీ : దేశంలో పాఠశాల విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పరీక్షలే ప్రధానంగా ఉన్నాయని, సృజనాత్మకత మృగ్య మయిందని యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్ (ఏఎస్ఈఆర్) వెల్లడించింది. అభ్యాసంలో, గణితంలో కనీసం ప్రాథమిక నైపుణ్యం కూడా లేదని నివేదిక విమర్శించింది. విద్యా వ్యవస్థను కోవిడ్ తీవ్రంగా దెబ్బతీసిందని, దాని నుండి ఇప్పటికీ అది కోలుకోలేదని తెలిపింది. దీర్ఘకాల లాక్‌డౌన్, డిజిటల్ అభ్యాసం...ఈ పరిణామాలు గడచిన దశాబ్ద కాలంలో సాధించిన పురోగతిని వెనక్కి తీసికెళ్లాయని విమర్శించింది. ఏఎస్ఈఆర్ తాజా నివేదిక గత వారం విడుదలైంది. పరిస్థితి ఇప్పుడిప్పుడే కుదుటపడుతోందని, తరగతి గదుల్లో విద్యా బోధన జరుగుతోందని ఆ నివేదిక తెలిపింది. అయితే లక్ష్యం వైపు ఇప్పుడే అడుగులు పడుతున్నాయని కూడా చెప్పింది.

పాఠ్యాంశాలకే పరిమితం

విద్యా బోధనలో రోజురోజుకూ సృజనాత్మకత పరిమితమవుతోంది. దేశంలోని చాలా మంది అధ్యాపకులు కేవలం పాఠ్యాంశాల బోధనకే పరిమితమవుతున్నారు. అసెస్‌మెంట్ల రూపకల్పనలో స్వతంత్రతను కోల్పోతున్నారు. విద్యార్థులను చదివించడం, పరీక్షలకు సంసిద్ధులను చేయడం వంటి పనులే కొనసాగుతున్నాయి తప్పించి తరగతి గదిని ఆవిష్కరణలు, మేధస్సుకు సానపెట్టే కేంద్రాలుగా మార్చలేకపోతున్నారు. పరీక్షలో అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పేలా ప్రతి విద్యార్థినీ తీర్చిదిద్దడమే అధ్యాపకుల పనిగా మారిపోయింది.

ఉపాధ్యాయుల కొరతతో పనిభారం

మౌలిక అభ్యాస వ్యవస్థకు కీలకమైన ప్రైమరీ, ప్రీ ప్రైమరీ క్లాసులను బోధించే ఉపాధ్యాయులు తగిన సంఖ్యలో లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది. ఒకవేళ ఉన్నా వారిలో నైపుణ్యం కొరవడుతోంది. దీనికితోడు తగినంత గౌరవం, వేతనం కూడా ఉండదు. పరిమిత వనరులతోనే విద్యార్థులను ప్రోత్సహిస్తూ, వారిలో నైపుణ్యాన్ని వృద్ధి చేస్తున్న అధ్యాపకులు లేకపోలేదు. ప్రస్తుతం దేశంలో ప్రతి 27 మంది విద్యార్థులకు ఓ ఉపాధ్యాయుడో లేదా ఉపాధ్యాయురాలో ఉన్నారు. అయితే ఇందులోనూ ప్రాంతీయ అసమానతలు ఉన్నాయి. ఉదాహరణకు బీహార్‌లో 60 మంది ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఒకే అధ్యాపకుడు బోధిస్తున్నారు. కేవలం ఒకే అధ్యాపకుడితో నెట్టుకొస్తున్న (ఏకోపాధ్యాయ) పాఠశాలలు దేశంలో 1.2 లక్షలు ఉన్నాయి. దీంతో వారిపై పని భారం పెరుగుతోంది. పైగా పరిపాలనా సంబంధమైన బాధ్యతలు కూడా నెరవేర్చాల్సి వస్తోంది. చాలా మంది ఉపాధ్యాయులకు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచడానికి సమయం కూడా దొరకడం లేదు.

పెరుగుతున్న ఎస్సీ, ఎస్టీల ప్రవేశాలు

అయితే ఇక్కడ సంతోషించాల్సిన విషయం ఒకటుంది. విద్యా వ్యవస్థలో భిన్నత్వం స్పష్టంగా కన్పిస్తోంది. ఉన్నత విద్యపై జరిపిన అఖిల భారత సర్వే (ఏఐఎస్‌హెచ్‌ఈ) తాజా నివేదిక ప్రకారం 2015-2021 మధ్యకాలంలో పాఠశాలల్లో ప్రవేశం పొందుతున్న ఎస్సీల సంఖ్య 44 శాతం, ఎస్టీల సంఖ్య 66 శాతం పెరిగింది. నేడు తరగతి గదిలో వివిధ నేపథ్యాల నుండి వచ్చిన విద్యార్థులు కన్పిస్తుండడం విశేషం. వారి జీవిత అనుభవాలు కూడా సహజంగానే భిన్నంగా ఉంటాయి. అలాంటప్పుడు అనేక మంది విద్యార్థులకు వ్యక్తిగత పాఠాల ప్రణాళికలు అవసరమవుతాయి.

లోపిస్తున్న శిక్షణ, సమర్థత

నేడు అధ్యాపకులలో చాలా మందికి ప్రత్యేక శిక్షణ లేదు. అట్టడుగు వర్గాల నుండి వచ్చిన విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ కనబరచి వారి అవసరాలు తీర్చేందుకు కావాల్సిన వనరులూ లేవు. సాంస్కృతిక విభేదాలను సున్నితంగా పరిష్కరించే సమర్థత కూడా లేదు. ఇటీవలి సంవత్సరాలలో అనేక దురదృష్టకర ఘటనలు చోటుచేసుకున్నాయి. ఉపాధ్యాయులు పక్షపాత ధోరణులకు అతీతులేమీ కారని అవి నిరూపించాయి.

అధ్యాపకుల కోసం విద్యా కేంద్రాలు

అధ్యాపక శిక్షణా సంస్థల ఏర్పాటుకు పెట్టుబడులు పెంచాలని 2012లోనే జస్టిస్ జేఎస్ వర్మ కమిషన్ సిఫారసు చేసింది. ఉపాధ్యాయ విద్యను రూపొందించి, పర్యవేక్షించేందుకు వీలుగా జాతీయ సంస్థలను ఏర్పాటు చేయాలని కూడా సూచించింది. ఏదేమైనా అనేక మంది అధ్యాపకులు సంక్లిష్టమైన పరిస్థితులలో సైతం విధులు నిర్వర్తిస్తూనే ఉన్నారు. విధాన నిర్ణేతలు చేయాల్సింది ఏమిటంటే వారి పని పరిస్థితులను మెరుగుపరచడం. సరైన వనరులు, శిక్షణ కల్పించడం, ఎందుకంటే దేశ భవిష్యత్తుకు అధ్యాపకులే కీలకం కనుక.

ఉక్కును ప్రయివేటీకరించే కుట్రలు మానుకోవాలి

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి-ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ స్టీల్‌ప్లాంట్ విషయంలో కేంద్ర ప్రభుత్వం కుట్రలను మానుకోవాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి 1453వ రోజుకు చేరాయి. ఈ దీక్షలో స్టీల్‌ప్లాంట్ వివిధ విభాగాలకు చెందిన సిఐటియు కార్మికులు కూర్చున్నారు. ఈ సందర్భంగా సిఐటియు సీనియర్ నాయకులు ఎన్.రామారావు, డిసిహెచ్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ఒకవైపు స్టీల్‌ప్లాంటును కాపాడతామని చెబుతూనే మరోవైపు ప్రయివేటీకరించడానికి కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను రక్షిస్తున్న సిఐఎస్ఎఫ్ విభాగ బాధ్యతలను తప్పించడమే దీనికి తొలిమెట్టు అవుతుందన్నారు. కుట్రపూరితంగా జరుగుతున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

విద్యార్థుల ప్రయోజనాలే లక్ష్యం

- విద్యాశాఖ మంత్రి నారా లోకేష్
- ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలతో విడివిడిగా భేటీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యార్థుల ప్రయోజనాలే లక్ష్యంగా ఉన్నత విద్యా వ్యవస్థలో ప్రక్షాళన చేపడతామని విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఎపి ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలల యాజమాన్యం అసోసియేషన్, ఎపి ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్య అసోసియేషన్‌లతో ఉండవల్లిలోని తన నివాసంలో సోమవారం విడివిడిగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా విద్యా వ్యవస్థ నిర్వీర్యమైందన్నారు. ప్రాథమిక స్థాయి నుంచే పరివర్తన తేవాలన్నది తమ లక్ష్యమని చెప్పారు. ఇంటర్మీడియట్ విద్యలో పదేళ్ల నుంచి సంస్కరణలు అమలు చేయలేదన్నారు. అన్ని విద్యాసంస్థల్లో గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో పెరగాలన్నారు. నైతిక విలువలతో కూడిన సంస్కరణలు తేవాలన్నది తమ ఉద్దేశమని చెప్పారు. సంస్కరణల అమలు చేసే క్రమంలో తప్పులు దొర్లితే సరిదిద్దుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఏకపక్ష నిర్ణయాలు ఉండవని, చర్చలు, సంప్రదింపులు ద్వారానే విధానపరమైన నిర్ణయం తీసుకుంటామని వివరించారు.

ఈ ఏడాది ఆర్‌టిఎఫ్ స్కాలర్‌షిప్‌లకు సంబంధించి తొలి విడతలో రూ.788 కోట్లకు గానూ రూ.571.96 కోట్లు విడుదల చేశామని తెలిపారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్, ఆర్‌అండ్‌డి, ఇన్నోవేషన్‌పై దృష్టి సారించాలని సూచించారు. ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్లేస్‌మెంట్స్ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ ద్వారా ప్రభుత్వానికి తెలియజేయాలని కోరారు. ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్యాల విజ్ఞప్తి మేరకు డిగ్రీ కళాశాలలకు ఐదేళ్ల అఫ్లియేషన్ విధానాన్ని తీసుకురావాలని డిగ్రీ కళాశాలల యాజమాన్యానికి అసోసియేషన్ విజ్ఞప్తి చేయగా, అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఇంజినీరింగ్ కళాశాలల అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు ఎప్పటికప్పుడు కేలండర్ ప్రకారం విడుదల చేయాలని కోరారు. ప్రస్తుతం అమల్లో ఉన్న ఫీజులను పెంచాలన్నారు. విద్యార్థులకు ప్లేస్‌మెంట్లు కల్పించే అంశం ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, పి అశోక్‌బాబు, వేపాడ చిరంజీవి, ఇంజినీరింగ్ అసోసియేషన్ అధ్యక్షులు వాసిరెడ్డి విద్యాసాగర్, చైతన్యరాజు, కె సుబ్బారావు, డిగ్రీ కళాశాలల అసోసియేషన్ ప్రతినిధులు శ్యామ్‌ప్రసాద్, గంటా వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇక రాష్ట్ర లెక్కలపై దృష్టి

- శాఖల డిమాండ్లపై స్క్రూటినీ
- కేంద్ర గ్రాంట్లపై ఆర్థికశాఖ అధ్యయనం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

కేంద్రం నుంచి ఎంత నిధులు వస్తాయో తేలినందున ఇక రాష్ట్ర బడ్జెట్‌పై ఆర్థికశాఖ దృష్టి సారిస్తోంది. ఇప్పటికే రెండుసార్లు అంతర్గత సమావేశాలతో చర్చలు నిర్వహించిన ఆర్థికశాఖ అధికారులు ఇప్పుడు ప్రతిపాదనలను స్క్రూట్నీ చేసే పనిలో పడ్డారు. దాదాపు రూ.4 లక్షల కోట్ల వరకు వచ్చిన ప్రతిపాదనలను కుదించే అన్ని మార్గాలనూ ఆర్థికశాఖ అన్వేషిస్తోంది. కేంద్ర ప్రభుత్వం శనివారం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌లో రాష్ట్రానికి రానున్న నిధులపై రాష్ట్ర ఆర్థికశాఖ ఒక అంచనాకు వచ్చింది. కేంద్రం నుంచి ఈ ఏడాదిలో దాదాపు రూ.41 వేల కోట్ల వరకు నిధులు వస్తాయని గుర్తించింది. అన్ని శాఖల నుంచి ఈ మేరకు వివరాలు కూడా సేకరించింది. దీంతో రాష్ట్ర బడ్జెట్‌లో ఏయే శాఖలకు ఎంత కేటాయింపులు చేయాల్సి ఉంటుందన్న దానిపై అధికారులు అధ్యయనం ప్రారంభించారు. అలాగే గతేడాది కేంద్రం ఎంత కేటాయింపులు చేసింది, అందులో ఇప్పటివరకు ఎంత నిధులు వచ్చాయన్నది కూడా వివరాలు సిద్ధం చేసుకుంటున్నారు. అయితే అనుకున్న నిధుల కన్నా కేంద్రం నుంచి తక్కువగా నిధులు రావడాన్ని ఆర్థికశాఖ గుర్తించింది. రూ.33 వేలకోట్ల వరకు వస్తాయని అంచనా వేయగా, ఇప్పటి వరకు రూ.11 వేలకోట్లు మాత్రమే వచ్చాయి. ఆర్థిక సంవత్సరం చివరకు మరో రూ.10 వేల కోట్లు వస్తాయని భావిస్తున్నారు. ఈ గణాంకాల నేపథ్యంలోనే కొత్త బడ్జెట్ రూపకల్పన కూడా ఉంటుందని ఆర్థికశాఖ అధికారులు చెబుతున్నారు. శాఖలవారీ కేంద్రం నుంచి వచ్చే నిధులు, అందుకు జతగా రాష్ట్రం కేటాయించాల్సిన నిధులపై సోమవారం కూడా విస్తృత చర్చ జరిగినట్లు తెలిసింది. వైద్య, కుటుంబ సంక్షేమం, విద్య, పట్టణాభివృద్ధి, నీటిపారుదల, గృహ నిర్మాణం, పంచాయతీరాజ్ వంటి కీలక శాఖలకు కేటాయించాల్సిన నిధులపైనే ఈ చర్చ జరిగినట్లు సమాచారం. అది కూడా 2024-25 ఆర్థిక సంవత్సరం మాదిరిగానే కేటాయింపుల కన్నా విడుదల ఎంతవరకు తగ్గే పరిస్థితి ఉంటుందన్న కోణం కూడా సమాలోచనలు చేస్తున్నట్లు ఆర్థికశాఖ వర్గాలు చెబుతున్నారు. అలాగే కేంద్రం నుంచి పెద్దగా నిధులు రాని ఇతర శాఖలకు సాధారణంగానే నిధులు కేటాయిస్తూనే కేంద్ర ప్రాయోజిత పథకాలకు వచ్చే నిధులు... శాఖలకు ప్రత్యేకంగా కేటాయింపులు చేయాలని యోచిస్తున్నట్లు తెలిసింది. ఇలాంటి శాఖలతోనే ఆర్థికశాఖ ప్రత్యేకంగా చర్చిస్తున్నట్లు తెలుస్తోంది.

కాల్‌మనీ ఒత్తిళ్లతో ఆత్మహత్య

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ (గుంటూరు జిల్లా)

కాల్‌మనీ వ్యాపారుల ఒత్తిళ్లు తాళలేక ఆత్మహత్యాయత్నం చేసిన కూరగాయల వ్యాపారి సోమవారం మృతి చెందారు. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు... గుంటూరు జిల్లా తాడేపల్లిలోని ఉండవల్లికి చెందిన యంద్రపల్లి ఆంజనేయులు (38) తన వ్యాపారం నిమిత్తం నలుగురి వద్ద రూ.30 లక్షల వరకు అప్పు చేశారు. వీటి మీద వడ్డీలు చెల్లిస్తున్నా ఇంకా చెల్లించాలంటూ వడ్డీ వ్యాపారులు ఒత్తిడి చేస్తుండడంతో వేధింపులు తాళలేక ఐదు రోజుల కిందట ఆంజనేయులు సెల్ఫీ వీడియో విడుదల చేశారు. అనంతరం పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నం చేశారు. గమనించిన కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించారు. ఈ క్రమంలో ఆయన చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'ఫీజు పోరు' మార్చి 12కు వాయిదా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం వైసిపి తలపెట్టిన 'ఫీజు ఫోరు'ను ఈ నెల 5వ తేదీ నుంచి మార్చి 12వ తేదీకి వాయిదా వేసినట్లు ఆ పార్టీ పేర్కొంది. రాష్ట్రంలో మెజార్టీ జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సోమవారం ప్రకటనలో పేర్కొంది. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున 'ఫీజు ఫోరు' కార్యక్రమానికి అనుమతి ఇవ్వాలని ఎన్నికల సంఘాన్ని కోరినా, ఎటువంటి స్పందన రాలేదని తెలిపింది. దీంతో మార్చి 12వ తేదీన ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది.

కృష్ణా-గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక నోటిఫికేషన్ విడుదల

ప్రజాశక్తి-గుంటూరు

ఉమ్మడి కృష్ణా - గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నిక నోటిఫికేషన్ సోమవారం విడుదలైంది. గుంటూరు, పల్నాడు, బాపట్ల, కృష్ణా, ఎన్‌టిఆర్, ఏలూరు జిల్లాల పరిధిలోని నియోజకవర్గానికి రిటర్నింగ్ అధికారి, గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి నోటిఫికేషన్ విడుదల చేశారు. ఫిబ్రవరి 27వ తేదీ ఉదయం 8 నుండి సాయంత్రం 4 గంటల వరకూ పోలింగ్ నిర్వహించనున్నారు. వచ్చే నెల 3న ఓట్ల లెక్కింపు చేపడతారు. ఈ నెల 10వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 11న నామినేషన్ల పరిశీలన, 13 వరకు ఉపసంహరణ గడువు ఉంటుంది. నోటిఫికేషన్ విడుదల చేయడంతోపాటు కలెక్టరేట్‌లో నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. మొదటి రోజు ఒక నామినేషన్ దాఖలైంది. పల్నాడు జిల్లా గురజాల మండలం, గంగవరానికి చెందిన నేషనల్ నవక్రాంతి పార్టీ అధ్యక్షులు కనకం శ్రీనివాసరావు నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు.

విశాఖ డెయిరీ పాల సేకరణ ధరను పెంచాలి

- విజయనగరం, శ్రీకాకుళంలో పాడి రైతుల ఆందోళన

ప్రజాశక్తి-యంత్రాంగం

విజయనగరం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న పాలరైతులు, నాయకులు

విశాఖ డెయిరీ పాల సేకరణ ధరను తగ్గించడాన్ని నిరసిస్తూ విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో పాల రైతు సంఘం ఆధ్వర్యంలో పాడి రైతులు సోమవారం ఆందోళన చేపట్టారు. యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తగ్గించిన పాల సేకరణ ధరను తక్షణమే పెంచాలని, ఏడాదికి మూడుసార్లు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విజయనగరం కలెక్టరేట్ ఎదుట ధర్నాలో ఎపి పాల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి.రాంబాబు మాట్లాడుతూ.. డెయిరీ నుంచి ఉత్పత్తి అయ్యే పాల సంబంధిత పదార్థాల ధరలు పెరుగుతుంటే, పాలు పోసే రైతుకు ఇచ్చే ధర తగ్గించడం సరికాదన్నారు.

డెయిరీ యాజమాన్యం ఆవు పాలు సేకరణ 10 శాతం తగ్గించిందని, అంతకుమునుపే నవంబర్‌లో సేకరణ ధర లీటరుకు రూ.4 తగ్గించిందని తెలిపారు. పాల రైతులను నష్టపరుస్తూ రైతులను నిండా ముంచుతోందన్నారు. పెరిగిన పశు పోషణ ఖర్చుల భారం రైతు భరిస్తూ సెంటర్‌కు పాలు పోస్తున్న రైతులకు న్యాయమైన ధర అందించాల్సిన బాధ్యతను విస్మరించి డెయిరీ యాజమాన్యం సహకార రంగం స్ఫూర్తికి భిన్నంగా నడుస్తోందని విమర్శించారు. విశాఖ డెయిరీ నేడు స్వార్థపరుల అక్రమాలకు అడ్డాగా మారిందన్నారు. సుదీర్ఘకాలం డెయిరీ యాజమాన్యం బాధ్యతల్లో ఉన్న ఆడారి కుటుంబం తనకు ఉన్న మంది బలంతో సహకార రంగాన్ని వీడి కంపెనీ చట్టంలోకి డెయిరీని మార్చుకున్నారన్నారు.

దీంతో ప్రభుత్వం పర్యవేక్షణ నుండి తప్పించుకొని అవినీతికి శ్రీకారం చుట్టి డెయిరీ ఆస్తులను లూటీ చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం విశాఖ డెయిరీపై వేసిన కమిటీ విచారణను వేగవంతం చేసి దోషులను శిక్షించాలని, డెయిరీ ఆస్తులను కాపాడాలని కోరారు. డెయిరీని కంపెనీ చట్టం నుండి సహకార చట్టంలోకి మార్చాలని డిమాండ్ చేశారు.

శ్రీకాకుళం కలెక్టరేట్ ఎదుట ధర్నాలో ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పొందూరు చంద్రరావు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెలమల రమణ, పోలాకి ప్రసాదరావు, బగాది వాసు మాట్లాడుతూ.. డెయిరీ వ్యవహారంలో ప్రభుత్వం జోక్యం చేసుకొని పాల రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు.

ట్రంప్ చిచ్చులకు రూపాయి చిత్తు

- డాలర్ రూ.87.17
- చరిత్రలోనే రికార్డ్ కనిష్టం
- ఆందోళనేమీ లేదన్న ఆర్థిక శాఖ కార్యదర్శి

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చిచ్చులకు రూపాయి చిత్తడి అవుతోంది. స్టాక్ మార్కెట్లు కుప్పకూలుతున్నాయి. డాలర్‌తో రూపాయి మారకం విలువ రోజు రోజుకు అదోపాతాళానికి పడిపోతుంది. సోమవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ ఏకంగా 55 పైసలు క్షీణించి 87.17కు దిగజారి.. ఆల్‌టైం కనిష్ట స్థాయిని చవి చూసింది. కెనడా, మెక్సికోలపై 25 శాతం, చైనాపై 10 శాతం చొప్పున ట్రంప్ టారీఫ్‌ల పెంపు ప్రకటనతో భారత కరెన్సీ తీవ్ర ప్రభావితమయ్యింది. భారత్‌కు ట్రంప్ ప్రభుత్వం వ్యూహాత్మక భాగస్వామి అని గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి ప్రభుత్వ వర్గాలకు ట్రంప్ టారీఫ్‌ల చర్యలతో రూపాయి పతనం, మార్కెట్ల క్షీణతతోనైనా మేలుకొలుపు కావాలని నిపుణులు సూచిస్తున్నారు.

ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్చేంజీలో డాలర్‌తో రూపాయి విలువ 87 వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో ఏకంగా 87.29కి పడిపోయింది. తుదకు 55 పైసలు కోల్పోయి 87.17 వద్ద ముగిసింది. ఇది భారత రూపాయి చరిత్రలోనే అత్యంత పేలవమైన ప్రదర్శన. ఇంత జరుగుతున్నా భయపడాల్సిందేమీ లేదని ఆర్థిక శాఖ కార్యదర్శి తూహిన్ కాంత పాండే పేర్కొనడం గమనార్హం. శుక్రవారం సెషన్‌లో 86.62 వద్ద ముగిసింది.

భారత స్టాక్ మార్కెట్ల నుంచి భారీగా విదేశీ సంస్థాగత పెట్టుబడులు (ఎఫ్ఐఐ)లు తరలిపోవడానికి తోడు అమెరికా టారీఫ్‌ల భయాలు, డాలర్‌కు విలువ పెరగడం తదితర పరిణామాలు రూపాయి విలువను ఒత్తిడికి గురి చేశాయని నిపుణులు పేర్కొంటున్నారు. మరోవైపు ముడి చమురు బ్యారెల్ ధర 1.41 శాతం పెరిగి 76.74 వద్ద ముగిసింది. పరిస్థితులు ఇలాగే కొనసాగితే డాలరుతో రూపాయి విలువ 90కి చేరినా ఆశ్చర్యపోవాల్సిందేమీ లేదని నిపుణులు పేర్కొంటున్నారు. రూపాయి ప్రస్తుతం తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోందని, వచ్చే 6-8 వారాల పాటు ఇదే పరిస్థితి ఉండే అవకాశం ఉందని ఆర్‌బిఎల్ బ్యాంక్ ట్రెజరీ హెడ్ అన్షుల్ చెందక్ పేర్కొన్నారు.

దిగుమతులపై సుంకాలు పెంచలేం : ఆర్థిక శాఖ సెక్రటరీ

ట్రంప్ ప్రసంగాలు, చర్యలు, సుంకాలు, బెదిరింపుల పర్యవసానాలతో రూపాయి నేల చూపులు చూస్తోంటే ప్రధానీ మోడీ నోరు విప్పకపోవడం గమనార్హం. మరోవైపు ఆర్థిక శాఖ భయపడాల్సిందేమీ లేదంటూ మేకపోతు గంభీర్యాన్ని ప్రదర్శిస్తోంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ క్షీణించడంపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆర్థిక శాఖ కార్యదర్శి తుహిన్ కాంత పాండే అన్నారు. కరెన్సీ విలువ క్షీణతపై ఆర్‌బిఐ చూసుకుంటుందన్నారు. రూపాయి విలువ అనేది ఎవరూ నియంత్రించేది కాదన్నారు. దానికంటూ ఒక స్థిరమైన ధర అంటూ ఉండదన్నారు. విదేశీ మదుపర్ల నిధులు తరలిపోవడం ద్వారా రూపాయి విలువ పడిపోవడానికి ఓ కారణమన్నారు. చైనా, మెక్సికో, కెనడా దేశాలపై ట్రంప్ సుంకాల పెంపు పరిణామాల నేపథ్యంలో తుహిన్ కాంత పాండే స్పందించారు. భారత ప్రభుత్వం దిగుమతులపై సుంకాలు పెంచి ఎల్లప్పుడూ ఇండియన్ కంపెనీలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భావించొద్దని తుహిన్ కాంత పాండే అన్నారు. బడ్జెట్‌లో చాలా ఉత్పత్తులపై సుంకాలు తగ్గించామన్నారు.

నేడు రథసప్తమి

ప్రజాశక్తి - తిరుమల

తిరుమలలో రథసప్తమి వేడుకలు మంగళవారం వైభవంగా నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు వచ్చే యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని టిటిడి ఇఒ జె శ్యామలరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. తిరుమల శ్రీవారి ఆలయ మాఢ వీధుల్లో చేసిన ఏర్పాట్లను అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి ఆయన పరిశీలించారు. గ్యాలరీల్లో అన్న ప్రసాదం పంపిణీ, తాగునీరు, మరుగుదొడ్లు, షెడ్లు వంటి సౌకర్యాలను తనిఖీ చేశారు. పోలీసులు, విజిలెన్స్ సమన్వయంతో మాఢ వీధుల్లో ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. అనంతరం ఆలయ ఇఒ మీడియాతో మాట్లాడుతూ.. రథసప్తమి పర్వదినం సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. మంగళవారం ఉదయం నుండి రాత్రి వరకు ఏడు వాహనాలపై స్వామి వారిని తిరుమాడ వీధుల్లో ఊరేగిస్తామని తెలిపారు. ఈ ఉత్సవానికి రెండు నుండి మూడు లక్షల మంది యాత్రికులు వస్తారని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. వేసవి తాపం కలగకుండా షెడ్లు ఏర్పాటు చేశామని, మాడ వీధుల్లో ఉన్న యాత్రికులకు రాత్రి చంద్రప్రభ వాహన సేవ వరకు నిరంతరాయంగా అన్న ప్రసాదం పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఇన్ ఛార్జ్ సివిఎస్ఒ మణికంఠ, జిల్లా ఎస్‌పి హర్షవర్ధన్ రాజు, ఎఫ్ఎ అండ్ సిఎఒ బాలాజీ, సిఇ సత్య నారాయణ అధికారులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఉప ఎన్నికలు వాయిదా వేయాలి

- వైసిపి డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అప్రజాస్వామ్యకంగా జరుగుతున్న మున్సిపల్ ఉప ఎన్నికలను తక్షణమే వాయిదా వేయాలని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి డిమాండ్ చేశారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వివిధ మున్సిపల్ కార్పొరేషన్ల డిప్యూటీ మేయర్, మున్సిపల్ ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్ల ఎన్నికల్లో టిడిపి దౌర్జన్యాలపై ఎన్నికల కమిషన్ తక్షణం స్పందించాలని కోరారు. దాడులు, కిడ్నాప్‌లు, అరాచకాలకు తెలుగుదేశం పార్టీ తెగబడుతున్న నేపథ్యంలో ప్రజాస్వామ్యకంగా ఎన్నికల నిర్వహణ సాధ్యమా? అని ప్రశ్నించారు. అధికార పార్టీ నాయకులు వైసిపి కార్పొరేటర్లు, కౌన్సిలర్లను ప్రలోభపెట్టడం, లొంగని పక్షంలో భయపెట్టడం, అయినప్పటికీ మాట వినకపోతే దాడులు, కిడ్నాప్‌లకు తెగబడుతున్నారని అన్నారు. తిరుపతిలో వైసిపి కార్పొరేటర్ శేఖర్‌రెడ్డి ఇంటిపై బుల్డోజర్‌తో దాడి చేయించారన్నారు. మేయర్ శిరీష వాహనంపై కర్రలు, రాళ్లతో దాడి చేశారన్నారు. హిందుపూర్‌లో వైసిపి కౌన్సిలర్‌ను కిడ్నాప్ చేశారని పేర్కొన్నారు. పోలీసులు కేవలం ప్రేక్షక పాత్రకే పరిమితం అయ్యారని చెప్పారు. తిరుపతిలో అరాచకాలకు తెరలేపారని అన్నారు. మెజార్టీ లేని చోట్ల కూడా టిడిపి పోటీ చేసి దౌర్జన్యాలకు దిగినట్లు ఆరోపించారు.

తప్పుడు కథనాలపై కోర్టును ఆశ్రయించిన ఆరాధ్య బచ్చన్

న్యూఢిల్లీ : తన ఆరోగ్యంపై కొన్ని వెబ్‌సైట్‌లలో ప్రచురించిన తప్పుడు కథనాలను తొలగించేలా ఆదేశించాలని కోరుతూ ప్రముఖ బాలీవుడ్ దంపతులు ఐశ్వర్యరాయ్-అభిషేక్ బచ్చన్ కుమార్తె ఆరాధ్య బచ్చన్ మరోసారి ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. సోమవారం విచారణ జరిపిన న్యాయస్థానం గూగుల్‌కు నోటీసులిచ్చింది. కొన్ని వెబ్‌సైట్లు, సోషల్ మీడియా వేదికలు గతంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను పాటించకపోవడంతో ఆమె రెండోసారి పిటిషన్ వేశారు. ఆరాధ్య బచ్చన్ తీవ్ర అనారోగ్యంతో ఉన్నారని, 'ఇక లేరు' అంటూ కొన్ని యూట్యూబ్ ఛానళ్లు చేసున్న ప్రచారంపై ఆరాధ్య, ఆమె తండ్రి అభిషేక్ రెండేళ్ల క్రితం వ్యాజ్యం వేశారు. దానిపై విచారణ జరిపిన కోర్టు తీవ్రంగా స్పందించింది. ప్రతి చిన్నారిని గౌరవంగా చూడాలని, పిల్లల ఆరోగ్యానికి సంబంధించి తప్పుదోవ పట్టించే సమాచారం వ్యాప్తి చేయడాన్ని చట్టం సహించదని పేర్కొంది. ఆ వీడియోలను యూట్యూబ్ వేదిక నుంచి తొలగించాలని గతంలో గూగుల్‌ను ఆదేశించింది. ఇలాంటి వీడియోలు గూగుల్ దృష్టికి ఎప్పుడు తీసుకొచ్చినా.. వాటిని తొలగించాలని స్పష్టం చేసింది. ఇక తాజా పిటిషన్‌పై తదుపరి విచారణ మార్చి 17న జరగనుంది.

నిర్మాత కెపి చౌదరి ఆత్మహత్య

న్యూఢిల్లీ : సినీ నిర్మాత, డ్రగ్స్ కేసు నిందితుడు కెపి చౌదరి ఆత్మహత్య చేసుకున్నారు. గోవాలో ఆయన బలవన్మరణానికి పాల్పడ్డారు. గతంలో డ్రగ్స్ విక్రయిస్తున్నారని కెపి చౌదరిని పోలీసులు అరెస్టు చేశారు. ఆ కేసులో ప్రస్తుతం ఆయన బెయిల్‌పై ఉన్నారు. 'కబాలి' చిత్ర నిర్మాతల్లో ఒకరిగా ఉన్న కెపి చౌదరి.. పలు తెలుగు, తమిళ సినిమాలకు డిస్ట్రిబ్యూటర్‌గానూ వ్యవహరించారు. సర్దార్ గబ్బర్‌సింగ్, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, అర్జున్ సురవరం చిత్రాలకు డిస్ట్రిబ్యూటర్‌గా పనిచేశారు. కెపి చౌదరి మృతిపై పాల్వంచలో ఉన్న ఆయన తల్లికి పోలీసులు సమాచారం ఇచ్చారు.

మార్కెట్లకు 'టారిఫ్'ల బెంబేలు

- సెన్సెక్స్ 319 పాయింట్ల పతనం
- విశ్వాసాన్ని నింపలేని బడ్జెట్

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లలో మోడీ సర్కార్ బడ్జెట్ విశ్వాసాన్ని నింపలేకపోయింది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల పెంపు నిర్ణయం ప్రపంచ దేశాల మార్కెట్లను ఆందోళనకు గురి చేశాయి. ఎఫ్ఐఐలు తరలిపోవడం, డాలర్‌తో రూపాయి మారకం విలువ రికార్డ్ పతనాన్ని చవి చూడటం, వాణిజ్య యుద్ధ భయాలు తదితర కారణాల నేపథ్యంలోనే సోమవారం బిఎస్ఇ సెన్సెక్స్ 319.22 పాయింట్లు లేదా 0.41 శాతం పతనమై 77,186.74కు దిగజారింది. ఇంట్రాడేలో 77,260-76,756 మధ్య కదలాడింది. ఇంట్రాడేలో దాదాపు 700 పాయింట్లకు పైగా నష్టపోయింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ సైతం 121 పాయింట్ల నష్టంతో 23,361 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో ఎల్అండ్‌టి, టాటా మోటార్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఏషియన్ పెయింట్స్, ఐటిసి షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. మరోవైపు బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, భారతీ ఎయిర్‌టెల్, మారుతీ సుజుకీ షేర్లు అధిక లాభాలను నమోదు చేశాయి.

మోతీలాల్ ఓస్వాల్ కొత్త లోగో ఆవిష్కరణ

న్యూఢిల్లీ : మోతిలాల్ గ్రూపునకు చెందిన మోతిలాల్ ఓస్వాల్ ఫైనాన్సీయల్ సర్వీసెస్ కొత్త బ్రాండ్ లోగోను ఆవిష్కరించింది. దీంతో నూతన శకాన్ని ప్రారంభించనున్నట్లు ఆ సంస్థ పేర్కొంది. లోగోలోని ఆక్స్‌ఫర్డ్ నీలం రంగు చురుకైన ప్రొఫెషనలిజం, విలువైన వారసత్వం, కాలాతీత స్థిరత్వం, జాగ్రత్తగా పండించిన నైపుణ్యాన్ని తెలియజేస్తుందని ఎంఒఎస్ఎల్ గ్రూప్ ఎండి, సిఇఒ మోతీలాల్ ఓస్వాల్ పేర్కొన్నారు.

కియా సైరోస్ ఆవిష్కరణ

హైదరాబాద్ : కియా ఇండియా కొత్తగా కియా సైరోస్ కారును ఆవిష్కరించింది. దీని ఎక్స్‌షోరూం ధరల శ్రేణిని రూ.8.9-17.80 లక్షలుగా నిర్ణయించింది. ఈ ఎస్‌యువిని పలు అద్భుతమైన ఫీచర్లు, పవర్ ట్రైన్ ఆప్షన్లలో అందుబాటులోకి తెచ్చినట్లు ఆ కంపెనీ తెలిపింది. 1.0 లిటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్‌తో ఆవిష్కరించినట్లు పేర్కొంది. ఈ మోడల్‌లో 1.5 లీటర్ డీజిల్ ఇంజిన్ వర్షన్ కూడా లభిస్తుందని తెలిపింది.

చంద్రబాబు ప్రచారాన్ని తప్పుబట్టిన ఆప్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి సిద్ధాంతాలకు విరుద్ధంగా సిఎం చంద్రబాబు వ్యవహరిస్తున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ జోన్ సి కో-ఆర్డినేటర్ నేతి మహేశ్వరరావు అన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి కూటమిని గెలిపించాలని చంద్రబాబు ప్రచారం చేయడాన్ని సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తప్పుబట్టారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వనందుకు బిజెపికి మద్దతుగా నిలిచారా? అని ప్రశ్నించారు. ఇబ్బడిముబ్బడిగా అప్పులకు అనుమతినిచ్చి ఎపిని అప్పుల కుప్పగా మార్చారని, దేశ చరిత్రను పక్కదోవ పట్టిస్తున్నారని, రాష్ట్రాల్లో రాజకీయ వ్యవస్థను కేసులతో వెన్నుముక లేని వ్యవస్థగా బిజెపి నాయకులు మార్చారని ఆరోపించారు. న్యాయ వ్యవస్థ, సిబిఐ, ఇడి, ఇన్‌కం ట్యాక్స్ వ్యవస్థలను నిర్వీర్యం చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారన్నారు. పార్టీ వ్యవస్థాపకుడైన ఎన్‌టిఆర్ ఆశయాలను చంద్రబాబు ఖూనీ చేస్తున్నారని తెలిపారు.

చిట్టి చీమ గట్టి మేలు



ఒకరోజు ఏనుగు తీరికగా చెరుకు గడ తింటోంది. అటుగా వచ్చిన చీమ 'ఏనుగన్నా! బాగున్నావా?' అని అడిగింది ఆప్యాయంగా. 'ఆ ఆ.. ఎందుకు బాగుండను, నాకేంటి బలశాలిని. నువ్వు చీమవు, నా కాలి వేలు తగిలినా చచ్చే అల్ప ప్రాణివి. ఇంతకూ చెరుకు కోసమేగా నీ పలకరింపు. నా శరీరం లాగే నా గుండె కూడా విశాలమైంది. ఇంద తీసుకో' అంటూ తొండంతో ఓ చిన్న చెరుకు ముక్క విసిరింది ఏనుగు.

'నీది దొడ్డ మనసే. నేను చిట్టి చీమనే అయినా నా మనసు కూడా పెద్దదే. అవసరమైనప్పుడు నీకు గట్టి మేలు చేస్తాలే' అంది చీమ చెరుకు ముక్కను రుచి చూస్తూ.

'నువ్వు, నాకు.. సాయం.. ప్రగల్భాలకేం తక్కువ లేదు. స్థాయి మరిచి మాట్లాడకు. జాగ్రత్త' అని ఈసడింపుగా, కాసింత కోపంగా అంటూ అక్కడి నుంచి వెళ్ళిపోయింది ఏనుగు.

ఆ మాటలకు చీమ బాధపడుతూ 'ఎంత భారీ శరీరం ఉంటే మాత్రం అంత చులకనగా మాట్లాడాలా? చిన్న వారితో కూడా ఏదో ఒక సందర్భంలో అవసరం వస్తుందని ఏనుగుకు తెలిసినట్లు లేదు. ఎప్పటికైనా నా గొప్పతనమేంటో ఏనుగుకు తెలియజేస్తాను' అనుకుంది.

ఓ రోజు ఏనుగు కొలనుకు నీటి కోసం వెళ్ళింది. మాటువేసిన వేటగాడు ఒకడు ఏనుగుకేసి విషపు బాణం గురి పెట్టాడు. అంతలోనే అతడు 'అబ్బా!' అంటూ బాణం వదిలేసి కంటిని రుద్దుకున్నాడు. కంటిని గట్టిగా కుట్టిన చీమ, అతడి చేతి వూపుకు దూరంగా కొలను దగ్గరగా పడింది. వేటగాడి అరుపుకు ఏనుగు అప్రమత్తమై భయంకరంగా ఘీంకరించింది. 'పాడు చీమ సమయానికి కుట్టింది' అనుకుంటూ వేటగాడు పరుగో పరుగు. ఏనుగు చుట్టూ చూసింది. దాని చిన్ని కళ్ళకు చిట్టి చీమ వెంటనే కనిపించింది. విషయం అర్థమైంది.

'నువ్వేనా వేటగాడిని కుట్టింది?' అడిగింది ఏనుగు.

'అవును. నువ్వు నాకు చెరుకు ముక్క ఇచ్చిన రోజు, నీకు గట్టి మేలు చేస్తానని చెప్పాగా' అంది నవ్వుతూ.

'నువ్వెంత మంచిదానివి. ఆ రోజు నేనే గర్వంతో నిన్ను చిన్నబుచ్చాను. అయినా ఈరోజు నన్ను కాపాడావు. ఎక్కడికి వెళ్ళాలి? రా! 'నా మీద ఎక్కు' అంది ఏనుగు ప్రేమగా.

'అలాగే ఏనుగన్నా' అంటూ చీమ, ఏనుగు పైకి ఎక్కింది.

'నన్ను కుట్టవుగా' నవ్వుతూ అడిగింది ఏనుగు.

'ఛ ఛ ..చెడ్డ వాళ్ళను కుడతాను కానీ నిన్నెందుకు కుడతాను' అని చీమ కూడా నవ్వుతూ అంది.

– జె.శ్యామల, 99896 01113.

ఇంకోపదం రాయండి

పిల్లలూ, ఇక్కడ ఇచ్చిన పదాలకు సమాన అర్థం వచ్చే ఇంకో పదాలు రాయండి చూద్దాం.
ఉదాహరణ : రాజు-ఱేడు

చెరువు-
సముద్రం-
అడవి-
భూమి-
గాలి-
పంచదార-
పువ్వు-
ఫలం-

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ముఖ'చిత్రం'పై అందమైన సంతకం

అరసవిల్లి గిరిధర్ ... తెలుగు చిత్రకళా ప్రపంచంలో పరిచయం అక్కర్లేని పేరు. ఆయన డిజిటల్ గీతల మాంత్రికుడుగా పేరుపొందారు. అనేక పుస్తకాలకు ముఖచిత్రాలుగా ఆయన గీసిన బొమ్మలు, చెక్కిన అక్షరాలూ అదనపు ఆకర్షణను, అందాన్ని చేకూర్చుతున్నాయి. చిరు దరహాసంతో తన పని తాను నిశ్శబ్దంగా, ప్రశాంతంగా చేసుకుపోయే గిరిధర్ తెలుగు చిత్రకళకు ఒక వెలుగు దీపం. పలు పుస్తకాల ముఖచిత్రాలపై అందమైన సంతకం. మూడు దశాబ్దాలుగా చిత్ర కళలో సరికొత్త సృజనను ప్రదర్శిస్తూ, అందరూ మెచ్చే కళా ఖండాలకు ఊపిరి పోస్తున్నారు గిరిధర్. ఫోరం ఫర్ ఆర్టిస్ట్ సంస్థ బృందంలో సభ్యుడిగా ఉంటూ తన వంతుగా చిత్ర కళా ప్రపంచంలో శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు. ప్రముఖ సినీ పబ్లిసిటీ డిజైనర్, గిన్నిస్‌బుక్ రికార్డ్ ఈశ్వర్ ఆయన మావయ్యే.

కృష్ణా జిల్లా మచిలీపట్టణానికి చెందిన అరసవల్లి విశ్వనాథబాబు, రాధాదేవిల కుమారుడే గిరిధర్. 1973, ఫిబ్రవరి 4న జన్మించారు. ఆయన తండ్రి కమర్షియల్ డిజైన్ ఆర్టిస్ట్‌గా విజయవాడలో స్థిరపడ్డారు. మచిలీపట్నంలో చిలకలపూడిలో ఆభరణాల తయారీకి డిజైనింగ్ చేస్తూ 'నిర్మల ప్రాసెస్' నిర్మల బాబుగా, ఎవి బాబుగా పేరుపొందారు. తండ్రి వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న గిరిధర్ బాల్యం నుంచి ఇంట్లో ఉండే ఆర్ట్ వాతావరణానికి అలవాటు పడ్డారు. తెలియకుండానే చిత్రకళాకారుడిగా ఎదిగారు. పదో తరగతికి వచ్చే సమయానికి తండ్రి విజయవాడలో మొట్టమొదటి ఆఫ్‌సెట్ ప్రింటింగ్, సన్‌రైజ్ ఆఫ్ సెట్ ప్రింటింగ్స్‌ను ఏర్పాటు చేశారు. అప్పట్లో వ్యాపారంలో అవాంతరాలు ఏర్పడటంతో నాన్నకు వృత్తిలో అండగా నిలబడ్డారు. ఒక పూట కాలేజీ, రెండోపూట ఆర్ట్ డిజైనింగ్‌లో కమర్షియల్ ప్రొడక్ట్ వర్క్ చేసేవారు.

ఆధునిక టెక్నాలజీతో సృజనాత్మకంగా...

తనంతటగా తానే చిత్రకళలో మెళకువలను దిద్దుకున్నారు. డిగ్రీపూర్తయ్యాక 1997లో చిత్రకారుడిగా స్థిరపడ్డారు. 1988 వరకూ కుంచెతోనే బొమ్మలు గీశారు. కంప్యూటర్ డిప్లమో, మైసూర్ యూనివర్శిటీ నుంచి బ్యాచిలర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ (బిఎఫ్ఎ) కోర్సు చేశాక చాలా సులభంగా, సృజనాత్మకంగా డిజిటల్ పయనంలో డిజైనింగ్, పెయింటింగ్ వర్కులు ప్రారంభించారు. కాన్వాస్ పెయింటింగ్, కలర్ పెయింటింగ్ సహా అన్ని రకాల వర్కులూ చేస్తున్నారు. డిజిటల్ ప్యాడ్‌పై గీతలు గీస్తూ ఆధునిక టెక్నాలజీని ఒంటబట్టించుకున్నారు. ఆ తర్వాత విజయవాడలోని ప్రసిద్ధి చెందిన బుక్ పబ్లిషింగ్ హౌస్‌లన్నింటిలోనే భాగస్వామ్యమై ఆయా సంస్థలు ప్రచురించే పుస్తకాలకు ముఖచిత్రాలు గీసేవారు. అలా 28 ఏళ్లలో 7500లకు పైగా పుస్తకాలకు ముఖచిత్రాలు వేశారు. శ్రీశ్రీ మహాప్రస్థానం కాఫీ టేబుల్‌బుక్ ఎడిషన్‌లో ప్రతి పేజీని అందంగా తీర్చిదిద్దటంలో గిరిధర్ గారి అసమాన్య ప్రతిభ కనబడుతుంది.

ప్లెయిర్ ఎయిర్ పెయింటింగ్‌కు అవార్డు

గత కొంతకాలంగా గిరిధర్ ప్లెయిన్ ఎయిర్ పెయింటింగ్‌కు ప్రాధాన్యత ఇస్తున్నారు. చారిత్రక, పర్యాటక, ప్రకృతి దృశ్యాలున్న ప్రదేశాలకు వెళ్లి అక్కడి వాతావరణాన్ని ఆస్వాదిస్తూ చేసే పెయింటింగ్‌పై దృష్టి సారించారు. గత నాలుగేళ్లుగా ప్రతి ఆదివారం మిత్రబృందంతో పలుచోట్లకు వెళ్లి అక్కడి సుందర దృశ్యాలను తన కుంచె ద్వారా చిత్రీకరిస్తున్నారు. ఇలాంటివి ఇప్పటివరకూ వందలకుపైగా చేశారు. సోషల్‌మీడియా ద్వారా ఆయన బొమ్మలుకు విశేషాదరణ లభించేది. మిగతా ఆర్టిస్టులు కూడా చేస్తుండటంతో తమ ఆలోచనా పరిధి విస్తృతికి, టెక్నిక్స్ వంట పట్టించుకోవటానికి, స్నేహితులు అయ్యేందుకు దోహదపడుతోంది. ఇలా ఫేస్‌బుక్ స్నేహంతోనే బిజూ పట్నాయక్ లెజిస్లేటివ్ బయోగ్రఫీ బుక్‌కి ఆయనే ముఖచిత్రం గీచారు. ఈ పుస్తక రచయిత, జర్నలిస్టు, రాజ్యసభలో జాయింట్ సెక్రటరీ రమాకాంత్ దాస్ ఢిల్లీ పార్లమెంట్ హౌస్‌లో గిరిధర్‌ను ఘనంగా సత్కరించారు. ఆంధ్రప్రదేశ్ కల్చరల్ డిపార్ట్‌మెంట్, ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్స్ చేసిన ఉగాది, సంక్రాంతి చిత్రకళా శిబిరాల్లో గిరిధర్ కళాఖండాలు పలు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందుకున్నాయి. ప్రఖ్యాత ఆర్టిస్ట్ ప్రభాకర్ అనుపోజు గారి సతీమణి అనుపోజు జయశ్రీ స్మారక చిత్ర కళా స్మారక పురస్కారం అందుకున్న మొదటి డిజిటల్ ఆర్టిస్ట్‌గా నిలిచారు.

జాతీయస్థాయిలో గుర్తింపు

ఇంటర్నేషనల్ వాటర్ కలర్ సొసైటీ (ఐడబ్ల్యుసిఎస్) గతంలో నిర్వహించిన గ్లోబల్ వాటర్ సమ్మిట్‌కు ఆయన గీచిన చిత్రం ఎంపికైంది. టాల్‌స్టాయ్ 190వ జయంతి సందర్భంగా ఆయన బుక్స్ రీ ప్రింట్ నేపథ్యంలో టాల్‌స్టాయ్ చిత్రాన్ని వాటర్ కలర్స్‌తో వేసి ఐడబ్ల్యుసిఎస్‌కు పంపటంతో ఈ ఎంపిక జరిగింది. ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాత చిత్రకారులు పంపిన 1700 ఎంట్రీల్లోంచి ఎంపిక చేసిన 130 పెయింటింగ్స్‌లో గిరిధర్ టాల్‌స్టాయ్ బొమ్మ బాగా ఆకట్టుకుంది. 2018 నవంబర్‌లో షిల్లాంగ్‌లో జరిగిన ఎగ్జిబిషన్‌లో ఆ చిత్రమే ఆయనకు ఎంతో ఖ్యాతిని తెచ్చిపెట్టింది.

చిత్రకళకు పూర్వవైభవం కోసం...

రెగ్యులర్ ఆర్ట్ ఎగ్జిబిషన్స్ ఏర్పాటుద్వారా చిత్రకళను విస్తారంగా సామాన్య ప్రజల్లోకి తీసుకెళ్లొచ్చు. చిత్ర కళ దైనందిన జీవితంలో భాగస్వామ్యమైపోవాలంటే, ప్రజల్లో దాని పట్ల ఆకర్షణ, ఆరాధనాభావం పెరగాలంటే, రెగ్యులర్ ఎగ్జిబిషన్లు జరగాల్సివుంది. జహంగీర్ ఆర్ట్ గ్యాలరీ తరహాలో ప్రత్యేక గ్యాలరీలను తెలుగు రాష్ట్రాల్లో ఏర్పాటుచేస్తే చిత్ర కళకు బాగా ఆదరణ పెరుగుతుంది. హైదరాబాద్‌లో స్టేట్ ఆర్ట్ గ్యాలరీ, మైసూరులో చిత్రకళాపరిషత్ ఆర్ట్ గ్యాలరీలు ప్రజలను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. బెంగళూరులో ఏటా జనవరి మొదటి ఆదివారం కర్నాటక ప్రభుత్వమే చిత్ర సంత నిర్వహిస్తోంది. మన రాష్ట్రంలో కూడా అలాంటి చిత్ర సంతలు జరిగితే చిత్ర కళను భావితరాలకు అందించిన వారం అవుతాం. పుష్ప, గేమ్ ఛేంజర్ సినిమాలకు పనిచేశాను.

– అరసవిల్లి గిరిధర్, చిత్రకళాకారుడు

సృజనాత్మక రూపకల్పనకు ...

పిల్లలకు ఏది నేర్పినా సులభంగా నేర్చుకుంటారు. అలాంటి పిల్లలకు చిన్నప్పుడే వారికి ఇష్టమున్న కళల్లో నైపుణ్యాన్ని నేర్పిస్తే వారు మంచి సృజనాత్మక ఆలోచనాపరులుగానూ, వ్యక్తులుగానూ తయారవుతారు. ఆయన ఫోరం ఫర్ ఆర్టిస్ట్ సంస్థలో ఉపాధ్యక్షులుగా కొనసాగుతూ పిల్లల్లో ఉంటే బిడియం, ఒత్తిడిని పోగొట్టి వారిని నిపుణులుగా తయారు చేసేందుకు తనవంతు కృషి చేస్తున్నారు. జాషువా సాహిత్య, సాంస్కృతిక వేదిక సలహాదారుగా కొనసాగుతూ సాంస్కృతిక వైభవం కోసం పాటుపడుతున్నారు. విజయవాడ గవర్నరుపేటలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె)లోని బాలోత్సవ భవన్‌లో తెలుగు సాహిత్యాన్ని, సమాజాన్ని ఎంతో ప్రభావితం చేసిన 32 మంది వైతాళికుల చిత్రాలను రూపకల్పన చేసే అవకాశం గిరిధర్‌కు దక్కింది. పురోగమన సంస్కృతి పేరుతో ఈ వైతాళికుల చిత్రాల ఆవిష్కరణ జరిగింది.

–యడవల్లి శ్రీనివాసరావు

సిపిఎం మహాసభలో
39 తీర్మానాల ఆమోదం

ప్రజాశక్తి – కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్

సిపిఎం రాష్ట్ర మహాసభ వివిధ అంశాలపై మొత్తం 39 తీర్మానాలను ఆమోదించింది. మొదటి రెండు రోజులూ వివిధ అంశాలపై 24 తీర్మానాలపై చర్చించి ఆమోదించగా, సోమవారం మరో 15 తీర్మానాలను ఆమోదించారు. ప్రజలందరి అభివృద్ధే రాష్ట్ర సమగ్రాభివృద్ధి అని మహాసభ పేర్కొంది. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కేంద్రం తగినన్ని నిధులు కేటాయించాలని సోమవారం మహాసభ తీర్మానించింది. స్థానిక వనరులను ఉపయోగించి స్థానికంగా పరిశ్రమలను పెట్టాలని; కార్పొరేట్లకు భూములూ, ప్రకృతి వనరులను కట్టబెట్టటం వల్ల ప్రజల అభివృద్ధి జరగదని పేర్కొంది. పేదలకు భూపంపకం, విద్య వైద్యరంగాల్లో ప్రభుత్వ సేవలను మెరుగుపర్చటం, ప్రత్యేక హోదాతో సహా రాష్ట్ర విభజన హామీల అమలును సాధించాలని డిమాండు చేసింది. ఈ తీర్మానాన్ని రాంభూపాల్ ప్రవేశపెట్టగా, కె.రమాదేవి బలపర్చారు. అనంతరం, మహాసభలో ముందుగానే పంపిణీ చేసిన పలు తీర్మానాలను ప్రభాకర రెడ్డి ప్రవేశపెట్టగా, ఎవి నాగేశ్వరరావు బలపర్చారు. అందరికీ ఇళ్లు, పట్టాలూ ఇవ్వాలని; కౌలు రైతులకు గుర్తింపు, రక్షణ కోసం సమగ్ర చట్టం చేయాలని; వృత్తిదారుల సమస్యలను పరిష్కరించాలని; ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాలని; సమగ్ర సాంస్కృతిక విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని; ఉపాధి హామీ పథకాన్ని పటిష్టం చేయాలని, పట్టణ ప్రాంతాల్లోనూ అమలు చేయాలని; రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్రం గ్రాంట్లు విడుదల చేయాలని, రాజధాని ప్రాంత ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలని; దేవస్థానం, వక్ఫ్, ఇతర ఛారిటీ సంస్థల భూములను పేద, చిన్న, సన్నకారు రైతులకు కౌలుకివ్వాలని; ఉద్యమాల సందర్భంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని; పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని మహాసభ తీర్మానించింది.

జోలి పట్టుకొని విరాళాలు సేకరిస్తున్న ఎంఎ బేబి

క్యూబాకు వెల్లువెత్తిన సంఘీభావం

ఆరు దశాబ్దాలకు పైగా అమెరికా క్రూరమైన ఆర్థిక దిగ్బంధనాన్ని ఎదుర్కొంటూ సోషలిస్టు స్ఫూర్తిని చాటుతున్న క్యూబా ప్రజలకు సిపిఎం రాష్ట్ర మహాసభలో సంఘీభావం వెల్లువెత్తింది. క్యూబా సంఘీభావ కమిటీ పిలుపు మేరకు ప్రతినిధులు రూ.63,035 నిధిని విరాళంగా అందించారు. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ బేబీ, బివి రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్, డాక్టర్ కె.హేమలత, కేంద్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.అరుణ్ కుమార్ జోలె పట్టుకొని విరాళం కోరగా, ప్రతినిధులు ఎవరికి వారు సహాయ నిధి అందించారు. కేవలం 20 నిముషాల్లోనే ఈ నిధి సమకూరింది.

వలంటీర్ల ఆత్మీయ ఆతిథ్యం

అశేష సేవలందించిన 200 మంది

ప్రజాశక్తి – కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్ (నెల్లూరు)

సిపిఎం 27వ రాష్ట్ర మహాసభ అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జరుగుతోంది. మూడు రోజులపాటు జరుగుతున్న మహాసభలో 200 మంది వలంటీర్లు ఆత్మీయంగా, ఆప్యాయంగా సేవలందించారు. ఇంటికి బంధువులు వచ్చినట్లు మర్యాదలు చేశారు. బస్సులు, రైళ్లలో నెల్లూరు చేరుకున్న ప్రతినిధులకు రెడ్ సెల్యూట్ కామ్రేడ్స్ అంటూ నవ్వుతూ స్వాగతం పలికారు.. వసతి సౌకర్యం చూపించడంలోనూ.. భోజనాలు వడ్డించడంలోనూ.. రవాణా సౌకర్యం కల్పించడంలోనూ వారి మర్యాదలు ప్రతినిధులు మర్చిపోరు. నెల్లూరు నగరంలో ఎర్రజెండా తోరణాలు, సిపిఎం పార్టీ అగ్ర నేతల ఫ్లెక్సీలు అదుర్స్.. నగరంలో ఎక్కడ చూసినా ఎర్రజెండా పండగే... ఆ విధంగా వలంటీర్లు ముస్తాబు చేశారు.. ఈ టీమ్‌కు సిపిఎం నెల్లూరు జిల్లా కార్యదర్శి మూలం రమేష్ నాయకత్వం వహించారు. భోజనం దగ్గర 60 మంది, రిసెప్షన్ వద్ద 12 మంది, వసతి వద్ద 50 మంది, బహిరంగ సభ ఆవరణలో 40 మంది, సోషల్ మీడియాలో ఎనిమిదిమంది, సమావేశ మందిరంలో 30 మంది వలంటీర్లు సేవలందించారు. మహాసభల విజయవంతానికి నెల రోజుల ముందే సిపిఎం జిల్లా నాయకత్వం 15 టీములు ఏర్పాటు చేసింది. సమావేశ మందిరానికి టీమ్ లీడర్‌గా నాగేశ్వరరావు వ్యవహరించారు. ఫుడ్ కమిటీకి తుళ్లూరు గోపాల్, రిసెప్షన్‌కి పి.రాములు, సోషల్ మీడియాకు ఎం.మోహన్ రావు, అకామిడేషన్‌కి అజయ్ కుమార్, గోకుల శీనయ్య, సాంస్కృతిక విభాగానికి ఎం పుల్లయ్య, రవాణా విభాగానికి మాదాల వెంకటేశ్వర్లు, టివి ప్రసాద్, డెకరేషన్‌కి సూర్యనారాయణ, ఆర్ శ్రీనివాసులు బహిరంగ సభకు ఆర్ శ్రీనివాస్, మూలం ప్రసాద్, కత్తి శ్రీనివాస్ నాయకత్వం వహించారు.

ఐసిసి అండర్-19 ఉత్తమ జట్టులో
త్రిష, కమిలిని, ఆయుషి, వైష్ణవి

- భారత్‌నుంచి నలుగురికి చోటు
- కెప్టెన్‌గా రెనెకె ఎంపిక

ఐసిసి ఉత్తమ జట్టులో చోటు దక్కించుకున్న త్రిష, కమిలిని, ఆయుషి శుక్లా, వైష్ణవి శర్మ

దుబాయ్: ఐసిసి అండర్-19 మహిళల టి20 ప్రపంచకప్‌ను భారత్ కైవసం చేసుకోవడంలో 'ఆ నలుగురి' పాత్ర కీలకంగా మారింది. దక్షిణాఫ్రికా మహిళలతో ఆదివారం జరిగిన ఫైనల్లో భారతజట్టు 9వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి వరుసగా రెండోసారి టైటిల్ విజేతగా నిలిచింది. వీరికి రూ.5కోట్ల ప్రైజ్ మనీకి కూడా భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు(బిసిసిఐ) ప్రకటించింది. ఈ క్రమంలో అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) సోమవారం అండర్-19 మహిళల ప్రపంచకప్ ఉత్తమ జట్టును ప్రకటించింది. ఇందులో భారత్‌నుంచి ఏకంగా నలుగురు చోటు దక్కించుకోవడం విశేషం. ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచిన గొంగడి త్రిషతోపాటు కమిలిని, ఆయుషీ శుక్లా, వైష్ణవి శర్మలకు చోటు దక్కింది. రన్నరప్‌గా నిలిచిన దక్షిణాఫ్రికా నుంచి ఇద్దరు చోటు దక్కించుకోగా.. భారత జట్టు కెప్టెన్ నిక్కి ప్రసాద్‌కు చోటు దక్కలేదు. టీమిండియా కెప్టెన్ నికి ప్రసాద్‌కు టోర్నీలో బ్యాటింగ్ చేసే అవకాశాలు ఎక్కువగా రాలేదు. తెలంగాణకు చెందిన తెలుగమ్మాయి త్రిష ఈ టోర్నమెంట్ అత్యధికంగా 309 పరుగులు, ఏడు వికెట్లు తీసి ఆల్‌రౌండ్ ప్రదర్శనను కనబర్చింది. ఇక కమిలిని సెమీస్‌లో ఇంగ్లండ్‌పై అర్ధసెంచరీతో మెరిసింది. టోర్నీలో 143పరుగులు చేసి బ్యాటింగ్‌లో రాణించింది. స్పిన్నర్లు వైష్ణవి శర్మ, ఆయుషీ శుక్లా తమ స్పిన్ మాయాజాలంతో ప్రత్యర్థి జట్లకు ముచ్చెమటలు పట్టించారు. వైష్ణవి (19వికెట్లు), ఆయుషీ(14వికెట్లు) తీసి భారతజట్టు టైటిల్ చేజిక్కించుకోవడంలో కీలకపాత్ర పోషించారు.

ఇక ఐసిసి అండర్-19 మహిళల ఉత్తమ జట్టు కెప్టెన్‌గా దక్షిణాఫ్రికాకు చెందిన కైలా రెనెకెగా ఎంపిక కాగా.. సఫారీ జట్టు ఫైనల్‌కు చేరడంలో రెనెకె కీలకపాత్ర పోషించింది. సెమీస్‌లో పటిష్ట ఆస్ట్రేలియాను చిత్తుచేయడంలోనూ ఆమె కీలకపాత్ర పోషించింది. రెనెకె 6.27సగటుతో 11వికెట్లు పడగొట్టగా.. భారత ఆల్‌రౌండర్ త్రిష 4.14సగటుతో 11 వికెట్లు తీశారు. ఐసిసి ఉత్తమ జట్టులో భారత్‌నుంచి నలుగురు, దక్షిణాఫ్రికా నుంచి ముగ్గురు, ఇంగ్లండ్ నుంచి ఇద్దరు, శ్రీలంక, నేపాల్, ఆస్ట్రేలియా నుంచి ఉన్నారు.

ఐసిసి అండర్-19 మహిళల జట్టు: కైలా రెనెకె(కెప్టెన్-దక్షిణాఫ్రికా), గొంగడి త్రిష(భారత్), జెమ్మా బోథా(దక్షిణాఫ్రికా), దవినా పెరిన్(ఇంగ్లండ్), జి. కమిలిని(భారత్), కొమ్మే బ్రే(ఆస్ట్రేలియా), పూజా మహాటో(నేపాల్), కటే జోన్స్(ఇంగ్లండ్), ఆయుషీ శుక్లా, వైష్ణవి శర్మ(భారత్), సిహెచ్. ప్రబోధ(శ్రీలంక), నిహబిసెంగ్ నిని(దక్షిణాఫ్రికా).

వెలిగిన వింటర్ గేమ్స్ జ్యోతి

షిన్హ్వా (చైనా)): 9వ ఆసియా శీతాకాల(వింటర్)గేమ్స్ చైనాలోని హర్బిన్ వేదికగా శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. సోమవారం జరిగిన ప్రారంభోత్సవాల జ్యోతి(టార్చ్) రిలే హర్బిన్‌లోని బరోక్ బ్లాక్‌లో ప్రారంభమై మొత్తం 11 కిలోమీటర్లు పయనించి సాంగ్హ్వా నది వద్ద గల వెట్‌ల్యాంట్ పార్క్‌లోని ప్రసిద్ధ స్నోమాన్ స్క్వేర్‌కు చేరుకుంది. జావోలిన్ పార్క్, సెంట్రల్ స్ట్రీట్‌లను దాటి వచ్చింది. టార్చ్‌ను తొలుత చైనా మాజీ మహిళా స్కేటర్ షెన్ జు అందుకొని రిలేలో పాల్గొన్నారు. మొత్తం 120మంది టార్చ్ బేరర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. టార్చ్ చైనాలో నగరాలన్నీ తిరిగి సాయంత్రం హర్బిన్‌కు చేరుకుంది. మంగళవారం జరిగే మిక్స్‌డ్ డబుల్స్ కర్లింగ్ రౌండ్ రాబిన్ లీగ్‌లో ఆతిథ్య చైనా జట్టు బరిలోకి దిగనుంది. తొలి బంగారు పతకాన్ని 8వ తేదీ ఉదయం ప్రదానం చేయనున్నారు. వింటర్ గేమ్స్ చరిత్రలో 1,270మంది అథ్లెట్లు పాల్గొనడం ఇదే తొలిసారి. భారత్‌నుంచి మొత్తం 76మంది వింటర్ గేమ్స్‌లో ప్రాతినిధ్యం వహిస్తుండగా.. ఇందులో పురుషుల విభాగంలో 54మంది, మహిళల విభాగంలో 22మంది పతకాలకు పోటీపడనున్నారు. అప్లినే స్కేటింగ్, క్రాస్ కంట్రీ, ఫిగర్ స్కేటింగ్, ఐస్ హాకీ, షార్ట్ ట్రాక్ స్పీడ్ స్కేటింగ్, స్కీ మౌంటేనిరంగ్, స్నో బోటింగ్, స్పీడ్ స్కేటింగ్ విభాగాల్లో భారత అథ్లెట్లు పతకాల రేసులో ఉన్నారు. 9వ ఆసియా వింటర్ గేమ్స్ ఫిబ్రవరి 7 నుంచి 14వరకు జరగనున్నాయి.

వెయిట్ లిఫ్టింగ్‌లో ఆంధ్రకు మరో పతకం

- సత్యజ్యోతికి కాంస్యం

డెహ్రాడూన్: 38వ జాతీయ క్రీడల్లో ఆంధ్రప్రదేశ్‌కు మరో పతకం దక్కింది. వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ఆంధ్రకు చెందిన సత్యజ్యోతి కాంస్య పతకం చేజిక్కించుకుంది. దీంతో ఆంధ్ర పతకాల సంఖ్య మూడుకు చేరింది. బుధవారం జరిగిన 87 ప్లస్ కిలోల కేటగిరీలో విజయనగరం జిల్లాకు చెందిన టి.సత్యజ్యోతి విజయ ఢంకా మోగించింది. కాంస్యం పథకం సాధించి రాష్ట్రానికి గర్వ కారణంగా నిలిచింది. సత్యజ్యోతికి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ట్విటర్ ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. ఎపికి పురుషుల 67 కిలోల విభాగంలో నీలం రాజు, 71 కేజీల మహిళల విభాగంలో పల్లవి ఇప్పటికే స్వర్ణ పతకాలు గెలిచిన సంగతి తెలిసిందే.

సత్తా చాటిన యువ షూటర్
ఒలింపియన్‌పై గెలుపుతో ఫైనల్‌కు

జాతీయ క్రీడల్లో ఓ సంచలనం నమోదైంది. పురుషుల 10మీ. ఎయిర్ పిస్టల్ విభాగంలో 15ఏళ్ల జొనాథన్ గవిన్ ఆంటోనీ టోక్యో ఒలింపియన్ సౌరబ్ చౌదరిపై విజయం సాధించి ఫైనల్‌కు చేరాడు. ఇరువురు 578పాయింట్లతో సమంగా నిలువగా.. షూట్ ఆఫ్‌లో జొనాథన్ టార్గెట్‌కు దగ్గరగా చివరి బుల్లెట్‌ను కొట్టాడు. ఈ ఏడాది బోర్డు పరీక్షలకు సిద్ధమౌతున్న జొనాథన్‌కు ఈ గెలుపు ఎంతో ప్రత్యేమైనది. ఫైనల్‌కు చేరిన 8మందిలో సీనియర్ ఆటగాడు, జాతీయ క్రీడల స్వర్ణ పతక విజేత సరబ్‌జ్యోతి సింగ్ కూడా ఉన్నారు.

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 27వ మహాసభ

సిపిఎం 27వ రాష్ట్ర మహాసభ ముగింపు సందర్భంగా జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతున్న పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకరత్, హాజరైన ప్రజానీకం

దామరమడుగు నుండి వచ్చిన జ్యోతిని అందుకుంటున్న నేతలు

సుందరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నేతలు

ప్రదర్శన అగ్రభాగాన నేతలు

సిపిఎం 27వ రాష్ట్ర మహాసభ ముగింపు సందర్భంగా మహా ప్రదర్శన, బహిరంగ సభ చిత్రమాలిక

న్యాయవాదుల సంఘీభావం

ప్రదర్శనలో రెడ్‌షర్ట్ వలంటీర్లు

మహాసభలో వలంటీర్ల సేవలు

చిన్నారితో....

ప్రదర్శనకు తరలివస్తున్న ప్రజానీకం

దప్పు కళాకారుల విన్యాసం

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68